ఆదివారం
గత వారంతోజుల పై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
హైదరాబాద్ fb.com/vaartha
PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
2-9-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 214 పేజీలు : 10+4 వెల : 6.50

డిజిపి కార్యాలయం ముట్టడించిన కానిస్టేబుల్ అభ్యర్థులు 3లో

ఈ యేడాది విభిన్న తరహా రాకెట్ ప్రయోగాలు : సోమనాథ్ 5లో



ముంబయిలో శుక్రవారం జరిగిన ఇండియాకూటమి సమావేశంలో సోనియా గాంధీని సత్కరిస్తున్న మమతా బెనర్జీ, చిత్రంలో ఖర్గే, ఉద్ధవ్ థాకరే, నితీష్ కుమార్, రాహుల్ గాంధీ తదితరులు

## ఇండియా కూటమి ఉమ్మడిగా పోటీ

### ముంబయి సమావేశంలో నిర్ణయం, 13 మందితో సమన్వయ కమిటీ

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 1:** సార్వత్రిక ఎన్నికల్లో బిజెపిని కట్టడిచేయడంతోపాటు కేంద్రంనుంచి బిజెపి ఎన్డీయే కూటమిని గద్దెదించడమే ఏకైక లక్ష్యంగా భేటీ అవుతున్న ఇండియా కూటమి కీలక నిర్ణయాలనుప్రకటించింది. ఇండియా కూటమి కన్వీనర్, కో కన్వీనర్ పదవులకు ఎంపికలు జరిగినా నిర్దిష్టంగాప్రకటించలేదు. అయినా కూడా కూటమి నేతలు జెండా, అజెండాలను రూపొందించు కుంటున్నారు. శివసేన ఉద్ధవ్‌థాకరే అధ్యక్షతన జరిగిన ఈ ముంబయి రెండురోజుల భేటీలో కీలక పార్టీల అగ్రనేతలందరూ పాల్గొన్నారు. అంతేకాకుండా సీట్ల పంపకాలకు సంబంధించి 13 మందితో కొత్త కమిటీని ఏర్పాటుచేసారు. సమన్వయ కమిటీకే సర్వాధికారాలుంటాయని అందరూ ≫2

**బిజెపి ఓటమి తథ్యం : రాహుల్** 2లో



## వన్ నేషన్ వన్ ఎలక్షన్

### మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ అధ్యక్షతన కమిటీ

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 1:** ఒకే దేశం ఒకే ఎన్నిక విధానాన్ని అనుసరించేందుకుగాను అందుకు గల సాధ్యాసాధ్యాలపై అధ్యయనంచేసేందుకు కేంద్రం ఒక ప్రత్యేక కమిటీని నియమించింది. ఏకకాలంలో కేంద్ర, రాష్ట్రాలకు ఎన్నికలు నిర్వహించే వ్యవస్థను తీసుకువచ్చేందుకు కేంద్రం యోచిస్తున్న సంగతి తెలిసిందే. ఇందుకోసం మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్‌కోవింద్ అధ్యక్షతన ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటుచేసి నివేదికలు కోరింది. సెప్టెంబరు 18నుంచి 22వ తేదీ వరకూ ప్రత్యేక పార్లమెంటు సమావేశాలు నిర్వహిస్తున్నట్లు ప్రకటించిన కేంద్రం ఈ సమావేశాల్లోనే వన్‌నేషన్ వన్‌ఎలక్షన్ బిల్లును ప్రవేశ పెడుతుందని రాజకీయ ఊహాగానాలు పెరిగాయి. అందుకు అనుగుణంగానే ఇపుడు అధికారికంగా మాజీ రాష్ట్ర ≫2



ప్రయోగానికి సిద్ధంగా ఉన్న ఆదిత్య ఎల్1

## రోదసిలోకి నేడే ఆదిత్య ఎల్-1

### సూర్యుడిపై పరిశోధనలకు ఇస్రో అపూర్వ ప్రయోగం

### ముహూర్తం : ఉ. 11.50 గం.

### ఇది 125 రోజుల సుదీర్ఘ ప్రయాణం: ఇస్రో చైర్మన్ సోమనాథ్

**శ్రీహరికోట (తడ), సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:** మొన్న అంగారకుడు.. నిన్న చంద్రుడు.. రేపు సూర్యుడు.. గ్రహాల లక్ష్యంగా ఇస్రో జైత్ర యాత్ర కొనసాగిస్తోంది. ఆదిత్య ఎల్1తో సూర్యుడి గుట్టువిప్పితే మూడు గ్రహాలకు ఉపగ్రహాలను పంపించిన ఘనత భారత అంతరిక్ష పరిశోధన సంస్థ శాస్త్రవేత్తలకు దక్కుతుంది. ఖగోళ రహస్యాలను తెలుసుకునేందుకు ఆదిత్య ఎల్1 ఉపగ్రహాన్ని శనివారం ఉదయం 11.50 గంటలకు శ్రీహరికోట నుంచి ప్రయోగిస్తున్నారు. షార్‌లోని రెండవ ప్రయోగ వేదికద్వారా ఇటీవల చంద్రయాన్-3ని ప్రయోగించిన శాస్త్రవేత్తలు.. మళ్లీ అదే చోటు నుంచి సూర్యయాన్ ప్రయోగిస్తున్నారు. ఈ అంతరిక్ష యాత్ర మొదటిదశలో ఏకంగా 125రోజుల పాటు జరుగుతుందని ≫2

## తెలంగాణకు స్ఫూర్తి... గాంధీజీ అహింసా మార్గమే



శుక్రవారం స్వాతంత్ర్య వజ్రోత్సవ ముగింపు కార్యక్రమంలో ప్రసంగిస్తున్న సిఎం కెసిఆర్

### స్వాతంత్ర్య సమరం ప్రపంచ చరిత్రలో మహోన్నత పోరాటం
### నాటి ఉద్యమ యోధుల గాథలు స్మరించడం మన బాధ్యత
### స్వాతంత్ర్య వజ్రోత్సవ ముగింపు కార్యక్రమంలో సిఎం కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, సెప్టెంబర్1:** సకల జనులకు ప్రగతి ఫలాలను సమానంగా పంచడం ద్వారానే స్వాతంత్ర్యోద్యమ ఆశయాలను పరిపూర్తి చేసుకోగలుగుతామని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు అన్నారు. హైదరాబాద్ హెచ్‌ఐసిసిలో శుక్రవారం నిర్వహించిన స్వాతంత్రవజ్రోత్సవ ముగింపు కార్యక్రమంలో సిఎం ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...బ్రిటీష్ వలస పాలనకు వ్యతిరేకంగా సుదీర్ఘకాలం సాగిన వీరోచిత స్వాతంత్ర్య సమరం ప్రపంచ చరిత్రలో ఒక మహోన్నత పోరాటంగా నిలిచిపోయిందని పేర్కొన్నారు.

స్వాతంత్ర్య పోరాట చరిత్రనీ, స్వాతంత్ర్య కోసం తమ ప్రాణాలను ధారపోసిన మహనీయుల త్యాగాలను ఘనంగా స్మరించుకోవటం ప్రతి భారతీయుని బాధ్యత అని పేర్కొన్నారు. భారత స్వాతంత్ర్య పోరాట చరిత్రను, ఆదర్శనాలను నేటి తరానికి తెలియజేయాలనే సత్సంకల్పంతో గత సంవత్సరం వజ్రోత్సవాల ప్రారంభ వేడుకలను ఎంతో ఘనంగా 15 రోజుల పాటు నిర్వహించుకున్నామన్నారు. నేడు ముగింపు ఘట్టానికి చేరుకున్నా మని, ఈ ఉత్సవాలలో భాగంగా నిర్వహించిన అనేక కార్యక్రమాలలో రాష్ట్ర ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారని కెసిఆర్ తెలిపారు. సమాచార శాఖ ఆధ్వర్యంలో ప్రదర్శించిన గాంధీ సినిమాకు 35 లక్షల మంది విద్యార్థులు,ఇతరులు చూసి ప్రభావితమయ్యారని తెలిపారు.

గాంధీ చిత్రాన్ని ఈ తరం వారికి పరిచయం చేయడం సంతోషంగా ఉందన్నారు. మహనీయుల త్యాగాలను స్మరించుకో వడం మనందరి బాధ్యత అన్న సిఎం కెసిఆర్... స్వాతంత్ర్య సమరయోధుల గొప్పతనం నేటి తరానికి సమగ్రంగా తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. ≫2

## రాష్ట్రానికి మరో భారీ పెట్టుబడి

### రూ. 934 కోట్లతో కార్నింగ్ సంస్థ ప్లాంటు

### అమెరికాలో సంస్థ ప్రతినిధులతో మంత్రి కెటిఆర్ భేటీ

**హైదరాబాద్, సెప్టెంబరు 1 ప్రభాతవార్త:** మెటీరియల్ సైన్స్‌లో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన కార్నింగ్ సంస్థ తెలంగాణలో తన తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చింది. న్యూయార్క్ కేంద్రంగా తన కార్యకలాపాలు నిర్వహిస్తున్న సంస్థ మెటిరియల్ సైన్స్ రంగంలో ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన సంస్థగా నిలిచింది. 172 సంవత్సరాల చరిత్ర కలిగిన సంస్థ తెలంగాణ రాష్ట్రాన్ని తన తయారీకేంద్రంగా ఎంచుకున్నది. తెలంగాణ రాష్ట్రంలో రూ.934 కోట్ల రూపాయలతో తన తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చింది. హైదరాబాద్ కేంద్రంగా ఏర్పాటు చేయబోయే ఈ తయారీ ప్లాంట్ ద్వారా సంస్థ మొబైల్ ఫోన్‌లు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులను అవసరమైన గొరిల్లా గ్లాస్‌ను తయారు చేయనున్నంది. భారతదేశంలో ఇలాంటి గొరిల్లా గ్లాస్ తయారీ ప్లాంట్‌కి తెలంగాణ తొలి కేంద్రం కానున్నది. ఈ భారీ పెట్టుబడి ద్వారా 800 మందికిపైగా ఉద్యోగాలు అందుబాటులోకి రానున్నాయి.

అమెరికా పర్యటనలో ఉన్న మంత్రి కెటిఆర్‌తో సంస్థ సీనియర్ ఉపాధ్యక్షులు జాన్ బెయిన్ ప్రతినిధి బృందం మంత్రి కెటిఆర్‌తో సమావేశమైంది. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ ముఖ్యకార్యదర్శి జయేష్ రంజన్, పెట్టుబడుల కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి, ఐటి శాఖ ఎలక్ట్రానిక్స్ డైరక్టర్ సుజన్ కారంపురి తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో మంత్రి కెటిఆర్ తెలంగాన రాష్ట్రంలో ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రానిక్స్ సంబంధిత రంగాలకు తెలంగాణ రాష్ట్రం తయారీ కేంద్రంగా మారుతున్న తీరును వివరించారు. ఎలక్ట్రానిక్స్ తయారీ రంగం తెలంగాణలో బలోపేతమైన తీరును, అందు ≫2



### వివాహేతర సంతానానికి పూర్వీకుల ఆస్తిలో హక్కు

### 'సుప్రీం' సంచలన తీర్పు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 1:** వివాహేతర సంబంధంతో జన్మించిన సంతానానికి హిందూ చట్టాల ప్రకారం తల్లిదండ్రుల పూర్వీకుల ఆస్తిలో వాటా ఉంటుందా లేదా అనే అంశంపై దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టు శుక్రవారం కీలక తీర్పు వెలువరించింది. చెల్లుబాటుకాని లేదా రద్దుచేయదగ్గ వివాహాలద్వారా పుట్టిన ≫2

### బంగాళాఖాతంలో ఆవర్తనం

### రెండు రోజులు వర్షసూచన

**హైదరాబాద్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** బంగాళాఖాతంలో ఇప్పటికే ఒక ఆవర్తనం కొనసాగుతుండగా, రెండు రోజుల్లో మరో ఆవర్తనం ఏర్పడనుంది. వీటి ప్రభావంతో తెలంగాణలో మళ్లీ వర్షాలకు అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. అగస్టు నెల 31వ తేదీన కోస్తా ఆంధ్రాకు దగ్గర పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో కేంద్రీకృతమైఉన్న ఈఆవర్తనం శుక్రవారం బలహీనపడిందని తెలిపింది. మరొక ఆవర్తనం ఒకటి ఉత్తర బంగాళాఖాతం, దాని పరిసర ప్రాంతాల్లో ఈ నెల 3వ తేదీన ఏర్పడే అవకాశం ఉందని వెల్లడించింది. వీటి ప్రభావంతో తెలంగాణలో రెండు రోజుల పాటు తేలిక పాటి నుండి ఒక మోస్తరు వర్షాలు కురిసే వీలుందని వివరించింది.



## 'ఫ్యామిలీ ప్యాకేజి' కోసం క్యూలు

### ● వారసులకు టిక్కెట్ల డిమాండ్‌తో గాంధీభవన్ మెట్లెక్కుతున్న నేతలు ● రెండు, మూడు కావాలంటున్న పలువురు సీనియర్లు ● 'ఉదయ్‌పూర్' తీర్మానం తుంగలోకి

**ఎలక్షన్ సీన్**

**హైదరాబాద్, సెప్టెంబర్ 1,ప్రభాతవార్త :** తెలంగాణలో 'ఒక కుటుం బంకు ఒకే టికెట్టు నిబంధన'ను సీనియర్ కాంగ్రెస్ నాయకుల కుటుంబాలకు ఇబ్బందిగా మారింది. తెలంగాణలోని అనేక మంది సీనియర్ నాయకులు తమ పిల్లలను జీవిత భాగస్వాములను తెలంగాణ శాసనసభ సమరానికి పంపి అదృష్టాన్ని పరీక్షించుకోవాలని ఉవ్విళ్ళూరుతున్నారు. తెలంగాణ శాసనసభ ఎన్నికల వేళ ఉదయ్ పూర్ డిక్లరేషన్ చర్చను తెరపైకి తెచ్చి ప్రత్యర్థులకు సీటు దక్కకుండా కాంగ్రెస్ వివిధ గ్రూపులు పాచికగా ఉపయోగించుకోవాలని చూస్తు న్నాయి. 2022 మే 15న ఉదయ్‌పూర్‌లో జరిగిన సంకల్ప శిబిరం ఒక కుటుంబానికి ఒకే టికెట్టు అనే నిబంధనను ఆమోదించింది. ఉదయ్‌పూర్ నియమావళికి ఉన్న పరిమితులు తెలంగాణలోని అనేక సీనియర్ నాయకులకు పెద్దగా వర్తించకపోగా వారి వారసులను జీవిత భాగస్వాములను ఎన్నికల బరిలో నిలిపేందుకు ఎర్రతివాచి పరిచి గాంధీభవన్‌కు ఆహ్వానించి పల్లెంలో టికెట్టు ఇచ్చి పోటీకి పంపించే విధంగా వుంది. మంగళవారం గాంధీభవన్‌లో జరిగిన పిఈసి సమావేశంలోఉదయ్‌పూర్ నిబంధనలు టికప్పులో తుఫాను సృష్టించినదని వూహాగానాలు తెరపైకివచ్చినా తెలంగాణ కాంగ్రెస్‌లోచాలా కుటుంబాలు రెండు టికెట్లకు అర్హులే అని అందులో ఉన్న మినహాయింపు పరిమితులు స్పష్టం చేస్తున్నాయి. ఒక కుటుంబంకు ఒకటి టికెట్ అనేది అందరికి వర్తింప చేసే నియమం కాదు. గాంధీ కుటుంబకు భవిష్యత్‌లో ఇబ్బంది కలుగకుండా పార్టీలో ఐదేళ్లు పనిచేసిన కుటుంబాలకు మినహాయింపు ఇచ్చారు. సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, ప్రియాంకను దృష్టిలో పెట్టుకొని ఈ మినహాయింపు ఇవ్వబడింది. ఈ నియమావళి ప్రకారం టిపిసిసి మాజీ చీఫ్ నల్లగొండ ఎంపి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఆయన భార్య పద్మావతిదేవి సహా అనేక కుటుంబాలు రెండుకు పైగా టికెట్లు పొందడానికి అర్హత పొందుతాయి. పద్మావతిదేవి 2014 నుంచి 2018 వరకు శాసనసభ్యురాలుగా కొనసాగినారు. 2018 వెయ్యిఓట్ల మెజార్టీతో ఓటమిపాలైనారు. హుజూర్ నగర్ నుంచి మూడుసార్లు ప్రాతినిధ్యం వహించిన ఉత్తమ్ అదే స్థానం కోరుతూ దరఖాస్తు చేశారు. ఆయన జీవితసహచరి పద్మకూడా కోదాడ కోసం చేశారు. ఇక జానారెడ్డి తన ఇద్దరు కుమారులను ఎన్నికల బరిలో చెరొకస్థానం నుంచి దింపాలని ఆయన ఎన్నికల గోదా నుంచి తప్పుకున్నారు. పెద్దకొడుకు రఘువీరారెడ్డిని మిర్యాలగూడ, చిన్న కొడుకు జయవీర్‌రెడ్డిని నాగార్జునసాగర్ నుంచి బరిలో నిలుపడానికి ఉవ్విళూరుతున్నారు. మాజీ ఉపముఖ్యమంత్రి దామోదర రాజనరసిహా తన కుమార్తె త్రిషకు ఆందోల్ టికెట్టు కోరుతున్నారు. మలుగు ఎమ్మెల్యే సీతక్క కూడా తన కుమారుడికి ఖమ్మం జిల్లాలోని పినపాక రిజర్వుడు స్థానం నుంచి టికెట్టు కోరుతున్నది. మాజీ కేంద్ర మంత్రి బలరామ్‌నాయక్ కూడా తన కుమారుడికి మహబూబాబాద్ నుంచి టికెట్టు కోరడటంతో పాటు పార్లమెంటు స్థానం ఆయనకే ఇవ్వాలని ఆశిస్తున్నారు. 2018లో కుటుంబం మొత్తానికి టికెట్లు ఇప్పించుకోలేక టిఆర్‌ఎస్ నుంచి ≫2

## కాంగ్రెస్ స్క్రీనింగ్ కమిటీ 4న రాక

### 3 రోజులు హైదరాబాద్‌లోనే

**హైదదాబాద్,సెప్టెంబర్ 1ప్రభాతవార్త:** తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల జాబితా రూపొందించేందుకు ఈనెల 4 స్క్రీనింగ్ కమిటీ హైదరాబాద్‌కు రానున్నది. సోమవారం ఉదయం 10 గంటలకు పిఈసి సభ్యులతో స్క్రీనింగ్ కమిటీ తొలుత సమావేశం అవుతుంది. పిఈసి కమిటీతో కూడా వన్ టు వన్ సమావేశం ఉదయం10 నుంచి4 వరకు నిర్వహిస్తారు. మంగళవారం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ మంత్రులు, మాజీ ఎంపిలతో సమావేశం అవుతారు.

స్క్రీనింగ్ కమిటీ చైర్మన్ మురళీధరన్,సభ్యులు బాబాసిద్ధికీ, జిగ్నేష్ మేవాని బృందం మూడు రోజులు హైదరాబాద్‌లో వుంటారు. 6న స్క్రీనింగ్ కమిటీ సమావేశం పూర్తిస్థాయిలో కొనసాగుతుంది. సెప్టెంబర్ 2న జరుగాల్సిన తెలంగాణ పిఈసి సమావేశం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన ఆదివారం జరుగుతోంది.

## హత్య కేసులో ఐదుగురికి జీవిత ఖైదు

**మునగాల, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త :** సూర్యపేట జిల్లా మునగాల మండలపరిధిలోని నర్సింహుల గూడెం గ్రామంలో హత్యకు గురైన జూలకంటి పులీందర్‌రెడ్డి హత్య చేసిన నిందితులకు సూర్యపేట జిల్లా ప్రధాన నాయమూర్తి జి.రాజగోపాల్ శిక్ష విధించారు. నర్సింహులగూడెం గ్రామానికి చెందిన పులీందర్‌రెడ్డి 2014 జనవరి 30న కాసింఖాన్ హంతకముఠా కోదాడ సమీ పంలో అతి దారుణంగా హత్య చేశారు. పులీందర్ెడ్డి సిసి రోడ్ల పనుల నిధుల మంజూరు కోసం పిఆర్ ఎఇని కలిసేందుకు బైక్‌పై కోదాడ వెళుతున్నాడు. ఆ క్రమంలోనే ఆయనను హత్య చేసేందుకు కుట్ర పన్నిన ముఠా కోదాడ బైపాస్ సమీపంలో అతి కిరాతంగా నరికిచంపారు. పులీందర్‌రెడ్డి నర్సింహుల గూడెంలోగ్రామ సర్పంచ్‌గా ఎన్నికైన దానిని జీర్ణించుకోలేక ఈ హత్యకు ఒడిగట్టారు. గత ఏడు సంవత్సరాలుగా ఈ కేసు కోర్టులో విచారణ జరుగుతుంది. ఎట్ట కేలకు శుక్రవారం నిందితులకు శిక్ష పడే విధంగా కోర్టు తీర్పు చెప్పింది. అంతకు ముందు సిపిఎం నాయకులు 8 మంది హత్యకు గుర య్యారు. ఆ కేసులు మొత్తం రాజీ కాగా పులీందర్‌రెడ్డి కేసు మాత్రం కోర్టు సంచలన తీర్పు ఇచ్చింది. హత్యచేసిన నేరస్థ లైన షేక్ షబ్బీర్ ఎ1 నిందితునిగా, కొప్పుల లక్ష్మినారాయణఎ2 నిందితునిగా, షేక్ ఇబ్రహీం ఎ 3గా, మాతంగి శ్రీను ఎ 4గా, ధూళిపాల నరేందర్ ఎ5గా శిక్ష విధిస్తూ కోర్టు తీర్పు చెప్పింది. మరొక ముద్దాయి జలీల్ గతంలో అనారోగ్యంతో మృతి చెందాడు. కోర్టు తీర్పు నేపథ్యంలోగ్రామంలో ప్రశాంత వాతావరణం నెలకొల్పాలని మృతుని భార్య కోరారు.

## రేపటినుంచే టీచర్ల బదలీ ప్రక్రియ

### 15న ప్రధానోపాధ్యాయుల బదలీలు

**హైదరాబాద్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో హైకోర్టు మధ్యంతర ఉత్తర్వుల నేపథ్యంలో ఉపాధ్యాయుల బదలీలు, పదోన్నతుల ప్రక్రియ ప్రారంభం కానుంది. ఇందుకు సంబంధించిన షెడ్యూల్ పాఠశాల విద్య శాఖ ప్రభుత్వ అనుమతి కోసం పంపించగా.. అందుకు ప్రభుత్వం అంగీకరించింది. దీంతో ఇందుకు సంబంధించిన మార్గదర్శకాలను పాఠశాల విద్య డైరక్టర్ శుక్రవారం జారీ చేశారు. ఇప్పటికే ఉపాధ్యాయుల బదలీలు, పదోన్నతుల కోసం ఫిబ్రవరిలో దరఖాస్తులు చేసుకున్నారు. అయితే ఉపాధ్యాయ సంఘాలకు బదలీలు, పదోన్నతులకు అదనపు పాయింట్లు ఇవ్వడంపై అభ్యంతరం వ్యక్తంచేశారు. ఈనేపథ్యంలో కోర్టుసంఘాల నేతలకు అదనపు పాయింట్లు ఇవ్వొద్దని నిర్ధారించిన నేపథ్యంలో కొత్తగా దరఖాస్తులను స్వీకరించనున్నారు. అయితే ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న వారికి ఎడిట్ చేసుకుంటే సరిపోతుందని.. ఇపుడు అదనంగా అవకాశం వచ్చినవారు మాత్రమే కొత్తగా దరఖాస్తు చేసుకోవాలని అధికారులు మార్గదర్శకాల్లో స్పష్టం చేశారు. రేపటి నుంచి ఆన్ లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. 6, 7 తేదిల్లో ఆన్‌లైన్ అప్లికేషన్ కాపీలను డీఈవో కార్యాలయంలో ఇవ్వాల్సి ఉంటుంది. 8, 9 తేదిల్లో దరఖాస్తు చేసిన వారి పేర్ల జాబితాను ప్రకటిస్తారు. ఈ నెల 10, 11 తేదిల్లో అభ్యంతరాలను స్వీకరిస్తారు. 12, 13తేదిల్లో సీనియారిటీ జాబితాను ప్రకటిస్తారు. 14న ఎడిట్ ఆప్షన్‌నుకల్పించారు. సెప్టెంబర్ 15న ఆన్‌లైన్‌లో ప్రధానోపాధ్యాయుల బదలీలు జరుపుతారు. 16న ప్రధానోపాధ్యాయుల ఖాళీలను ప్రదర్శించనున్నారు. 17 నుంచి 19 తేదిల్లో స్కూల్ అసిస్టెంట్ నుంచి హెచ్‌ఎంలుగా ప్రమోషన్స్ ఇస్తారు. 20,21 తేదిల్లో ఖాళీఅయిన స్కూల్ అసిస్టెంట్ పోస్టులను ప్రకటిస్తారు. 21న వెబ్‌ఆప్షన్ల ఎంపికకు అవకాశం కల్పించారు. 22న ఎడిట్ ఆప్షన్‌ను కల్పించారు. 23,24 తేదిల్లో స్కూల్ అసిస్టెంట్ బదలీలు, జరుగు తాయి.. దానికనుగుణంగా 25న స్కూల్ అసిస్టెంట్స్‌న ఖాళీలు వెళ్లడిస్తారు. 26 నుంచి 28 తేదిల్లో ఎస్‌జీటీ నుంచి స్కూల్ అసిస్టెంట్స్‌గా పదోన్నతులు ఇస్తారు. సెప్టెంబర్ 29 నుంచి అక్టోబర్1 వరకు ఎస్‌జీటీ ఖాళీలను ప్రకటించడంతో పాటు.. బదలీలకు వెబ్‌ఆప్షన్లనుఇచ్చారు. అక్టోబర్ 2న ఎడిట్‌ఆప్షన్ కల్పించారు.



శుక్రవారం ముంబయిలో జరిగిన ఇండియా కూటమి సమావేశంలో రాహుల్, సోనియా, స్టాలిన్ తదితరులు

# ఉమ్మడిగా పోటీ

≫అంగీకరిం చారు. ఈనెలాఖరు అంటే 30వతేదీనాటికి సీట్ల పంపకం పూర్తికావాలని నిర్ణయించారు. అలాగే ఇండియాపేరిట రాష్ట్రాల్లో ర్యాలీలు, బహిరంగ సభలుకూడా ప్రారంభించాలని తీర్మానించారు. ఉమ్మడిగానే ఐడియాపేరిట లోక్‌సభ ఎన్ని కల్లో పోటీచేసేందుకు ఏకగ్రీవంగా అంగీకారం కుదిరింది. అయితే రాష్ట్రాల వారీగా సీట్లపంపకంపై సమన్వయకమిటీ పర్యవేక్షణచేస్తుందని పెద్దలు ప్రకటించారు. అందరిమధ్య ఏకాభిప్రాయంకుదిరిందని, ఇపుడు ఇండియా బ్లాక్‌ను చూస్తుంటే బిజెపీ, ఎన్డీయేలకు వణుకుపుడుతోందని పార్టీనేతలు పలువురు సమావేశం తర్వాత వెల్లడించారు. ఇండియా కూటమి తరపున ఈ సారి ఎన్నికల ప్రచారం జుడేగా భారత్, జీతేగా ఇండియా అన్న సందేశంతో ఉండాలనినిర్ణయించారు. అన్ని ప్రాంతీయ భాషల్లోకూడా ఈ ప్రచారంజోరుగా నిర్వహించేందుకు ఇండియా కూటమి నిర్ణయించింది. ప్రస్తుతంఎన్డీయే కూటమి ప్రభుత్వం ఎక్కడా నేలపై నడవడంలేదని, వాళ్లు మాత్రం మనల్ని ఘమండియా అంటే అహంకార కూటమి అని చెపుతున్నారని ఎన్సీపీ నేత శరద్‌పవార్ విమర్శించారు. పాట్నా, బెంగళూరు సమావేశాల అనంతరం ముంబయిలోజరిగిన మూడో సమావేశం కీలక అజెండాతో ముగించింది. సీట్ల పంపకం, ఉమ్మడి పోటీ, ఉమ్మడిగానే ఇండియా బ్యానర్‌పై ర్యాలీలు, బహిరంగసభలు నిర్వహించేందుకు నిర్ణయించింది. ఇండియా బ్లాక్ లోగో, జెండాలపైనా ఏకాభిప్రాయానికి రాలేదు. ఇండియా కూటమిగుర్తును కూడా సాధించే దిశగా కూటమి నేతల్లో అభిప్రాయాలు వ్యక్తం అయ్యాయి.

**కులగణనకు మమత వ్యతిరేకత**

రాజకీయ తీర్మానాల్లో కులగణనకు పశ్చిమబెంగాల్‌ముఖ్యమంత్రి మమతా బెనర్జీ వ్యతిరేకించారు. బీహార్‌లోని అధికారంలోఉన్న జనతాదళ్‌యునైటెడ్; ఆర్జేడీ, ఉత్తరప్రదేశ్‌నుంచి సమాజ్‌వాదిపార్టీలు కులగణన నిర్వహణకు చేసిన రాజకీయ తీర్మానానికి మద్దతుపలికారు. కాగా బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ మాత్రం వ్యతిరేకించారు. అదేవిధంగా వన్‌నేషన్, వన్ ఎలక్షన్‌ను కూడాఇండియా కూటమి తీవ్రంగా వ్యతిరేకించింది. ఈ అజెండాకోసమేఈనెల 18 నుంచి 22వ తేదీవరకూ ఐదురోజుల ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తోందని విమర్శించారు. ఇండియా బ్లాక్ శక్తివంతం కావడంపై బిజెపికి వణుకుపుడుతోందని అందువల్లనే ప్రత్యేక సమావేశం ఏర్పాటుచేసి వన్‌నేషన్ వన్‌ఎలక్షన్ బిల్లును ఆమోదింపచేసుకోవాలనిచూస్తోందని బ్లాక్‌నేతలు పేర్కొన్నారు. సీట్ల పంపకంపై ఏర్పాటుచేసిన 13 మంది సభ్యులతోకూడిన సమన్వయకమిటీతోపాటు మరో నాలుగు కమిటీలను ఏర్పాటుచేసేందుకు ఇండియా బ్లాక్ నిర్ణయించింది. ముందుప్రచారపరంగా కూటమిని మరింత శక్తివంతమైన దిశగా నడిపించేందుకు వ్యూహాలు రూపొందించారు. రెండు పర్యాయాలు భేటీ అనంతరం ముంబయి భేటీకి 28 పార్టీలనుంచి మొత్తం 60మందికిపైగా నాయ కులు హాజరయ్యారు. కాంగ్రెస్‌పార్టీనుంచి సోనియాగాంధీ, రాహుల్, ఖర్గేలతోపాటు కెసి వేణుగోపాల్, ఆర్జేడి నుంచి తేజస్వి యాదవ్, లాలూప్రసాద్‌యాదవ్; డిఎంకెనుంచి ఎంకె స్టాలిన్, ఎన్సీపీనుంచి శరద్‌పవార్; సుప్రియా సూలే, ఎన్సీ నుంచి ఫరూక్ అబ్దుల్లా, ఆప్‌నుంచి అరవింద్‌కేజ్రీవాల్, పిడిపినుంచి మెహబూబా ముఫ్తీ, శివసేననుంచి ఉద్ధవ్‌థాకరే, జెడియునుంచి నితీష్‌కుమార్, బెంగాల్ సిఎంమమతా బెనర్జీ, సిపిఎంనుంచి సీతారామ్ ఏచూరి, సిపిఐనుంచి డి.రాజా, సమాజ్‌వాదిపార్టీనుంచి అఖిలేష్‌యాదవ్ వంటి కీలక నాయకులందరూ పాల్గొన్నారు.

# బిజెపి ఓటమి తథ్యం: రాహుల్

**ముంబయి, సెప్టెంబరు 1:** దేశంలోముందస్తు ఎన్నికలు వస్తాయన్న ఊహాగానాల నేపథ్యంలో రెండురోజులపాటు ముంబయిలో కొనసాగిన ఇండియా కూటమి భేటీ విజయవంతం అయిందని 28 పార్టీలనేతలు చెపుతున్నారు. ఈకూటమి సమావేశంతర్వాత ఎఐసిసినేత రాహుల్‌గాంధీ మాట్లాడుతూ రానున్నఎన్నికల్లో ఇండియా కూటమి గెలుపు తథ్యమని, కర్ణాటకలో ఏంజరిగిందో తెలిసిందేనని, అదే తీరున తెలంగాణ, ఎంపి, రాజస్థాన్, ఛత్తీస్‌ఘర్‌లలో కూడా కొనసాగుతుందని రాహుల్ వెల్లడించారు. మహారాష్ట్ర కాంగ్రెస్ ఎక్కడా చీలిపోలేదని, పార్టీ సిద్ధాంతాల పునాదులపై ఏర్పడిందని గాంధీ పేర్కొన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో ఇండియా కూటమి బిజెపిని కచ్చితంగా ఓడిస్తుందని రాహుల్ స్పష్టంచేసారు. దేశంలోప్రజలు కాంగ్రెస్‌కు బలంలేదని కొన్ని వర్గాలుపేర్కొన్నాయని, అయితే కర్ణాటకలో బిజెపిని ఓడించింది ఎవరని ఆయన ప్రశ్నించారు. మహారాష్ట్ర కాంగ్రెస్ కార్యాలయంలో కార్యకర్తలనుద్దేశించిమాట్లాడారు. ముంబయిలోని తిలక్ భవన్‌లో జరిగినీ భేటీలో రాహుల్‌మాట్లాడుతూ దేశంలోని అత్యంతపురాతన రాజకీయ పార్టీపట్ల ప్రధాని మోడీ, ఆర్‌ఎస్‌ఎస్‌లకు భయం పట్టుకుందన్నారు. శివసేన, ఎన్సీపీ రెండూ కూడా కాంగ్రెస్ మిత్రపక్షాలేనని, గడచిన ఏడాదిలో ఈ రెండుపార్టీల్లో చీలికలు వచ్చినా భయపడాల్సింది లేదని, ఆపార్టీల్లోని కొందరు ఎమ్మెల్యేలు బిజెపితో చేతులు కలిపారని ఆయనఆరోపించారు. మహారాష్ట్రలో బిజెపి తుడిచిపెట్టుకు పోతుందని, ఆరాష్ట్రంనుంచి 48 మంది ఎంపిలను ఈసారి ఇండియా కూటమి గెలుచుకుంటుందని అన్నారు.

# అహింసా మార్గమే

≫ కొన్ని వేల సంవత్సరాల క్రితమే ప్రపంచానికి భారత్ ఆదర్శంగా నిలిచిందని, విభిన్న సంస్కృతుల ప్రజలను స్వాతంత్రోద్యమం ఏకతాటిపై నిలిపిందని తెలిపారు. రెండు శతాబ్దాల పరాధీనత నుంచి విముక్తి కోసం జరిగిన సమరంలో ఎంతో నెత్తురు ధారపోయాల్సి వచ్చిందని, ఎందరో ప్రాణాలను బలిపెట్టవలసి వచ్చిందని పేర్కొన్నారు. 'మీరు నాకు రక్తాన్నివ్వండి, నేను మీకు స్వాతంత్ర్యాన్నిస్తాను' అని పిలుపునిచ్చి సాయుధ సమరాన్ని సుభాష్‌చంద్రబోస్ నడిపారన్నారు. నేటికి యావత్ ప్రపంచాన్ని గాంధీ సిద్ధాంతం ప్రభావితం చేస్తోందని, గాంధీజి చూపించిన అహింసా మార్గంలోనే స్వాతంత్ర్యోద్యమం విజయతీరం చేరిందని తెలిపారు. ఈశ్వర్ అల్లా తేరే నామ్ సబ్‌కో సన్మతి దే భగవాన్ అంటూ మత సామరస్యం కోసం యావజ్జీవం పోరాడిన గాంధీజీ చివరికి మతోన్మాద శక్తుల చేతుల్లోనే హత్యకు గురికావడం చారిత్రక విషాదం అని కెసిఆర్ పేర్కొన్నారు. గాంధీ మార్గంలో రాజ్యాంగ పరిధిలో ఉద్యమించడం వల్లనే తెలంగాణ రాష్ట్ర స్వప్నం సాకారమైందన్నారు. పోరాటం గమ్యాన్ని ముద్దాడగలిగిందన్నారు. ఒకప్పుడు తెలంగాణ ఉద్యమం అంటే హింసాత్మక ఆందోళన మాత్రమే అనే అభిప్రాయం ఉండేదని తెలిపారు, టిఆర్‌ఎస్(బిఆర్‌ఎస్)ను స్థాపించినప్పుడు అహింసాయుత ఉద్యమం ద్వారా రాజ్యాంగ పరిధిలో ఉద్యమించి విజయం సాధిస్తామని నేను నిండు మనసుతో స్పష్టంగా ప్రకటించామని తెలిపారు. మొదట కొందరు నాతో ఏకీభవించలేదు. రాను... రాను నేను ఎంచుకున్న మార్గమే సరైందని అంగీకరించి నా వెంట నడిచారని ప్రస్తావించారు. ప్రాణాన్ని పణంగా పెట్టి అయినా సరే లక్ష్యాన్ని సాధించాలి తప్ప అహింసా మార్గాన్ని వీడకూడదని నేను నిర్ణయించుకున్నాని స్పష్టం చేశారు. ఆ నేపథ్యంలో నుంచి వచ్చిందే అమరణ నిరాహార దీక్ష ఆలోచన అని తెలిపారు. స్వాతంత్ర్య పోరాట కాలంలో బ్రిటీష్ పాలనే బాగుందన్న ప్రబుద్ధుల వంటి వారు. తెలంగాణ ఉద్యమ కాలంలోనూ ఉండే వారు. వారు తెలంగాణ వద్దు... సమైక్య పాలనే ముద్దు అని నిస్సిగ్గుగా ప్రకటిస్తూ ప్రజల్ని తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చాలా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. మన చిత్తశుద్ధి ముందు వారి ప్రయత్నాలు విఫలం కాక తప్పలేదు. విచిత్రం ఏంటంటే, వాళ్లే ఇవాళ మనకు తెలంగాణ ఉద్యమం గురించి పాఠాలు చెప్పడానికి సిద్ధపడ్డారని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమం ఆదర్శవంతమైనట్టే. తెలంగాణ పరిపాలన కూడా స్వాతంత్ర్య పోరాట ఆశయాలకు అనుగుణంగానే ఉందని వివరించారు. భారతదేశం ఆత్మ గ్రామాల్లోనే ఉందని గాంధీజీ పదేపదే చెప్పారని, ఆ మాటల ప్రేరణతోనే గ్రామీణ జీవన ప్రమాణాలను అభివృద్ధి చేసుకుంటున్నామన్నారు. తెలంగాణ మోడల్ ఈరోజు దేశానికి దిక్సూచిగా నిలిచిందని సంతోషంగా తెలిపారు. ఈ అభివృద్ధి నమూనా ఇదే విధంగా కొనసాగిస్తూ సకల జనులకు ప్రగతి ఫలాలను సమానంగా పంచడం ద్వారానే స్వాతంత్ర్యోద్యమ ఆశయాలను పరిపూర్తి చేసుకోగలుగుతామని పేర్కొన్నారు. 'మనది న్యాయ పథం. మనది ధర్మ పథం, సకల జనుల సంక్షేమమే మనకు సమ్మతం' అని సిఎం కెసిఆర్ అన్నారు. సర్వతోముఖాభివృద్ధే మన అభిమతం.. మన నిబద్ధతా, నిజాయితీ జనావళికి అభయం.. ముమ్మాటికి మనలనే వరిస్తుంది విజయం.. ఇది సత్యం, ఇది నిత్యం, ఇది తథ్యం... స్వాతంత్య సమరయోధుల ఆశయాలను నిజం చేద్దాం. జాతి నిర్మాణంలో తెలంగాణను అనునిత్యం అగ్రభాగంలో నిలుపుదాం, యతో ధర్మస్తతో జయః జై తెలంగాణ.. జై భారత్ అంటూ కెసిఆర్ తన ప్రసంగాన్ని ముగించారు. అంతకు ముందు హెచ్ఐసిసి వద్ద ఏర్పాటు చేసిన జాతీయ పతాకాన్ని సిఎం ఆవిష్కరించారు. సాంస్కృతిక కార్యక్రమాలను సిఎం కెసిఆర్,పలువురు మంత్రులు,ప్రజాప్రతినిధులు వీక్షించారు.



శుక్రవారం బిలాస్పూర్‌లో గురుఘసిదాస్ విశ్వవిద్యాలయం 10వ స్నాతకోత్సవంలో పాల్గొన్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

# రాష్ట్రానికి మరో భారీ పెట్టుబడి

≫ కోసం తెలంగాణ ప్రభుత్వం గత తొమ్మిది సంవత్సరాలకు పైగా కాలంలో చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. తెలంగాణరాష్ట్రంలో ముఖ్యంగా హైదరాబాద్ కేంద్రంగా అనేక ఎలక్ట్రానిక్స్ తయారీ సంస్థలు తమ కార్యకలాపాలను ప్రారంభించాయని, మరికొన్ని సంస్థలు తమ కార్యకలాపాలను విస్తృత పరుస్తున్న విషయాన్ని మంత్రి కెటిఆర్ తెలియ జేశారు. దీంతోపాటు ప్రపంచ ప్రఖ్యాత సంస్థ ఫాక్స్ కాన్ కూడా భారీ ఎత్తున తమ తయారీ కేంద్రాన్ని ఏర్పాటుచేస్తున్న విషయాన్ని, ఫాక్స్ కాన్ సంస్థ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పనితీరు, ప్రభుత్వ పాలసీల పట్ల ఇచ్చిన ప్రశంసలను ప్రత్యేకంగా ఈసమావేశంలో ప్రస్తావించారు. తెలంగాణలో ఉన్న వ్యాపార అనుకూల తలు, ముఖ్యంగా ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రానిక్స్ అను బంధ రంగాల్లో తయారీ రంగం పెట్టుబడుల కోసం తెలంగాణ ప్రభుత్వం చూపిస్తున్న చొరవను, ప్రోత్సాహాన్ని దృష్టిలో ఉంచుకుని తెలంగాణ రాష్ట్రాన్ని తమకు తయారీ ప్లాంట్‌కి కేంద్రంగా ఎంచుకున్నట్లు కార్నింగ్ సంస్థ ప్రతినిధులు మంత్రి కెటిఆర్ తెలిపారు.

వివిధ అంతర్జాతీయ నగరాలను తమ పెట్టుబడి కోసం పరిశీలించి హైదరాబాద్ కేంద్రంగా తమ కార్యకలాపాలు ప్రారంభించేందుకు నిర్ణయం తీసుకున్నట్లు వారు మంత్రి కెటిఆర్‌కు తెలిపారు. తమ తయారీ కేంద్రాన్ని హైదరాబాద్ నగరానికి తీసుకునివచ్చే విషయంలో మంత్రి కెటిఆర్ నాయకత్వంలో ఐటి, పరిశ్రమలశాఖ నిరం తరం తమతో సంప్రదింపులు జరిపిన విషయాన్ని ఈ విషయంలో ప్రభుత్వ చిత్తశుద్ధిని వారు ప్రత్యే కంగా ప్రశంసించారు. తెలంగాణలో ఐటి, ఐటి అనుబంధ రంగాలమాదిరిగానే, ఎలక్ట్రానిక్స్ తయారీ విషయం లోనూ వేగంగా ముందుకు పోతున్న తీరు, తమ దృష్టిలోఉందని, ఇలాంటి నేపథ్యంలో హైదరాబాద్ కేంద్రంగా ఈ పెట్టుబడి ద్వారా తమ తయారీ ప్రస్థానాన్ని ప్రారంభిస్తున్నట్లు సంస్థ తెలిపింది.

తెలంగాణ రాష్ట్రానికి గత తొమ్మిది సంవత్సరాలుగా అనేక అంతర్జాతీయ సంస్థలు భారీ పెట్టుబడులతో ముందుకు వచాచయని, అయితే తెలంగాణ ప్రభుత్వ ప్రయత్నాలు ఫలించి ఎలక్ట్రానిక్స్ తయారీ రంగంలో ఫాక్స్‌కాన్ వంటి దిగ్గజ సంస్థలతో పాటు అనేక అంతర్జాతీయ సంస్థలు పెట్టుబడులతో ముందుకు వస్తున్నాయనిమంత్రి కెటిఆర్ తెలిపారు. ఎలక్ట్రానిక్స్ తయారీ రంగంలో పెట్టుబడుల ద్వారా భారీ ఎత్తున ఉద్యోగ అవకాశాలు వస్తాయని, తెలంగాణ రాష్ట్ర యువతకు ఈ రంగంలో లభించే ఉద్యోగ అవకాశాల అంశం తనకు అత్యంత సంతోషాన్ని ఇస్తుందని మంత్రి కెటిఆర్ తెలిపారు. హైదరాబాద్ కేంద్రంగా తన తయారీ కార్యకలాపాలను ప్రారంభిస్తున్న కార్నింగ్ సంస్థకు మంత్రి కెటిఆర్ ప్రత్యేకంగా దన్యవాదాలు తెలిపారు. సంస్థ కార్యకలాపాల ప్రారంభానికి అవసరమైన అనిన రకాల సహాయ సహకారాలు అందిస్తామన్నారు.

# వన్ ఎలక్షన్

≫ పతి కోవింద్ అధ్యక్షతన కమిటీని కూడాప్రకటించారు. లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించడంవల్లఎంతో ఖర్చు ఆదా అవుతుందని ప్రధానిమోడీ అనేక సందర్భాల్లో చెప్పకనే చెప్పారు. బిజెపి, ప్రధానిమోడీ కూడా అనేక సందర్భాల్లో ఇదే అంశాన్ని ప్రస్తావిస్తూ వచ్చారు. పార్టీ మేనిఫెస్టోలో కూడా చేర్చారు. 2014 లోక్‌సభ ఎన్నికల్లో అజెండాలో కూడా చేర్చారు. అయితే ఇపుడు కొత్తగా మాజీ రాష్ట్రపతి అధ్యక్షతన ఏర్పాటుచేసిన కమిటీ వన్‌నేషన్ వన్ ఎలక్షన్ బిల్లును తీసుకువచ్చే సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తుంది. పార్లమెంటరీ స్థాయీ సంఘం, లాకమిషన్, నీతి ఆయోగ్ సంస్థలు అంతకుముందే ఈ బిల్లునుపరిశీలించాయి. తమతమ నివేదికలను కూడా కేంద్రానికి అంద చేసాయి. బహుశా ఇందుకోసమే కేంద్రం ప్రత్యేక పార్లమెంటు సమావేశాలు ఐదురోజులపాటు నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది.

# ఆస్తిలో హక్కు

≫ పిల్లలు చట్టబద్ధమైన వారసులేనని కోర్టు తెలిపింది. అందువల్ల హిందూ వారసత్వ చట్టం కింద హిందూ అవిభాజ్య కుటుంబంలో తల్లిదండ్రులకు వచ్చే పూర్వీకుల ఆస్తిలో ఈ పిల్లలు కూడా వాటా పొందేందుకు హక్కు ఉంటుందని స్పష్టం చేసింది. 2011 నుంచి పెండింగ్‌లో ఉన్న ఈ అభ్యర్థనపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివైచంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం ఇటీవల విచారణ జరిపింది. చెల్లుబాటుకాని లేదా రద్దు చేయ దగ్గ వివాహాల నుంచి పుట్టిన పిల్లలకు తల్లి దండ్రుల ఆస్తిలో హక్కు ఉంటుందని నిబంధనలు స్పష్టంగా చెబుతున్నాయని ధర్మాసనం తెలిపింది. అయితే అలాంటి సంతతికి తల్లిదండ్రుల పూర్వీకుల ఆస్తిలో వాటా ఉండదంటూ గతంలో సుప్రీంకోర్టు వ్యక్తంచేసిన అభిప్రాయాలతో ఇప్పటి సిజెఐ ధర్మాసనం విభేదించింది.

# 'ఫ్యామిలీ ప్యాకేజి' కోసం క్యూలు

≫ కాంగ్రెస్‌లో చేరిన కొండ సురేఖ కూడా ఈ సారి కూడా ఫ్యామిలీ ప్యాకేజి ఒట్టును గట్టుమీద పెట్టలేదు. వరంగల్ తూర్పునియోజక వర్గం నుంచి కొండా సురేఖ, ఆమెభర్త మాజీఎమ్మెల్సీ మురళీధర్ రావుకు పరకాల నుంచి దరఖాస్తు చేసుకున్నారు. దివంగత కాంగ్రెస్ నాయకుడు పి జనార్ధన్‌రెడ్డి వారసులు కూడా టికెట్లు ఆశించేవారిలో వున్నారు. మాజీ ఎమ్మెల్యే పి.విష్ణువర్ధన్‌రెడ్డి జూబ్లిహిల్స్ నుంచి ఆయన సోదరి విజయారెడ్డి ఖైరతాబాద్ నుంచి ప్రయత్నిస్తున్నారు. విజయారెడ్డి ప్రస్తుతం కార్పొరేటర్‌గా పదవిలో కొనసాగుతున్నారు. ఐదేళ్ళుగా కాంగ్రెస్‌లో ప్రత్యక్షరాజకీయాల్లో చురుకుగా కొనసాగుతున్న నాయకులు అనే ప్రమేయం ఒక్కటిచాలు ఉదయ్‌పూర్ నిబంధలు పద్మావతికి, అనీల్‌యాదవ్‌కు అంజన్‌కుమార్‌యాదవ్‌కు కొండా దంపతులకు వరంగా ఉపయోగపడుతుంది. దామోదర రాజనర్సింహా కూతురుకు, సీతక్కకొడుకు జానారెడ్డి కుమారులు తండ్రి అనుచరులుగా పరోక్షంగా చురుకుగా అనేక సంవ త్సరాలుగా కాంగ్రెస్ కార్యక్రమాలలో పాల్గొంటు న్నారు. ఏదీ ఏమైనా తెలంగాణలో టికెట్టు ఆశించే కుటుంబాలకు ఉదయ్‌పూర్ నిబంధనలు పెద్దగా అడ్డంకి కాదు.

# రోదసిలోకి నేడే ఆదిత్య ఎల్-1

≫ ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ ప్రయోగానికి ముందు ప్రకటించారు. సూర్యుడికి, భూమికి మధ్యనున్న ఐదు లాగ్రాంజ్ పాయింట్లలో ఎల్1ను ఇస్రో ఎంచుకుంది. భూమికి ఏకంగా 15 లక్షల కిలోమీటర్ల దూరంలో ఎల్1 పాయింట్ ఉంటుంది. అక్కడి నుంచి సూర్య గోళం కొన్ని కోట్ల కిలోమీటర్ల దూరం ఉంటుంది. అయితే ఎల్1 పాయింట్‌లో ఆదిత్య ఎల్1 ఉపగ్రహం క్షేమంగా చేరినట్లయితే అక్కడి నుంచి సూర్య పరిశోధనలకు సాధ్యమవుతుంది. శాస్త్రవేత్తలు ఈ పాయింట్‌నే ఎందుకు ఎన్నుకున్నారంటే సరిగ్గా అక్కడి కక్ష్యలో తిరిగే మన ఉపగ్రహం ఇటు భూమికి గాని, అటు సూర్యుడికిగాని గురుత్వాకర్షణ శక్తి కోల్పోతుంది. ఈ కారణంగా ఎక్కువ రోజులు అదే ప్రాంతంలో ఉండి సూర్యుడి గుట్టురట్టు చేస్తుంది. ఈ ఆదిత్య ఎల్1 ఉపగ్రహంలో ఏడు అత్యంత శక్తివంతమైన పేలోడ్స్‌ను అమర్చారు.

**కొంచెం దూరం దాటితే...**

లాగ్రాంజ్ పాయింట్ ఎల్1ను దాటి కొంచెం దూరం సూర్యుడి వైపు ఆదిత్య ఎల్1 ఉపగ్రహం దూసుకెళితే అనర్థం తప్పదు. శాస్త్రవేత్తలు దీన్ని ముందుగానేఊహించారు. సూర్యుడికి దగ్గరగా వెళుతుంటే గురుత్వాకర్షణ శక్తి పెరిగి మరికొంతదూరం ఆ ఉపగ్రహం మళ్లినట్లయితే అక్కడ ఉన్న వేడికి తట్టుకోలేక ఉపగ్రహం కాలిపోతుంది. ఈ కారణాల చేత కేవలం ఎంచుకున్న ప్రదేశంలో ఈ ఉపగ్రహాన్ని ప్రవేశపెట్టాల్సి ఉంది. శనివారం పిఎస్‌ఎల్‌వి సి-57 రాకెట్ అంతరిక్షంలో నిర్దేశించిన కక్ష్యకు 1475 కిలోల బరువు ఉన్న ఆదిత్య ఎల్1ను ప్రవేశపెడుతుంది. ఆ తర్వాత మొన్నటి చంద్రయాన్-3 ప్రయోగంలాగే మొదట భూకక్ష్యలో ఈ ఉపగ్రహాన్ని సక్రమమైన మార్గంలో మళ్లిస్తారు. భూకేంద్రాల నుంచి ఎన్ని రైజింగ్ ఆపరేషన్లు జరుగుతాయని ఇస్రో ఛైర్మన్ సోమనాథ్‌ను ప్రశ్నిస్తే.. అంతరిక్షంలో చేరిన తర్వాత వాటి సంఖ్య ప్రకటిస్తామన్నారు.

**ఏడు ఉపకరణాలతో ఎంతో మేలు**

ఆదిత్య ఎల్1లో పొందుపరచిన ఏడు పేలోడ్లు ఎంతో ముఖ్యమైనవి. వీటిలో నాలుగు రిమోట్ సెన్సింగ్ పేలోడ్లు కాగా, మూడు ఇన్‌సైడ్‌టు పేలోడ్లు ఉన్నాయి. వీటిని నాలుగు ఒకచోట, మూడు ఒకచోట అమరిక చేసి పిఎస్‌ఎల్‌వి సి-57 రాకెట్‌లోని శీర్షభాగంలో హీట్‌షీల్డ్ మధ్య అమర్చారు. ఇందులో రెండు ఉపకరణాలు సూర్యుడి ఉపరితలాన్ని, అక్కడి నుంచి వస్తున్న కాంతి ఉష్ణోగ్రతలను లెక్కిస్తాయి. మరో రెండు పేలోడ్లు సూర్యుడి నిర్మాణం, రసాయనాలు, పరమాణువులు వంటివి గుర్తించి భూకేంద్రాలకు అప్పగిస్తాయి. ఇంకో రెండు పేలోడ్లు సోలార్ విండ్స్ సమాచారం అందిస్తాయి. చివరిది మాగ్నటిక్ ఫీల్డ్ సమాచారం ఇస్తుంది. ప్రస్తుతం చంద్రయాన్-3లోని ప్రజ్ఞాన్ రోవర్, విక్రమ్ ల్యాండర్‌లు కూడా చంద్రుడి రహస్యాలను శోధించి భూకేంద్రాలకు పంపించినట్లే ఆదిత్య ఎల్1 అదే విధంగా సూర్యుడి రహస్యాలను భూకేంద్రాలకు పంపిస్తుంది. ఇస్రో అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఆదిత్య ఎల్1 ప్రయోగానికి రూ.400 కోట్లు వెచ్చించినట్లు తెలుస్తోంది. అయితే ఎక్కడా ఈ లెక్కలు బయటకు చెప్పలేదు. భారత్‌కు ఎంతో పేరుప్రఖ్యాతులు తీసుకొచ్చిన పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్ ద్వారా ఈ ఉపగ్రహాన్ని ప్రయోగిస్తున్న కారణంగా ఖర్చు తక్కువగానే ఉంటుందని భావిస్తున్నారు.

**మొదలైన కౌంట్‌డౌన్**

శ్రీహరికోటలో పిఎస్‌ఎల్‌వి సి-57 రాకెట్ ప్రయోగానికి సంబంధించి శుక్రవారం మధ్యాహ్నం 12.10 గంటలకు కౌంట్‌డౌన్ మొదలైంది. 23 గంటల 40 నిమిషాల పాటు జరిగే ఈ కౌంట్‌డౌన్‌లో రాకెట్‌లోని రెండు ద్రవ ఇంధన దశలను నింపుతారు. అనంతరం ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ వంటి సాంకేతిక సౌకర్యాలను పరిశీలించి రాకెట్‌ను ప్రయోగానికి సిద్ధం చేస్తారు. ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ చంద్రయాన్-3 తెచ్చిన విజయంతో ఉత్సాహంగా షార్‌ను చేరుకున్నారు.

## వారం - వర్జ్యం

2-9-2023 శనివారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
నిజ శ్రావణ మాసం, కృష్ణ పక్షం, కార్తె పుబ్బ
తదియ రా.12-45; ఉత్తరాభాద్ర సా.04-57
వర్జ్యం తె.04-21 ల 05-52
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

## వార్తాఫలం

**మేషం:** ఆర్థికంగా అంతంత మాత్రంగా ఉంటుంది. ఆరోగ్యం కుదుట పడుతుంది.

**వృషభం:** బంధు, మిత్రులను కలుసుకుంటారు. ఉత్సాహంగా గడుస్తుంది.

**మిథునం:** క్రయ-విక్రయాలు సామాన్యం. ఉద్యోగులకు ఆశించిన ఫలితాలుంటాయి.

**కర్కాటకం:** ఆరోగ్య సలహాలు, సూచనలు పాటించడం మంచిది. వాహన యోగం.

**సింహం:** ప్రయత్నాలు ఫలిస్తాయి. శుభ కార్యాల్లో పాల్గొంటారు.

**కన్య:** దూర ప్రాంత ప్రయాణం చేస్తారు. ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకండి.

**తుల:** ఆకస్మిక సంఘటనలు జరిగినా మనో ధైర్యంతో ఎదుర్కొంటారు.

**వృశ్చికం:** ఆత్మీయుల నుండి శుభ సమాచారం అందుకుంటారు.

**ధనుస్సు:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తి.

**మకరం:** ఖర్చులు అధికం. అనుకున్నది సాధించలేకపోవచ్చు, ఓర్పు వహించండి.

**కుంభం:** ఉద్యోగులకు స్థాన చలనం. శారీరక శ్రమ అధికం. చర్చలు వాయిదా.

**మీనం:** కుటుంబ సమస్యలుంటాయి. క్రయ-విక్రయాలు యథాతథంగా ఉంటాయి.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

### SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:01/09/23

DAY - SINGAM SERIES Dr No:202
1st Prize Rs.100000/- 921212
2nd Prize Rs.7000/- 95473
3rd Prize Rs.3500/-
23915 32549 41728 55512 62235
65272 66030 75575 86620 90086
4th Prize Rs.200/-
1316 4154 6097 6713 7017 7280 8000
9200 9310 9360
5th Prize Rs.100/-
0401 2609 3333 3902 5339 5357 9111
9355 9628 9676
6th Prize Rs.50/-
0042 1126 2974 4352 5338 7114 8744
0215 1329 2995 4360 5360 7391 8747
0257 1858 3060 4422 5381 7486 8799
0291 1885 3109 4437 5541 7533 8843
0383 1886 3133 4542 5599 7915 9213
0427 2021 3214 4581 5956 7940 9221
0443 2324 3345 4762 6000 8032 9313
0518 2397 3391 4803 6197 8093 9530
0550 2454 3435 4936 6433 8247 9680
0576 2469 3473 4989 6561 8263 9892
0654 2505 3491 5173 6585 8321
0679 2617 3690 5213 6652 8342
0824 2734 4045 5220 6665 8545
0828 2853 4151 5275 6690 8649
1006 2962 4330 5310 6694 8664

DAY - KUIL SERIES Dr No:202
1st Prize Rs.100000/- 193120
2nd Prize Rs.7000/- 40284
3rd Prize Rs.3500/-
01478 06705 27624 39043 40136
41762 50802 60844 90839 92791
4th Prize Rs.200/-
0118 1227 2379 2431 4906 5564 5765
7169 7998 9728
5th Prize Rs.100/-
0204 0809 1365 2188 2541 4548 4875
7816 8303 9139
6th Prize Rs.50/-
0130 1647 3590 4989 5901 8179 8999
0258 1706 3733 5047 6158 8275 9010
0540 1946 3931 5125 6383 8289 9035
0547 2038 3937 5149 6553 8312 9040
0567 2177 3938 5176 6689 8360 9160
0662 2276 4024 5225 6724 8400 9282
0687 2702 4229 5227 6878 8420 9348
0698 2891 4276 5264 7260 8637 9398
0716 2968 4613 5292 7429 8788 9453
0726 3003 4638 5318 7466 8804 9921
0979 3153 4666 5608 7488 8841
1173 3375 4678 5671 7625 8880
1356 3458 4933 5741 7656 8891
1532 3521 4955 5838 7765 8938
1571 3563 4959 5900 7838 8959

### ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:01/09/23

DAY - ROSA SERIES Dr No:202
1st Prize Rs.100000/- 413830
2nd Prize Rs.7000/- 04916
3rd Prize Rs.3500/-
02497 04812 17380 25734 38262
38334 39228 60148 64369 92385
4th Prize Rs.200/-
0355 0400 0936 3337 3462 4250 4508
4561 4598 7123
5th Prize Rs.100/-
0198 0916 1741 1985 2808 2877 3581
5017 5344 7680
6th Prize Rs.50/-
0030 1040 2699 4473 5802 7652 9296
0213 1128 2803 4480 5934 7743 9344
0240 1149 2812 4516 5995 7824 9491
0275 1219 2903 4555 6113 8025 9507
0307 1319 3120 4579 6359 8181 9563
0347 1382 3306 4731 6549 8216 9653
0420 1418 3563 4803 6660 8312 9911
0514 1633 3707 4875 6771 8370 9942
0542 1769 3726 5221 6959 8446 9968
0646 1996 3877 5264 7110 8694 9995
0698 1999 3882 5314 7134 8777
0734 2238 3935 5558 7159 8823
0839 2334 4030 5672 7429 8978
0889 2389 4041 5673 7431 9009
0991 2467 4256 5700 7622 9079

DAY - DEAR SERIES Dr No:202
1st Prize Rs.100000/- 533760
2nd Prize Rs.7000/- 60833
3rd Prize Rs.3500/-
02405 12533 26481 35110 44797
50597 56394 61035 77344 99001
4th Prize Rs.200/-
0424 2194 2218 3931 5241 5418 5866
6861 8374 9067
5th Prize Rs.100/-
0304 1558 4175 4990 5042 5063 5424
5541 7078 7741
6th Prize Rs.50/-
0095 1803 3323 4454 6014 7210 9000
0237 2024 3469 4465 6029 7258 9118
0356 2084 3527 4506 6033 7524 9164
0451 2095 3579 4549 6040 8049 9570
0811 2362 3590 4849 6137 8050 9601
0851 2460 3637 4854 6218 8164 9613
0905 2482 3731 4858 6229 8190 9657
0918 2536 3786 5141 6247 8225 9857
0945 2586 3834 5153 6297 8294 9863
1012 2672 4014 5367 6500 8439 9905
1107 2775 4081 5434 6506 8443
1343 2928 4109 5718 6509 8602
1468 3023 4110 5774 6703 8607
1546 3118 4201 5862 6728 8630
1690 3175 4447 5878 7201 8976

### THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:01/09/23

DAY - THANGAM SERIES Dr No:202
1st Prize Rs.100000/- 372903
2nd Prize Rs.7000/- 03508
3rd Prize Rs.3500/-
03151 32126 46778 48970 49459
58064 75065 75659 85130 90524
4th Prize Rs.200/-
0904 1476 2694 3913 3991 4241 6025
6496 7508 7927
5th Prize Rs.100/-
0243 1328 1505 1883 2304 3075 4337
5897 7004 8339
6th Prize Rs.50/-
0011 1621 3246 4492 6423 7839 9221
0331 1656 3251 4699 6513 8028 9290
0431 1746 3292 4885 6654 8121 9539
0553 1853 3397 5187 6719 8227 9637
0602 1857 3420 5340 6871 8231 9712
0816 1918 3422 5478 6897 8238 9714
0883 2275 3443 5593 6948 8329 9728
0966 2318 3615 5746 7214 8337 9771
1104 2325 3736 5773 7220 8426 9975
1130 2404 3909 5781 7373 8427 9992
1242 2729 4038 5823 7421 8751
1258 3029 4144 5840 7457 8762
1275 3093 4177 5997 7459 8847
1443 3135 4253 6403 7484 8911
1608 3164 4406 6404 7783 9211

DAY - VAIRAM SERIES Dr No:61
1st Prize Rs.50000/- 187984
2nd Prize Rs.7000/- 48646
3rd Prize Rs.3500/-
00964 22972 27060 50213 55725
59335 61263 89438 99703 99735
4th Prize Rs.200/-
0810 0875 1053 2660 4037 4971 8173
8278 9706 9729
5th Prize Rs.100/-
1293 1549 1687 1832 3057 3623 5147
6355 6406 7677
6th Prize Rs.50/-
0015 1670 3162 4637 6299 7884 9007
0062 2051 3186 4641 6362 7951 9123
0106 2067 3202 4687 6637 7961 9126
0170 2322 3374 5007 6659 8189 9133
0258 2348 3447 5112 6874 8197 9137
0320 2415 3860 5532 6997 8236 9140
0339 2461 4028 5690 7269 8245 9255
0772 2467 4094 5801 7382 8285 9290
0895 2745 4128 5849 7604 8317 9779
0920 2914 4213 5870 7680 8326 9915
1018 3056 4297 6017 7715 8358
1054 3060 4408 6036 7784 8503
1220 3065 4431 6099 7849 8693
1327 3131 4434 6176 7852 8842
1402 3145 4564 6269 7879 8937

### NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:01/09/23

DAY - NALLANERAM SERIES Dr No:202
1st Prize Rs.50000/- 497122
2nd Prize Rs.7000/- 35019
3rd Prize Rs.3500/-
07251 09269 33258 55572 60705
62855 72570 72975 86871 99483
4th Prize Rs.200/-
2337 2764 3094 3307 4314 5623 6336
7181 7300 9887
5th Prize Rs.100/-
0056 3024 3633 3634 4147 5148 7221
7413 8661 9169
6th Prize Rs.50/-
0231 1688 2732 4001 6655 7472 9119
0504 1721 2853 4560 6758 7522 9188
0506 1759 2886 4774 6827 7576 9201
0646 1851 2896 4821 6858 7618 9275
0740 1995 3072 4822 6931 7928 9332
0766 2120 3080 4830 6940 7992 9431
0891 2203 3151 5171 6957 8049 9450
0935 2243 3153 5209 7023 8193 9530
0962 2319 3199 5345 7099 8266 9594
0982 2321 3374 5856 7103 8285 9673
1177 2358 3592 5876 7332 8343
1407 2429 3787 6024 7359 8568
1454 2474 3898 6300 7423 8668
1534 2692 3923 6345 7463 8763
1537 2718 3941 6596 7470 9058

DAY - MANI SERIES Dr No:61
1st Prize Rs.50000/- 546437
2nd Prize Rs.7000/- 76120
3rd Prize Rs.3500/-
14391 30869 31174 34384 40320
40412 57252 65794 90491 98784
4th Prize Rs.200/-
0106 1018 1386 1541 1690 3662 5146
5402 6164 6199
5th Prize Rs.100/-
0103 0329 0677 3120 3227 5993 6045
8821 9114 9917
6th Prize Rs.50/-
0023 1057 2440 4056 5572 7838 9006
0040 1086 2568 4063 5581 7855 9064
0057 1131 2592 4134 5709 7904 9210
0059 1375 2654 4139 5813 7935 9214
0312 1411 2815 4246 5952 7974 9248
0336 1563 2847 4437 6269 8198 9383
0407 1655 2861 4473 6313 8534 9402
0422 2014 3480 4492 6339 8628 9844
0460 2047 3492 4521 6505 8638 9891
0536 2063 3630 4652 6546 8665 9980
0587 2144 3744 4704 6685 8767
0626 2248 3858 4961 6723 8811
0683 2262 3968 5011 7089 8879
0933 2266 3998 5556 7193 8881
0951 2316 4021 5566 7384 8996

### KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:01/09/23

DAY - KUMARAN SERIES Dr No:202
1st Prize Rs.50000/- 633529
2nd Prize Rs.7000/- 78612
3rd Prize Rs.3500/-
03303 04041 18095 37446 50575
53211 71888 75952 77654 91317
4th Prize Rs.200/-
0777 0919 2006 2638 2817 2868 5526
5593 6175 7841
5th Prize Rs.100/-
0590 2003 2770 3023 4920 5899 8839
9041 9900 9994
6th Prize Rs.50/-
0259 1898 3449 4411 5562 7259 8945
0433 1923 3460 4492 5684 7286 8959
0534 1991 3462 4515 5759 7307 9064
0627 2032 3482 4659 5894 7499 9132
0693 2310 3533 4731 6083 7563 9174
0751 2477 3542 4770 6208 7801 9636
0798 2626 3558 4784 6321 7976 9681
0851 2740 3563 4816 6396 8082 9718
1083 3069 3644 4983 6407 8092 9836
1112 3128 3656 5102 6434 8145 9999
1171 3214 3665 5149 6490 8287
1268 3218 3673 5302 6595 8423
1307 3318 3843 5314 6597 8520
1751 3388 4030 5348 6622 8629
1802 3448 4127 5455 6811 8870

DAY - VISHNU SERIES Dr No:202
1st Prize Rs.50000/- 582227
2nd Prize Rs.7000/- 85104
3rd Prize Rs.3500/-
18376 45023 49760 50566 63631
63925 77088 80782 84372 97921
4th Prize Rs.200/-
1367 1603 1638 4036 4346 5970 7184
9330 9460 9857
5th Prize Rs.100/-
0656 1201 2304 3868 4361 5243 5361
5404 7385 9257
6th Prize Rs.50/-
0022 1570 2662 4913 6661 7840 9046
0024 1697 3013 4960 6887 7895 9087
0134 1712 3181 4972 6899 7947 9090
0421 1815 3496 5078 6917 7975 9298
0432 1948 3532 5173 7051 8031 9315
0476 1956 3754 5257 7192 8172 9415
0530 1977 3885 5278 7229 8241 9490
0704 2039 3932 5299 7233 8336 9813
0853 2165 4020 5432 7297 8363 9944
1010 2194 4026 5550 7336 8593 9992
1102 2310 4193 5867 7376 8678
1189 2315 4477 5987 7401 8744
1380 2383 4709 6470 7477 8809
1455 2395 4759 6506 7546 8826
1502 2519 4872 6540 7661 8927

### SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:01/09/23

SWARNALAXMI SERIES Dr No:202
1st Prize Rs.50000/- 913116
2nd Prize Rs.7000/- 68342
3rd Prize Rs.3500/-
13600 24538 35217 35424 46716
57140 57910 68829 81440 92746
4th Prize Rs.200/-
1327 1741 1792 3436 6689 7745 7962
8827 9042 9843
5th Prize Rs.100/-
1346 1674 2891 4503 5276 5497 5987
8711 8844 9584
6th Prize Rs.50/-
0344 1532 3098 4511 6443 7516 8845
0524 1551 3133 4592 6452 7573 9117
0607 1679 3169 4687 6470 7714 9236
0633 1695 3173 4978 6542 7788 9284
0654 1858 3403 5072 6640 8065 9446
0669 1910 3423 5138 6711 8103 9499
0756 2181 3551 5290 6714 8128 9517
0833 2313 3576 5338 6813 8196 9544
0893 2337 3650 5361 6840 8202 9824
1203 2451 4023 5452 6901 8428 9898
1208 2705 4132 5794 6972 8468
1215 2757 4221 6183 6981 8642
1330 2842 4267 6291 7250 8675
1339 2919 4326 6358 7385 8745
1365 2977 4364 6395 7414 8749

DAY - LION SERIES Dr No:61
1st Prize Rs.50000/- 389744
2nd Prize Rs.7000/- 67608
3rd Prize Rs.3500/-
12145 23416 34741 45105 45488
56244 67120 78591 89275 91325
4th Prize Rs.200/-
0403 1307 3281 3405 3844 4511 5104
7284 8874 8889
5th Prize Rs.100/-
0344 0948 1598 5854 6304 6570 6930
7921 9452 9615
6th Prize Rs.50/-
0017 1156 2398 3781 5979 7897 9405
0090 1201 2555 3857 6064 8025 9438
0101 1216 2738 4025 6242 8027 9455
0217 1243 2777 4380 6250 8108 9516
0349 1264 2917 4519 6362 8254 9616
0355 1377 3067 4651 6376 8428 9644
0365 1435 3187 4891 6395 8560 9728
0368 1523 3253 4989 6439 8569 9900
0436 1609 3327 5181 6623 8573 9912
0550 1637 3345 5230 7081 8743 9979
0616 1685 3401 5281 7107 8929
0787 2030 3603 5299 7132 9055
0828 2127 3625 5685 7260 9057
0830 2205 3667 5686 7795 9208
1073 2338 3778 5954 7862 9350

## వివేకా హత్య కేసు..
# సిబిఐ కోర్టుకు హాజరైన అవినాష్‌రెడ్డి
### తదుపరి విచారణ 22కు వాయిదా

**హైదరాబాద్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** మాజీ మంత్రి వివేకానంద రెడ్డి హత్య కేసులో సహ నిందితుడుగా వున్న కడప ఎంపి అవినాష్ రెడ్డి శుక్రవారం నాడు నాంప ల్లిలోని సిబిఐ కోర్టుకు హాజరయ్యారు. వివేకా హత్య కేసు విచారణ సందర్భంగా అవినాష్ రెడ్డితో పాటు ఇదే కేసులో నిందితులుగా వుండి చంచల్‌గూడ జైల్లో రిమాం డులో వున్న వై.ఎస్ భాస్కర్ రెడ్డి, దేవిరెడ్డి శివశంకర్ రెడ్డి, ఉదయ్ శంకర్ రెడ్డి ఎర్ర గంగిరెడ్డి, సునీల్ యాదవ్, ఉదయ్‌కుమార్ రెడ్డిలను పోలీసులు భద్రత మధ్య కోర్టులో హాజరు పరిచారు. దీనిపై విచారణ జరిసిన సిబిఐ కోర్టు న్యాయమూర్తి ఈ కేసు తదుపరి విచారణను ఈ నెల 22వ తేదీకి వాయిదా వేశారు. కాగా ఈ కేసులో అవినాష్‌రెడ్డి కోర్టుకు హాజరుకావడం ఇది రెండవసారి కావడం గమనార్హం.

## నాగాలాండ్ నిట్ ఛైర్‌పర్సన్‌గా దాసరి శ్రీనివాసులు



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 1:** రిటైర్డ్ సీనియర్ ఐఎఎస్ అధికారి దాసరి శ్రీనివాసులుకు ప్రతిష్టాత్మక పదవి లభించింది. విద్యా రంగంలోను, పాలనాపరంగా విశేషానుభవం ఉన్న దాసరి శ్రీనివాసులును నాగాలాండ్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(నిట్)కు ఛైర్‌పర్స న్‌గా నియమించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దాసరి నియామకాన్ని ధృవీకరించడంతో కేంద్ర ఉన్నత విద్యాశాఖ ఈమేరకు ఉత్తర్వులు జారీచేసింది. నాగాలాండ్ నిట్‌ఛైర్‌పర్స న్ పదవిలో దాసరి మూడేళ్లపాటు కొనసాగుతారు. ఈ ఉత్తర్వులు వెంటనే అమలుకు వస్తాయని విద్యాశాఖ అధికారులు తెలిపారు. నిట్సర్ చట్టం 2007 ప్రకారం అన్ని నియమనిబంధనలు, సదుపాయాలు ఆయనకు వర్తిస్తాయని నిట్ 2009 నిబంధనలు ప్రకారం ఆయన విధులు నిర్వర్తిస్తారని స్పష్టంచేసారు. ఉన్నత విద్యాశాఖ జాయింట్ సెక్రటరీ సౌమ్యా గుప్తా పేరిట ఉత్తర్వులు జారీఅయ్యాయి. కాగా దాసరి శ్రీనివాసులు ఐఎఎస్ అధికారిగా విశేషానుభవం కలిగిన సీనియర్ అధికారి. కలెక్టర్‌గాను, వివిధ శాఖల్లో ప్రిన్సి పల్ కార్యదర్శిగా కూడా పనిచేసి మంచి పాలనానుభవం గడించారు. ప్రతిష్టాత్మకమైన కేంద్ర ప్రభుత్వ సంస్థ నిట్ ఛైర్‌పర్స న్‌గా నియామకం కావడానికి ఆయనకున్న అనుభవమే కీలకం.

## నాంపల్లి సిబిఐ కోర్టు నుంచి పాస్‌పోర్టు తీసుకున్న విజయసాయిరెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** జగన్ అక్రమాస్తుల కేసులో నిందితుడుగా వున్న వైకాపా ఎంపి విజయ సాయి రెడ్డి నెల రోజుల పాటు విదేశాలకు వెళ్లేందుకు నాంపల్లి సిబిఐ కోర్టు గురువారం నాడు అనుమతివ్వడం తెలిసిందే. ఈ నేపథ్యంలో గతంలో ఇదే కోర్టులో అప్పగించిన తన పాస్‌పోర్టును శుక్రవారం నాడు తీసుకున్నా రు. ఈ సందర్భంగా విజయసాయి రెడ్డి నాంపల్లి సిబిఐ కోర్టుకు హాజరైన సమయంలో వైకాపా కార్యకర్తలు కూడా వెంట వచ్చారు. విదేశీ యూనివర్సిటీలతో ఒప్పందా లు చేసుకునేందుకు నెల రోజుల పాటు అమెరికా, బ్రిటన్, దుబాయ్, జర్మని, సింగపూర్ తదితర విదేశాలకు వెళ్లేందుకు విజయసాయి రెడ్డికి సిబిఐ కోర్టు అనుమతించిన నేప థ్యంలో ఆయన కోర్టుకు వచ్చి అక్కడి అధికారులతో మాట్లాడి పాస్‌పోర్టును తీసుకున్నారు.

## రహస్య ఓటును బహిరంగపరచడం నేరం
### వికాస్‌రాజును కలిసిన మాజీమంత్రి షబ్బీర్‌అలీ

**హైదరాబాద్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** రహస్య ఓటింగ్ విధానంను బహిరంగ పర చడం నేరమని మాజీ మంత్రి షబ్బీర్ అలి అన్నారు. శుక్రవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్‌కి మాచారెడ్డి మండలంలో గ్రామసర్పంచ్‌లతో ఉప సర్పంచ్‌లతో వారి లెటర్‌హెడ్‌పై ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు కామారెడ్డి ఎమ్మెల్యేగా గెలిపిస్తామని ఏకగ్రీవ తీర్మాణాలు చేసి మద్దతు ప్రకటించడంను లెటర్‌హెడ్‌పై ముద్రించి ప్రచురిస్తున్నారని ఇది ఎన్నికల నిబంధనలకు వ్యతిరేకమని ఫిర్యాదు చేశారు. అనంతం ఆయన గాంధీ భవన్ లో విలేఖరులతో మాట్లాడుతూ ఎమ్మెల్సీ కవిత ఎన్నికల నిబంధలకు విరుద్ధంగా మాచారెడ్డి మండలంఠ తీర్మాణాలు చేసిన ఫోటోలు ట్వీట్ చేశారని ఆయన ఆరోపించారు. సర్పంచ్‌లను అనర్హత వేటు వేయాలని కోరారు.ఎమ్మెల్సీ కవిత ప్రజాస్వామ్య బద్ధంగా వ్యహరించలేదనిఆయన ఆరోపించారు.ఎన్నికల కమీషన్‌కు పూర్తిగా డాక్యుమెంట్లు లెటర్‌ప్రూఫ్ ఇస్తామని ఆయన తెలిపారు. మేం లీగల్ గా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## నేటి నుంచి ఎంసెట్(బైపిసి) కౌన్సెలింగ్
### 4 నుంచి సర్టిఫికెట్ల వెరిఫికేషన్
### 4 నుంచి 7 వరకు వెబ్‌ఆప్షన్లకు అవకాశం
### సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ వాకాటి కరుణ

**హైదరాబాద్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఎంసెట్(బైపీసీ) కౌన్సె లింగ్ ప్రక్రియ నేటి(శనివారం) నుంచి ప్రారంభం కానుంది. ఇంటర్మీడియట్‌లో బైపీసీ గ్రూపుకు సంబంధించిన విద్యార్థుల కౌన్సె లింగ్ ప్రక్రియను ప్రారంభించనున్నారు. బీఫార్మసీతోపాటు, ఫార్మా డీ, బయోటెక్నాలజీ, బయో మెడికల్ ఇంజనీరింగ్, ఫార్మాస్యూటికల్ ఇంజనీరింగ్ కోర్సు ల్లో అడ్మిషన్లను ఎంసెట్(బైపీసీ)-2023 కౌన్సె లింగ్ ద్వారా చేపట్టనున్నారు. మొత్తం 8312 సీట్లలో కౌన్సె లింగ్ ప్రక్రియను చేపడతారు. నేటి నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ ప్రారంభిస్తారు. ఈ నెల 4, 5 తేదీల్లో సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను నిర్వహిస్తారు. 4 నుంచి 7వ తేది వరకు విద్యార్థులకు వెబ్ ఆప్షన్లు ఇవ్వడానికి అవకాశమిచ్చారు. అందులోబాటులో ఉన్న సీట్ల వివరాలు.. 114 కాలేజీల్లో 6910 బీ ఫార్మసీ సీట్లు అందుబాటులో ఉండగా.. 60 కాలేజీల్లో 1191 ఫార్మా డీ సీట్లు అందుబాటులో ఉన్నాయి. 94 బయో మెట్నాలజీ సీట్లు, 36 బయో మెడికల్ ఇంజనీరింగ్ సీట్లు, 81 ఫార్మాస్యూటికల్ ఇంజనీరింగ్ సీట్లు అందుబాటులో ఉన్నాయి.

## బుల్లితెర నటి అపర్ణ ఆత్మహత్య



**తిరువనంతపురం, సెప్టెంబరు 1:** మళయాళీ టివినటి అపర్ణ పి నాయర్ అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. 31 ఏళ్ల అపర్ణ గురువారం సాయంత్రం తన నివాసంలోనే అపస్మారక స్థితిలో కనిపించింది వెంటనే కుటుంబ సభ్యులు ఆమెను ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు ధృవీక రించారు. పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసునమోదుచేసి దర్యాప్తుప్రారంభించారు. శవపంచనామా అనంతరం మృతికి కారణాలు తెలిసే అవకాశం ఉంటుందని చెప్పారు. మరో వైపు కుటుంబ తగాదాల కారణంగా ఆమె ఆత్మహత్యచేసుకుని ఉంటుందని సన్నిహితులు పేర్కొంటున్నారు. పలు మలయాళ సీరియల్స్‌లో అపర్ణ నటించారు. చందనమాల, ఆత్మసః, దేవస్పర్శమ్ వంటి ధారావాహికలు ఆమెకు మంచి పేరుతెచ్చాయి. పలు సినిమాల్లోకూడా ఆమె నటించింది. మేఘతీర్థం, కల్కి వంటిచిత్రాల్లో ఆమె సహాయనటిగా కనిపించారు. అపర్ణకు కొన్నేళ్లక్రితమే వివాహం అయింది. ఇద్దరు పిల్లలుకూడా ఉన్నారు. కాగా ఆత్మహత్యకు ముందే ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక పోస్టుపెట్టింది. అయితే ఆమె మృతదేహం వద్ద ఎలాంటి స్యూసైడ్‌నోట్‌రాలేదని పోలీసులు తెలిపారు. పలు సూపర్‌హిట్ సీరియల్‌లోనటించి పేరు తెచ్చుకున్న అపర్ణ మృతిపై కేరళ చిత్రపరిశ్రమ విచారం వ్యక్తంచేసింది.

# మాదాపూర్ రేవ్ పార్టీ నిందితులు మహాముదుర్లు..

### బడాబాబులు, టాలీవుడ్ ప్రముఖులకు యేళ్ల తరబడి డ్రగ్స్ సరఫరా
### సినిమాల పేరిట అమ్మాయిలు ట్రాప్‌లోకి..
### సెక్స్ వర్కర్లుగా మార్చిన వెంకటరత్నంరెడ్డి
### ముగ్గురు నిందితులకు రెండువారాల రిమాండు.. చంచల్‌గూడ జైలుకు తరలింపు

**హైదరాబాద్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన మాదాపూర్ రేవ్ పార్టీ నిందితులు బాలాజి, వెంకటరత్నం రెడ్డి, మురళి సాధారణ నేరగాళ్లు కాద ని మహా ముదుర్లని తెలంగాణ యాంటి నార్కోటిక్ బ్యూరో (టినాబ్) విచారణలో తేలింది. ఈ ముగ్గురు హైదరాబాద్‌లోని బడాబాబులతో పాటు టాలీవుడ్ ప్రముఖుల కు ఏళ్ల తరబడి డ్రగ్స్ సరఫరా చేస్తున్నట్లు టి,నాబ్ అధికారులకు ఆధారాలు లభించాయి. బెంగళూరులో అక్రమంగా వుంటూ డ్రగ్స్ దందాలు సాగిస్తున్న నైజీరియన్లతో బాలాజి, వెంకటరత్నం రెడ్డి, మురళి తరచూ డ్రగ్స్ కొంటూ వాటిని హైదరాబాద్‌లో తమకు నమ్మకంగా వుండే బడా బాబులు, టాలీవుడ్ ప్రముఖులకు విక్రయాలు జ రిపేవారని టి.నాబ్ అధికారులకు ఆధారాలు లభించాయి. బెంగళూరులో తక్కువ ధరకు కొంటూ హైదరాబాద్‌లో అధిక ధరలకు అమ్మడం ద్వారా ఈ ముగ్గురు దండి గా సంపాదించడంతో పాటు ఇక్కడ అనేక మందిని మాదకద్రవ్యాలకు బానిసలుగా చేయడం వీరి ప్రత్యేకతగా చెప్పాలి. కొకైన్, హెరాయిన్, ఎల్ఎస్‌డి తదితర మాదక ద్రవ్యాలను వీరు ఎక్కువగా అమ్మేవారని టి.నాబ్ అధికారుల విచారణలో తేలింది, కాగా బాలాజి, మురళిలతో కలిసి మాదకద్రవ్యాల వ్యాపారం చేసే వెంకటరత్నం రె డ్డి మరోవైపు సినిమా రంగంలో అవకాశాలు ఇప్పిస్తానని నమ్మబలుకుతూ అనేక మంది అమ్మాయిలను సెక్స్ వర్కర్లుగా మార్చినట్లు టి.నాబ్ అధికారులు గుర్తించారు. మాదాపూర్‌లో రేవ్ పార్టీ సందర్భంగా అశ్లీల నృత్యాలు చేసిన ఇద్దరు అమ్మాయిలు ఇలా మోసపోయిన వారేనని తేలింది. సినిమా అవకాశాల కోసం వచ్చే అమ్మాయి లను లోబరచుకుని వారిచేత వ్యభిచారం చేయించడం వెంకటరత్నం ప్రత్యేకతగా చెప్పాలి. తన వద్దకు వచ్చే అమ్మాయిలను తాను అనుభవిస్తూనే టాలీవుడ్‌లో తనకు న మ్మకంగా వుండే కొందరు ప్రముఖుల వద్దకు కూడా వెంకటరత్నం పంపేవాడని టి.నాబ్ అధికారులు గుర్తించారు. ఇక మాదాపూర్‌తో పాటు తనకు అడ్డాగా వున్న మరి కొన్నిచోట్ల వెంకటరత్నం రెడ్డి వారంలో రెండు మూడుసార్లు డ్రగ్స్ పార్టీలు నిర్వహిస్తూ అమ్మాయిలతో అశ్లీల నృత్యాలు తెల్లవారే వరకు ఎంజాయ్ చేసేలా ఇతను ఏ ర్పాట్లు చేసేవాడని తేలింది. వెంకటరత్నంకు నమ్మకంగా వున్న టాలీవుడ్ ప్రముఖుల్లో కొందరు సీనియర్‌లు కూడా వున్నారని తెలుస్తోంది. రెండు నెలల క్రితం కిస్మత్ పూర్ వద్ద డ్రగ్స్‌తో పట్టుబడ్డ కెపి చౌదరితో కూడా వెంకటరత్నం రెడ్డి దందాలు చేసేవాడని తాజాగా తేలింది. చౌదరి ప్రస్తుతం జైల్లో వుండడంతో అతనితో కలిపి వెం కటరత్నంతో పాటు బాలాజి, మురళిలను విచారించేందుకు టి.నాబ్ అధికారులు నిర్ణయించారు. మరోవైపు ఈ కేసులో ప్రధాన నిందితుడైన వెంకటరత్నం రెడ్డిపై తెలు గు రాష్ట్రాల్లో 29కి పైగా కేసులున్నట్లు టి.నాబ్ అధికారులు గుర్తించారు. ఇందులో మెజారిటీ కేసులు మాదకద్రవ్యాలకు సంబంధించినవే కావడం గమనార్హం. ఈ కేసులో మరో నలుగురు నేరగాళ్లు వున్నట్లు వారంతా పరారీలో వున్నట్లు తేలింది. వీరిలో ముగ్గురు నైజీరియన్లు కాగా ఒకతను వైజాగ్ వాసిగా తేలింది.

**బాలాజి, వెంకటరత్నంరెడ్డి, మురళిలకు రెండు వారాల రిమాండు**

ఇదిలావుండగా మాదాపూర్ రేవ్ పార్టీలో పట్టుబడ్డ బాలాజి, వెంకటరత్నం రెడ్డి, మురళిలను పోలీసులు శుక్రవారం నాడు నాంపల్లి కోర్టులో హాజరు పరిచారు. ఈ కేసును విచారించిన న్యాయమూర్తి ముగ్గురు నిందితులకు రెండు వారాల రిమాండు విధించడంతో వారిని చంచల్‌గూడ జైలుకు తరలించారు. కాగా రేవ్ పార్టీకి సంబం ధించి మరిన్ని విషయాలను వెలికి తీసేందుకు ముగ్గురు నిందితులను కస్టడీలోకి తీసుకుని విచా రిం చాలని నిర్ణయించిన మాదాపూర్ పోలీసులు ఇందు కోసం కోర్టులో కస్టడీ పిటిషన్ దాఖలు చేయనున్నారు. శనివారం లేదా సోమవారం ఈ కస్టడీ పిటిషన్ దాఖలు చేసే వీలుంది. మరోవైపు బాలాజి, వెంకటరత్నం రెడ్డిల లిస్టులో వున్న 18 మంది టాలీవుడ్ ప్రముఖుల జాబితాపై పోలీసులు విచారణ మొదలు పెట్టారు. ఈ క్రమంలో ఈ ముగ్గురి వాట్సాప్ చాట్‌లపై పోలీసులు ఆరా తీస్తున్నారు. మరోవైపు ఈ కేసులో కోర్టుకు పోలీసులు సమ ర్పించిన రిమాండు రిపోర్టులో కీలక విషయాలు తెలిపారు. ఈ కేసులో మొత్తం 24 మంది నిందితులు వున్నట్లు అందులో తెలిపారు. వీరిలో టాలీవుడ్‌కు చెందిన ప్రముఖుల పేర్లు కూడా వున్నట్లు సమాచారం.

# డిజిపి కార్యాలయాన్ని ముట్టడించిన కానిస్టేబుల్ అభ్యర్థులు

### ● టిఎస్ఎస్‌పిలో జిఓ నం. 46 ఎత్తేయాలని డిమాండ్



**హైదరాబాద్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** రాష్ట్ర పోలీసు విభాగంలో ప్రత్యేక పోలీసు పటాలంలో కానిస్టేబుల్ అభ్యర్థుల ఎంపిక విషయంలో కొత్తగా తీసుకువచ్చిన జిఓ నంబర్ 46ను వెంటనే రద్దు చేయాలని తెలంగాణ గ్రామీణ ప్రాంతాలకు చెందిన కానిస్టేబుల్ అభ్యర్థులు శుక్రవారం ఉదయం డిజిపి కార్యాలయాన్ని ముట్టడించారు. ఇ దే విషయమై రెండు నెలలుగా ఆందోళన చేస్తున్న కానిస్టేబుల్ అభ్యర్థులు మరోమారు డిజిపి కార్యాలయం వద్దకు దూసుకు రావడంతో కొద్దిసేపు తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. అసెంబ్లీ నుంచి 200 మంది వరకు కానిస్టేబుల్ అభ్యర్థులు ఒక్కసారిగా ప్ల కార్డులు పట్టుకుని డిజిపి కార్యాలయం వద్దకు రావడంతో వారిని ఆపేందుకు బందోబస్తు లో వున్న పోలీసులు నానా తంటాలు పడాల్సి వచ్చింది.
కొందరు కానిస్టేబుల్ అభ్యర్థులను అసెంబ్లీ ఎదుట బలవంతంగా ఆపినా మిగతా వారు డిజిపి కార్యాలయం వద్దకు దూసుకు రావడంతో డిజిపి కార్యాలయ గేట్లను మూసివేశారు. ఇదే సమయంలో అదనపు బలగాలను డిజిపి కార్యాలయం వద్దకు తరలించి కానిస్టేబుల్ అభ్యర్థుల ను బలవంతంగా వ్యాన్‌లో ఎక్కించి సైఫాబాద్ పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆందోళనకు దిగిన కానిస్టేబుల్ అభ్యర్థులు మాట్లాడుతూ తెలంగాణ పోలీసు శాఖలో మొదటిసారిగా జిఓ నంబర్ 46ను తెచ్చారని, ఇది గ్రామీణ ప్రాంతాల నిరుద్యోగులకు తీరని అన్యాయం చేస్తుందని తెలిపారు.
ముఖ్యంగా ప్రత్యేక పోలీసు విభాగంలో ఈ జిఓ ఎలా అమలు చేస్తారని వారు ప్రశ్నించారు. ఈ విభాగం నియామకం అంతా రాష్ట్ర స్థాయిలో వుండగా, జిల్లాల వారిగా ఎలా విభజిస్తారని వారు ప్రశ్నించారు. పట్టణ ప్రాంతాలలో ఎక్కువ పోస్టులు వుండడంతో అక్కడ తక్కువ మార్కులు వచ్చిన వారు కూడా ఎంపిక అవుతారని, ఇదే గ్రామీణ ప్రాంతాలలో తక్కు వ పోస్టులు వుండడంతో ఎక్కువ మార్కులు వచ్చిన ఎంపిక అయ్యే అవకాశం వుండదని వారు ఆవేదనగా తెలిపారు. ఈ విషయమై తాము పలుమార్లు ఆందోళనకు ది గి తమ సమస్యను సర్కారు దృష్టికి తెచ్చినా ఎలాంటి ప్రయోజనం కలగలేదని వారు వాపోయారు. పోలీసు శాఖలో అన్ని పోస్టులకు జిఓ నంబర్ 46ను వర్తింపచేసినా ప్రత్యేక పోలీసు విభాగంలో మాత్రం మినహాయింపు ఇచ్చి గ్రామీణ ప్రాంతాల నిరుద్యోగులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. కానిస్టేబుల్ పోస్టుల ఫలితా లు విడుదల దగ్గర పడుతున్న సమయంలో సర్కారు వెంటనే స్పందించాలని వారు కోరారు.

## ఎఐసిసి ఇన్‌చార్జులకు..
# రాష్ట్ర నాయకత్వానికి సమన్వయ లోపం

### వామపక్షాల నేతలతో పెద్దలు ఏకపక్షంగా పొత్తులపై చర్చలు
### కుల సంఘాల ప్రతినిధులతో భేటీ వివాదాస్పదం
### తెలంగాణపై దృష్టి సారించిన కాంగ్రెస్ ఢిల్లీ నాయకత్వం

**హైదరాబాద్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** తెలంగాణ కాంగ్రెస్‌ను గ్రూపు రాజకీయాలు, ఉదయ్‌పూర్ నియమనిబంధనలు,సీనియర్లు జూనియర్లు వైరుధ్యాలు ఓవైపు ఉక్కిరి బిక్కిరి చేస్తుంటే అందరిని సమన్వయ పరుస్తూ పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడానికి అఖిల భారత కాంగ్రెస్ ప్రతినిధులుగా పనిచేయాల్సి న రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జీ, ఇంచార్జీ కార్యదర్శులు ఒంటెద్దుపోకడలతో వ్యవహరిస్తూ వివాదాల సుడిగుండంలో కొట్టుకు పోతున్నారని విమర్శలు వస్తున్నాయి. ఏఐసిసి రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జీ మాణిక్‌రావ్‌ఠాక్రే, ఇన్‌చార్జి కార్యదర్శి రోహిత్ చౌదరి సిపిఐ నాయకులను ఆహ్వానించి పొత్తు చర్చలు జరిపి అడుసు తొక్కినారని కొందరు నేతలు వ్యాఖ్యలు చేస్తున్నారు. ఆ అంశం వివాదం కాగానే ఇండియా కూటమిలో ఉన్న పార్టీలతో మాట్లాడుతాం వారు బయటకు వెళ్ళిఏదో అంటే దానికి మేం బాధ్యులం ఎలా అంటూ వివరణలు ఇచ్చేస్తూ బుకాయింపుతో కాళ్ళు కడిగేసు కుంటున్నారు.
కర్ణాటక ఎన్నికల తరువాత తెలంగాణలో బిజెపి చతికిలపడటంతో కాంగ్రెస్‌కు ప్రజాదరణ పెరుగుతున్నది. పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, సిఎల్‌పి నాయకుడు భట్టీ విక్ర మార్కతో ఏఐసిసి రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జీ మాణిక్ రావ్‌ఠాక్రే, రాష్ట్ర ఇంచార్జీ కార్యదర్శులు రోహిత్ చౌదరి, మన్సూర్ అలీఖాన్, విష్ణునాథ్ కలిసి ఎన్నికల్లో దూసుకుపోయేందుకు కార్యక్ర మాలు రూపొందించి వాటిని అమలు చేయాల్సి న బాధ్యత సరిగా వీరు నిర్వహించడంలేదని ఆరోపణలు వెల్లువెత్తు న్నాయి. ఆ నలుగురు క్షేత్ర వుండి పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనాలి. ఎఐసిసి ఇన్‌చార్జీ కార్యదర్శులు మన్సూర్ అలీ ఖాన్, విష్ణునాథ్ ఒకటి రెం డు నియోజకవర్గాల్లో పర్య టించి సమీక్షలు చేశారు. రోహిత్ చౌదరి మునుగోడు ఉప ఎన్నికల తరువాత క్షేత్ర స్థాయిలో పనిచేయడానికి వెళ్ళ లేదనే ఆరోపణలు పార్టీ వర్గాలనుంచి వినిపిస్తున్నాయి. పిసిసి సిఎల్‌పికి తెలియకుండా మండల కమిటీల అధ్యక్షులను నియమించడం సిఎల్‌పి లీడర్ భట్టీకి, పార్టీ అధ్యక్షుడు రేవంత్‌కు తెలియకుండా మందకృష్ణమాదిగ ఆర్ కృష్ణయ్యతో కలిసారు. స్థానిక వర్కింగ్ ప్రసిడెంట్ అంజన్‌కుమార్ యాదవ్, డిసిసి అధ్యక్షుడు అనిల్‌కుమార్‌కు కూడా సమాచారం ఇవ్వలేదని విమర్శలు వెల్లువెత్తాయి. ఇటీవల ఏఐసిసి నిబంధలకు విరుద్ధంగా ఆనలుగురు వ్య వహరిస్తున్నారనే ఆరోప ణలు విపరీతంగా రావడంతో కాం గ్రెస్ అధిష్ఠానం దృష్టి సారించింది. పార్టీకి జోడెడ్ల వలే వుండే టిపిసిసి రేవంత్‌రెడ్డి సిఎల్‌పి భట్టీవిక్రమార్కకు తెలియ కుండా పొత్తులపై చర్చలు జరపడం తీవ్ర విమర్శలు రావడంతో వివర ణలు ఇచ్చుకున్నారు.

# దళితులను మోసం చేసింది బిఆర్ఎస్..
### కొప్పుల వ్యాఖ్యలు అర్థరహితం: టిపిసిసి ఉపాధ్యక్షుడు మల్లు రవి

**హైదరాబాద్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ దళితులను మోసం చేసింది కాంగ్రెస్ దళిత గిరిజనులకు అనేక రక్షణలు కల్పించింది, అలాంటి కాంగ్రెస్ పార్టీ ఏమీ చేయలేదని మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడటం దారుణమని ఆయనకు ఏలాంటి అవగాహనలేదని టిపిసిసి ఉపాధ్యక్షుడు మల్లురవి ఒక ప్రకటనలో విమర్శించారు.
మంత్రి కొప్పుల ఈశ్వర్ ఎమ్మెల్యేగా గెలుపొందడం ఆయన మంత్రిగా పనిచేయడం కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన రిజర్వేషన్‌ల వల్లే అని ఆయన అన్నారు.
బిఆర్ఎస్ ప్రభుత్వం దళితులకు మూడెకరాలు భూమి ఇస్తామని, ముఖ్యమంత్రి చేస్తామని రిజర్వేషన్ పెంచుతామని మోసం చేసిందని ఆయన గుర్తుచేశారు. దళిత గిరిజనుల కాంగ్రెస్ డిక్లరేషన్‌కు అనూహ్యస్పందన వస్తున్నది. ఎమ్మెల్యేగా మంత్రిగా కొప్పుల ఏంచేశారని ఆయన ప్రశ్నించారు.

# తెలంగాణ ఉద్యమంలో ఎన్నారైల పాత్ర అమోఘం
### అమెరికా ఎన్నారై భేటీలో వ్యవసాయ మంత్రి నిరంజన్‌రెడ్డి



**హైదరాబాద్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** తెలంగాణ ఉద్యమంలో ఎన్నారైల పాత్ర అమోఘమని వ్యవసాయ మంత్రి ఎస్ నిరంజన్‌రెడ్డి అన్నారు. అమెరికా పర్యటనలో ఉన్న ఆయన ఎన్నారైలతో శుక్రవారం భేటీ అయ్యారు. ఈ విషయాలను మంత్రి కార్యాలయం ఒక ప్రకటనలో వివరిస్తూ రాష్ట్ర ప్రగతి అప్రతిహతంగా కొనసాగుతోందన్నారు. మిషన్ కాకతీయ, పెండింగ్, నూతన ప్రాజెక్టుల నిర్మాణంతో రాష్ట్రంలో సాగు నీటి ముఖ చిత్రం మారిపోయిందని చెప్పారు. వ్యవసాయంలో నూతన ఆవిష్కరణలు రావాలని, అలాగే వ్యవసాయ ఎగుమతులను ప్రోత్స హిస్తున్నామని తెలిపారు. ఆయిల్ పామ్ సాగుకు ప్రోత్స మం ఇస్తున్నామన్నారు. తెలంగాణలో జీవ వైవిద్యం తొణికిసలాడుతోందని వెల్లడించారు. టన్నుల కొద్దీ చేపలు, లక్షల సంఖ్యలో గొర్రెలు, కోళ్లు, స్వయం సమృద్ధితో గ్రామాలు కన్పిస్తున్నాయని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల జీవన ప్రమాణాల్లో గత తొమ్మిదేళ్లలో అనూహ్యమైన మార్పు వచ్చిం రాష్ట్రానికి బలమైన పునాది పడిందన్నారు.

## రామగుండంలో నిలిచిన యూరియా ఉత్పత్తి

**హైదరాబాద్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని పెద్దపల్లి జిల్లా రామగుండం ఫెర్టిలైజర్స్ కార్పొరేషన్ లిమిటెడ్‌కు చెందిన యూరియా కర్మాగారంలో ఉత్పత్తి నిలిచిపోయింది. ఫ్యాక్టరీలోని అమ్మోనియం ప్లాంటులో ఏర్పడిన సాంకేతిక ఇబ్బందులు తలెత్తడంతో గురువారం రెండో షిఫ్ట్ నుండి యూరియా ఉత్పత్తిని ఆపివేశారు. ప్లాంట్‌లో గతంలో మరమ్మతులు చేసిన పైపులైనుకు మరోసారి లీకేజీ సమస్య తలెత్తినట్లు తెలియవచ్చింది. ఈ నేపధ్యంలోనే యూరియా ఉత్పత్తిని తాత్కాలికంగా నిలుపుదల చేయడం జరిగినట్లు అధికారవర్గాలు చెబుతున్నాయి. వారం రోజుల్లో పైప్‌లైన్‌కు మరమ్మతులు పూర్తి చేసి తిరిగి యూరియా ఉత్పత్తిని ప్రారంభించాలనే దిశగా అధికారులు చర్యలు చేపట్టారు.


**BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL -II**
1st Floor, Triveni Complex, Abids, At: Hyderabad
**O.A. No. 16 of 2023**
BETWEEN
HDFC Bank Ltd., ...Applicant
AND
Avvaru Designs & Others ...Defendants
**SUMMONS BY WAY OF PAPER PUBLICATION**
To,
1. **Avvaru Designs,** Rep. by its Proprietor H. No. 8-3-315/31, Ground Floor, Maruthi Nagar, Yalareddyguda, Hyderabad, Telangana - 500 016, Mobile No. 9849578975.
2. **Swathi Avvarua,** D/o. Hanumantha Rao, Age: 38 years, Occ: Business, R/o. 98/2RT, S.R. Nagar, Hyderabad, Telangana-500038, Mobile: 92913 96139.
3. **Ravichandra Avvaru,** S/o. Musalaiah Avvaru, Age 44 years, Occ: Business, R/o. 98/2RT, S.R. Nagar, Hyderabad, Telangana-500038, Mobile: 98495 78975.
4. **Adilakshmi Avvaru,** D/o. Venkaeshwarulu Thiruveedula, Age 58 years, Occ: Business, H. No. 23-7-21 1, Avvaru Vari Street, Ramakrishnapuram, Chirala, Andhra Pradesh - 523 155. Mobile No.: 92475 78555.
...Defendant
Please take the summons in the above **O. A. No. 16/2023** filed by the Applicant for Recovery of money of **Rs. 78,06,491.35Ps** against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in **"Sakshi"** Telugu Daily and posted the matter to **07-10-2023.**
In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under;
i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the Original application;
iii) You are restrained from dealing with or disposing of secured assets or such other pending hearing and disposal of the application for attachment of properties.
iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest in created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets of other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are hereby required to show cause on **07.10.2023 at 10.30 a.m** at Debts Recovery Tribunal–II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad – 500001, in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.
Take notice that in case of default the Application will be heard and determined in your absence
Given under my hand and seal of this Tribunal on this the **28th Day of August, 2023.**
(By order of the Court)
**Asst Registrar**
**Debts Recovery Tribunal - II**
**Hyderabad**



**MATRUSRI ENGINEERING COLLEGE**
(An Autonomous Institution)
(Sponsored by Matrusri Education Society, Estd.1980)
(Approved by AICTE & Affiliated to Osmania University)
#16-1-486, Saidabad, Hyderabad - 500 059. Ph: 040-24072764.
**SPOT ADMISSIONS - TSEAMCET-2023**
Few seats are available in **BE I Year.** Candidates may attend for Spot Admissions on **03.09.2023** at college campus at **10.00 AM**. Admissions will be made as per the guidelines of the Convenor, TSEAMCET-2023.
**For details visit our web site: www.matrusri.edu.in.**
**Date: 02.09.2023** **PRINCIPAL**



**ఈశాన్య రైల్వే**
Website www.ner.indianrailways.gov.in Email-cos@ner.railnet.gov.in
టెండర్ ప్రకటన నం: 10 తేది: 31.08.2023
ఇ-ప్రొక్యూర్‌మెంట్ పద్ధతి ద్వారా టెండర్‌లకు ఆహ్వానం
భారత రాష్ట్రపతి తరఫున, ప్రిన్సిపల్ చీఫ్ మెటీరియల్ మేనేజర్, ఈశాన్య రైల్వే, గోరఖ్‌పూర్ 273012 వారు, ఇ-ప్రొక్యూర్‌మెంట్ పద్ధతి ద్వారా క్రింద పేర్కొన్న ఐటమ్‌ల సరఫరాకు టెండర్లు కోరుతున్నారు. ఐటమ్ యొక్క పూర్తి వివరణ మరియు ఇతర నిబంధనలు వెబ్‌సైట్ www.ireps.gov.in పై అందుబాటులో ఉన్నాయి.

| ఐటమ్ నం. | టెండర్ నం. | గడువు నాటికి | స్టోర్స్ యొక్క సంక్షిప్త వివరణ | సేకరణకు రిజర్వ్ చేయబడినది |
|---|---|---|---|---|
| 1 | 33231100 | 30.10.23 | 25KV సింగిల్ పోల్ వాక్యూమ్ సర్క్యూట్ వగైరా | CORE |
| 2 | 33230095 | 23.10.23 | లెడ్ యాసిడ్ బ్యాటరీ కన్‌సిస్టింగ్ వగైరా | ---- |
| 3 | 28230629B | 09.10.23 | పెయింట్ ఎనామిల్ ఇంటీరియర్ వగైరా | ---- |
| 4 | 22232056 | 09.10.23 | యాంటీరోల్ బార్ అసెంబ్లీ వగైరా | MCF.ICF. RCF. |
| 5 | 26235198 | 29.09.23 | ఉత్పత్తి మరియు సరఫరా వగైరా | RDSO |
| 6 | 24231193 | 29.09.23 | ఎర్త్ ఫాల్ట్ రిలే టైప్ DU వగైరా | CLW |
| 7 | 26235211 | 29.09.23 | ఉత్పత్తి చేయడం మరియు సరఫరా వగైరా | RDSO |
| 8 | 26235207 | 29.09.23 | ఉత్పత్తి చేయడం మరియు సరఫరా వగైరా | RDSO |
| 9 | 24231064A | 28.09.23 | యాంగ్యులర్ కాంటాక్ట్ స్ప్రింగ్ వగైరా | ---- |
| 10 | 24231055 | 28.09.23 | నో వోల్ట్ రిలే (Q30) వగైరా | CLW |
| 11 | 26235202 | 28.09.23 | ఎలాస్టిక్ రైల్ క్లిప్ MK-V వగైరా | ---- |
| 12 | 30231022A | 27.09.23 | 9KVA,750V/415V/190V AC వగైరా | RDSO.MCF. ICF. RCF |
| 13 | 26235162A | 27.09.23 | వివిధ స్పేర్ పార్ట్‌లు వగైరా | ---- |
| 14 | 29235014B | 27.09.23 | స్లైడింగ్ బూమ్ వగైరా | ---- |
| 15 | 28231402 | 26.09.23 | ఇన్‌హిబిటర్ కరోజన్ కొరకు 1600HP వగైరా | ---- |
| 16 | 28220723B | 25.09.23 | ఫాగ్ సిగ్నల్ డిటోనేటింగ్ వగైరా | ---- |
| 17 | 22231504 | 25.09.23 | 1600HP కొరకు ఎలిమెంట్ ఫ్యూయల్ ఫిల్టర్ వగైరా | ---- |
| 18 | 22221373A | 25.09.23 | సీటి ట్యాంక్ ఎసెంబ్లీ పూర్తి వగైరా | ICF |
| 19 | 30230487A | 25.09.23 | స్టార్టర్ లెడ్ యాసిడ్ బ్యాటరీ వగైరా | ---- |
| 20 | 22231869 | 25.09.23 | ట్రాక్షన్ మోటార్ సస్పెన్షన్ వగైరా | ---- |
| 21 | 33230098 | 25.09.23 | లో మెయిన్‌టెనెన్స్ స్టేషనరీ వగైరా | ---- |
| 22 | 24231044 | 25.09.23 | స్టెప్ సైజ్ బ్రేక్ షూ వగైరా | ---- |
| 23 | 21230058 | 25.09.23 | మోటార్ స్పిరిట్ పెట్రోల్ వగైరా | ---- |
| 24 | 29235152 | 22.09.23 | కీ లాక్ మినియేచర్ వగైరా | ---- |
| 25 | 26225079B | 22.09.23 | ఉత్పత్తి మరియు సరఫరా వగైరా | ---- |
| 26 | 30231143A | 21.09.23 | బ్రష్ లెస్ ఆల్టరేటర్ వగైరా | ---- |
| 27 | 24231168A | 21.09.23 | మోడిఫైడ్ ట్రాన్స్మిషన్ వగైరా | RDSO |
| 28 | 22231832 | 20.09.23 | కంట్రోల్ గవర్నర్ వగైరా | ---- |
| 29 | 33230088A | 19.09.23 | పోర్టబైన్ 9 టన్ వగైరా | CORE |
| 30 | 22221851 | 19.09.23 | ఎస్కార్ట్స్ కొరకు ఓవర్‌హాలింగ్ కిట్ వగైరా | ---- |
| 31 | 22231835 | 11.09.23 | వెర్టికల్ డ్యాంపర్ 400 కెజి వగైరా | ICF |

CPRO/S-68 ప్రిన్సిపల్ చీఫ్ మెటీరియల్ మేనేజర్,గోరఖ్‌పూర్.
ప్రయాణీకుల ఏ సౌకర్యాలకైనా మొబైల్ నం: 09794845955 పై SMS ఫిర్యాదు చేయండి.
రైలు పై కప్పు పైన మరియు ఫుట్ బోర్డ్స్ పైన ఎన్నడూ ప్రయాణం చేయవద్దు

వార్త

పాలు విరిగితే ఎంత చిలికినా వెన్నరాదు. అలానే, మనసు విరిగిన మిత్రులలో ప్రేమ జనించదు.

-రహీమ్‌ఖాన్

# మాదకద్రవ్యాల ముప్పు!

మాదకద్రవ్యాల వ్యసనం వినాశనానికి దారితీస్తుందని, దాన్ని సమష్టిగా నిర్మూలించాల్సిన అవసరం ఉందని ఎంతోకాలంగా ప్రపంచవ్యాప్తంగా దేశాధినేతలు పదేపదే చెబుతున్నారు. కానీ అంతకు రెట్టింపుస్థాయిలో యేడాదియేడాదికి విస్తరిస్తుండడం ఆందోళన కలిగించే అంశం. ముఖ్యంగా ఈ వ్యసనం పదిహేనేళ్ల నుంచి ఇరవైఐదేళ్లలోపు యువతీ యువకులపై తీవ్ర ప్రభావం చూపుతున్నది. మరోవైపు నేరాల సంఖ్య అదుపులేకుండా పెరిగిపోతున్నది. మాదకద్రవ్యాల మత్తులో వారు ఏంచేస్తున్నారో వారికే తెలియని పరిస్థితిలో చేయరాని, చేయకూడని పనులకు పాల్పడుతూ అవి కప్పిపుచ్చుకోవడానికి, హత్యలు చేయడానికి కూడా వెనుకాడడం లేదు. మహిళలపై నేరాలకు పాల్పడుతున్న నిందితుల్లో అధికశాతం మద్యం మత్తులోనో, లేక ఈ మాదకద్రవ్యాల మత్తులో ఉన్నవారేననే విషయం పోలీసుల దర్యాప్తులో బయటపడింది. 2004లో భారత్‌లో కోటి డెబ్బైలక్షల మందికిపైగా మత్తుమందుల వాడకందార్లు ఉండగా 2015నాటికి అది ఏడు కోట్లకు చేరుకొని ప్రస్తుతం దాదాపు పదిహేను కోట్ల వరకు ఉండవచ్చునని అనధికార అంచనాలను బట్టితెలుస్తున్నది. మత్తుమందుల వాడకంలో పంజాబ్ దేశంలోనే అగ్రస్థానంలో ఉన్నట్లు సర్వేలో బయటపడింది. ఆ రాష్ట్రంలో యేటా దాదాపు పదివేల కోట్ల రూపాయలకుపైగా ఈ మత్తుమందులపై వెచ్చిస్తున్నారు. మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలు కూడా మత్తుమందుల వినియోగంలో రికార్డుస్థాయిలో ఉన్నట్లు సమాచారం. ఇక తెలుగు రాష్ట్రాల్లో పరిస్థితి ఆందోళనకరంగా తయారైంది. నిత్యం ఏదోఒక చోట లక్షలాది విలువ చేసే మత్తుమందులు పట్టుబడుతున్నాయి. కేసులు పెడుతున్నారు. అరెస్టులు చేస్తున్నారు. జైళ్లకు పంపుతున్నారు. అయినా వీటి వినియోగం, వ్యాపారం ఆగడం లేదు. అయితే పట్టుబడుతున్నది పదోవంతు కూడా లేదనే వాదన తోసిపుచ్చలేం. అన్నిటికంటే అత్యంత లాభదాయకం కావడం వల్ల ప్రపంచవ్యాప్తంగా పెద్దపెద్ద నేరముఠాలు మాదకద్రవ్యాల ఉత్పత్తి, రవాణాను వ్యాపారంగా మల్చుకున్నారు. అంతెందుకు ఉగ్రవాద సంస్థలు సైతం మాదకద్రవ్యాల వ్యాపారం ద్వారా ఆదాయాన్ని సమకూర్చుకుంటున్నాయంటే పరిస్థితి ఏస్థాయికి ఎదిగిందో అర్థం చేసుకోవచ్చు. మత్తుముఠాలు సొంతంగా ఒక పెద్ద నెట్‌వర్క్ ఏర్పాటు చేసుకున్నాయి. మారుమూల ప్రాంతాలకు రవాణా చేయగలిగిన రకరకాల మార్గాలను ఏర్పర్చుకున్నాయి. లాటిన్ అమెరికాలో తయారవుతున్న మత్తుమందులు ప్రపంచ నలుమూలలా విస్తరించడంతోపాటు రసాయనికాలు తయారు చేసి యాంఫటమైన్‌టైప్ సిస్టమ్ లెన్స్ ఎక్కడికక్కడ తయారవుతున్నాయి. భారత్‌లో ఈ తరహా మత్తుమందులు పెద్ద మొత్తంలో ఉత్పత్తి అవుతున్నట్లు ఎగుమతి స్థాయికి చేరుకున్నట్లు సమాచారం. అందుబాటులోకి వచ్చినా, వస్తున్న ఆధునిక, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఈ మత్తుమందుల వ్యాపారులు ఉపయోగించుకుంటున్నారు. బ్యాంకులు, ఇతర సంస్థలతో సంబంధం లేకుండా సరాసరి ఒకరి ఖాతా నుంచి మరొకరి ఖాతాకు బదలీ చేయించగలిగే 'క్రిప్టో' కరెన్సీ వాడకం సైతం పెరగడంతో లావాదేవీలకు అదుపు లేకుండాపోయింది. మెక్సికో కేంద్రంగా రకరకాల మార్గాల్లో అన్ని దేశాలకు ప్రవేశిస్తున్నది. యేటా కొకైన్, బ్రౌన్‌షుగర్ లాంటి మాదకద్రవ్యాలు దాదాపు రెండువేల టన్నుల వరకు సరఫరా అవుతున్నట్లు అనధికార అంచనాలను బట్టి తెలుస్తున్నది. లక్షలాది కోట్ల రూపాయల వ్యాపారం జరుగుతున్నది. పట్టుబడిన కేసుల్లో పటిష్టంగా వ్యవహరించకపోవడం వల్లనో, కఠిన శిక్షలు వేయించలేకపోవడంతో చట్టంలో ఉన్న లొసుగులను ఆసరా చేసుకొని బయటపడగలుగుతున్నారు. తాజాగా హైదరాబాద్ నగరంలో బెంగళూరు నుంచి మాదకద్రవ్యాలను తీసుకొచ్చి రేవ్‌పార్టీలను నిర్వహిస్తున్న ఒక ముఠాలోని ముగ్గురు సభ్యులను నార్కోటిక్స్ బ్యూరో, పోలీసులు గురువారం అరెస్టు చేశారు. వారివద్ద నుంచి దాదాపు ముప్పైమూడు లక్షల రూపాయల విలువైన కొకైన్, ఎల్ఎస్‌డి బ్లాట్లు, గంజాయితోపాటు డెబ్బైరెండు వేల నగదు, రెండు కార్లు, ఐదు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకొన్నారు. వీరు పలువురు సినీప్రముఖులకు సరఫరా చేస్తున్నట్లు దర్యాప్తుఅధికారులు అనుమానిస్తున్నారు. చిత్ర పరిశ్రమ డ్రగ్స్ ఆరోపణలు ఎదుర్కోవడం ఇది మొదటి సారికాదు. గతంలో రెండు, మూడుసార్లు పట్టుబడిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఏకంగా అప్పటి కమిషనర్ విలేకరుల సమావేశం పెట్టి డ్రగ్స్ సరఫరా, వినియోగంలో కొందరు ప్రముఖుల పేర్లు ఉన్నాయని దర్యాప్తు జరుగుతుందని ఆధారాలు లభిస్తే ఎంతటి పెద్దలు అయినా వదిలే ప్రసక్తే లేదని ప్రకటించారు. అప్పుడు చాలామంది రాజకీయ నాయకుల పుత్రరత్నాల పేర్లు, సినీప్రముఖుల వారి సన్నిహితుల పేర్లు కూడా ప్రచారంలోకి వచ్చాయి. ఆ తర్వాత ఆ కేసు ఏమైందో, ఎవరిపైన చర్యలు తీసుకున్నారో తెలియదు. మళ్లీ ఒకసారి ఎక్సైజ్ అధికారుల దాడుల్లో అనేక విషయాలు వెలుగుచూశాయి. కొందరు సినిమా ప్రముఖులను పిలిపించి విచారణ చేశారు. కానీ ఆ కేసు కూడా ప్రశ్నార్థకంగానే మారింది. నైజీరియన్లు పట్టుబడుతున్నారు. శిక్షలు అనుభవించి వచ్చి మళ్లీ అదే వ్యాపారంలో కొనసాగుతున్నారు. ఈ రక్కసి సమాజంపై తీవ్ర ప్రభావం చూపుతున్నది. పాఠశాలలకు కూడా విస్తరిస్తుందనే వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఈ దుస్సంస్కృతి జాతి భవిష్యత్‌ను ప్రశ్నార్థకం చేస్తున్నది. ఇంత ప్రమాదకరంగా మారుతున్న మాదకద్రవ్యాల విస్తరణను అడ్డుకొని యువతను కాపాడాల్సిన గురుతర బాధ్యత పాలకులపై ఉంది. మాటలతో కాకుండా ఆచరణలో చూపించాలి.

ఆశ ఉత్తర ధృవం, విధి దక్షిణ ధృవం ఈ రెండింటి మధ్య ఎగిరిపడే ప్రహసనమే మానవుడు.



బాలగంగాధర తిలక్

గతాన్ని సమీక్షించుకొనని వాడు, వర్తమానాన్ని ఆలోచించనివాడు, భవిష్యత్తుపై ఆశ లేనివాడు మనిషిగా మనలేడు.



షెల్లీ

## ప్రజావాక్కు

### మితిమీరిన మందుబాబుల ఆగడాలు

మద్యపానంతో ప్రభుత్వానికి ఆదాయం ప్రతి సంవత్సరం ఊహించిన దాని కంటే ఎక్కువ రావడం, మద్యం విచ్చలవిడిగా లభించడంతో మందుబాబులు తనివితీరా తాగడం వల్ల వారి ఆగడాలు సమాజంలో పెరిగిపోతున్నాయి. ప్రతిరోజూ ముఖ్యంగా సెలవురోజుల్లో, మద్యందుకాణాలు, పక్కనే తాగేందుకుఉత్సాహం చూపడంతో కిటకిటలాడుతాయి. అంతేకాకుండా రోడ్డుపక్కన, పార్కుల్లో, విశాల ప్రదేశాల్లో, నిర్మాణదశలో ఉన్న పెద్ద భవనాల్లో యువకులు మద్యంసీసాలతో మధ్యరాత్రి వరకు గడుపుతారు. ఫిర్యాదు చేస్తే ఆ రాత్రివరకు పోలీసులు వారిని వారిస్తారు. తరువాతి చర్యలుఉండవు. కుటుంబ సభ్యులు ఈ మందుబాబులను ఎందుకు వారించరో అర్థం కాదు. ఏదో అప్పుడప్పుడు కుటుంబ సభ్యులతో ఇంట్లో తీసుకుంటే ఎవరికి అభ్యంతరం లేదు. కానీ రోడ్డుపక్కన పార్కుల్లో మొదలగు ప్రదేశాల్లో మందు కొట్టిదారినపోయే వారినిమందు మత్తులో ఇబ్బందిపెట్టడం చూస్తున్నాం. పోలీసులు కఠినచర్యలు తీసుకుంటే మద్యం అమ్ముడుపోక ప్రభుత్వానికి ఆదాయం తగ్గుతుందనే ఆలోచన వారి కున్నట్లుంది.

-డాక్టర్ జయప్రకాశ్‌రెడ్డి, రామగిరి వీధి, నల్గొండజిల్లా

### లెక్చరర్స్ నియామకంలో అక్రమాలు

తెలంగాణ రాష్ట్రంలోని మోడల్ స్కూళ్లలో ఇంటర్మీడియేట్ స్థాయిలో వివిధసబ్జెక్టులు బోధించడానికిగాను ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగింది. అందుకోసం నిరుద్యోగులైన డాక్టరేట్ పట్టా పొందిన వారు దరఖాస్తులు చేసుకుని ఇంటర్వ్యూలకు హాజరు అయినా కూడా సంబంధిత ప్రిన్సిపల్‌లు క్లాసులలో డెమోలు నిర్వహించి నిబంధనలకు విరుద్ధంగా డెమోలకు హాజరు కాని వారిని, విద్యార్హతలు లేని వారిని నియమించడం జరిగింది. అట్టి ప్రిన్సిపాల్‌లపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలి. విధుల నుండి తొలగించాలి. నిరుద్యోగ డాక్టరేట్ పట్టభద్రులకు న్యాయం చేయాలి.

-రాపాక రవీందర్, జనగాం

### విద్య, వైద్యం ఉచితంగా అందించాలి

పిల్లలు చదువుకునేందుకు విద్యను, రోగాలబారిన పడితే ప్రజలకుఅన్నీప్రభుత్వ, కార్పొరేట్ వైద్యశాలలో ఉచితంగా వైద్యాన్ని అందించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలి. ఉచిత పథకాలకన్నా పెరిగిన ధరలను నియంత్రించాలి. శుద్ధిచేసిన తాగునీటిని ప్రజలందరికీ ఉచితంగా అందచేయాలి. నివాసాల వద్ద అన్ని మౌలిక వసతులను ఏర్పాటు చేసేలా ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలి.

-సంబాయపాలెం వెంకటేశ్వర్లు, నెల్లూరుజిల్లా

### బకాయిలు విడుదల చేయాలి

తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులందరికీ ప్రభుత్వం ప్రతి యేటా స్కాలర్‌షిప్ ఫీజు రీయింబర్స్‌మెంట్‌నూ అందచేస్తుంది. కానీ గత రెండు సంవత్సరాల నుంచి వీటి బకాయిలను విడుదల చేయలేదు. ఈ కారణంగా కళాశాలల్లో చదువు పూర్తి చేసుకుని, మళ్లీ పీజీ లాంటి ఉన్నతవిద్యను అభ్యసించాలనుకుంటున్న విద్యార్థులకు, ఉద్యోగం కోసం ప్రయత్నం చేస్తోన్న వారికి నిరాశ ఎదురవుతోంది. వారు చదివిన కళాశాలల్లో ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించకపోవడంతో యాజమాన్యం వారు విద్యార్థుల సర్టిఫికెట్స్‌లను వారిదగ్గరే పెట్టుకొని ప్రభుత్వం నుంచి రావాల్సినబకాయిలను వచ్చాకే అందచేస్తామని చెప్పడంతో విద్యార్థులు తీవ్రమైన ఆందోళనకు గురవుతున్నారు. ప్రభుత్వం దృష్టికి ఈ సమస్యలను తీసుకువచ్చినా ఫలితం లేకుండాపోయింది. ఈ విషయంపై ఎటువంటి స్పందన లేదు.

-లింగనబోయిన మహేష్, జనగామ జిల్లా

### తగ్గిన వంటగ్యాస్ ధరలు

ఎట్టకేలకు ఎన్నికల ముందు కేంద్ర మంత్రి వర్గం కీలక నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా చాలాకాలంగా వంటగ్యాస్ ధరలతో విసిగి వేసారిపోయిన తర్వాత కేంద్ర ప్రభుత్వం ఎలాగోలా మేల్కొని ఒక మెట్టు దిగివచ్చి మరీ వంట గ్యాస్ ధరను 200 రూపాయలు తగ్గిస్తున్నట్లు ప్రకటించడం ఎంతైనా హర్షణీయం. దీంతో ఢిల్లీలో 14.2కిలోల సిలిండర్ ధర రూ.1,103ఉండగా ఇప్పుడు రూ.900లకు లభించనుంది. అయితే రాబోయే ఎన్నికల్లో ప్రజల వద్ద నుంచి బాగా మార్కులు కొట్టేయాలనే ఏకైక అజెండాతో కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది అని సర్వత్రా విమర్శలు వస్తున్న నేపథ్యంలో కేంద్రం మాత్రం ఈ విమర్శల్ని కొట్టిపారేసింది. కేవలం ఓనం, రాఖీపౌర్ణమి సందర్భంగా మహిళలకు మోడీ సర్కార్ ఇస్తున్న కానుక.

-బి.మధుసూదనరెడ్డి, బేతంచెర్ల, నంద్యాలజిల్లా

### ఎవరికి ఏది భయం!

తెలంగాణ శాసనసభఎన్నికలలో కెసిఆర్ ఓటమి ఖాయమైపోయిందని ఆయన అధికారంపోవడం ఖాయమేనని మరో మూడు నెలల తర్వాత తన ఫాంహౌస్‌లో రెస్ట్ తీసుకుంటూ శేషజీవితాన్ని గడపడం కూడా ఖాయమేనని కాంగ్రెస్, బిజెపి నాయకులు అంటున్నారు. అలా అనడానికి వాళ్లెవరు? గత ఎన్నికల్లోనూ అచ్చం ఇలానే అన్నారు. చివరకు ఏమయింది? వారికే ఓటమి ఖాయమయింది. ఈ దఫా కూడా అలానే జరుగుతుందేమో ఎవరికి తెలుసు?

-ఎం. శ్రీనివాస్, హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ప్రజాచైతన్యమే అసలైన పరిష్కారం

*సినిమా యాక్టర్లు రాజకీయాల్లోకి రాకూడదని, రారాదని చెప్పడం లేదు. స్వతంత్ర భారతావనిలో భారత పౌరులు ఎవరైనా రాజకీయ రంగంలోకి ప్రవేశించవచ్చు. అందులోనూ కళామతల్లికి వారు చేస్తున్న సేవలను ప్రజలకు వారు అందిస్తున్న వినోద, విజ్ఞానాలను విస్మరించలేం. ఇందులో మరో అభిప్రాయానికి తావులేదు. కానీ తాము చేస్తున్న కళాసేవను ఆరాధించే తమ అనుచరుల అభిమానాన్ని ఓట్లుగా మలిచి ఫలానా పార్టీకి ఓటు వేయమని చెప్పడం ఎంతోవరకు సమంజసమో వారే విజ్ఞతతో ఆలోచించాలి.*

దామెర్ల సాయిబాబ

పాలకులు వ్యాపారులైతే ప్రజలు బికారులవుతారనే చాణక్య నీతిని విస్మరించలేం. ప్రజా సంక్షేమంపై తీవ్ర దుష్ప్రభావాలు చూపుతాయని ఆనాడే చాణక్యుడు హెచ్చరించాడు. అప్పట్లోనే రాజులు కూడా వ్యాపార రంగంలో ప్రవేశిస్తే ప్రజలకు మేలు జరుగుతుందనే ప్రతిపాదనను చాణక్యుడు పూర్తిగా వ్యతిరేకిస్తూ అదే జరిగితే అందులో జరిగే అక్రమాలకు, అవకతవకలకు ఎవరు అడ్డు పడుతారు? ఎవరు నియంత్రిస్తారు? అంటూ అదే జరిగితే ప్రజలు బికారులవుతారని చాణక్యుడు ఆనాడే తీవ్రంగా వ్యతిరేకించాడు. అది అప్పటికీ, ఇప్పటికీ అక్షర సత్యం. రాజులు పోయారు, రాజరికాలు అంతరించాయి. ప్రజాస్వామ్యంలో ప్రజాప్రతినిధులే ప్రభువులయ్యారు. ప్రజా రక్షణతోపాటు సదుపాయాలు, సంక్షేమ కార్యక్రమాలెన్నో ప్రవేశపెట్టి ప్రజా అవసరాలను తీర్చేందుకు, పర్యవేక్షించేందుకు నిబంధనలు, చట్టాలు చేసుకున్నాం. స్వాతంత్య్రం వచ్చిన తరువాత చాలాకాలం పాటు రాజకీయ నేతలు వ్యాపారాల్లో భాగస్వాములయ్యేవారు కాదు. కాంట్రాక్టులు, ముఖ్యంగా మద్యం వంటి వ్యాపారాలకు దూరంగా ఉండేవారు. వ్యాపారాల్లో కల్తీ, అవినీతి, అవకతవకలు జరిగితే అవి చుట్టుముట్టి తమ రాజకీయ జీవితానికి పరిసమాప్తం పలుకుతాయని భయం ఉండేది. అంతేకాదు, చట్టపరంగా కూడా రాజ్యాంగంలో కొన్ని నిబంధనలు విధించారు మన రాజ్యాంగ నిర్మాతలు. కానీ పరిస్థితులు మారిపోయాయి. అధికారంలో వున్న ఒక మంత్రో, మరొక నేతనో తన పేరుతోనే, తమ కుటుంబ సభ్యుల పేరుతోనో వ్యాపారం ప్రారంభిస్తే అందులో ఏమైనా అక్రమాలు, అవకతవకలు జరిగితే అధికారులు చర్యలు తీసుకునే సాహసం చేస్తారా? చర్యలు తీసుకొని ఆ ప్రాంతంలో ఉద్యోగ బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహించగలరా? తెలుగు రాష్ట్రాల్లో కానీ, దేశంలో కానీ పెరుగుతున్న అవినీతికి ప్రధాన కారణాల్లో ఇది కూడా ఒకటి. ఏ కుంభకోణాన్ని అయినా తీసుకోండి. పరోక్షంగానో, ప్రత్యక్షంగానో ఏదోఒక రాజకీయ నాయకుడికి సంబంధం ఉంటుంది. అందులో కొన్ని మాత్రమే బయటికి వస్తున్నాయి. వెలుగు చూసిన కుంభకోణాల్లో కోట్లాది రూపాయలు ప్రజాధనం కొల్లగొట్టినట్లు బయట పడినా, కేసులు పెట్టినా ఆ డబ్బును తిరిగి రాబట్టుకోలేకపోతున్నారు. వేలాది కోట్ల రూపాయలు దగా చేసిన పెద్దలందరూ హాయిగా జీవించగలుగుతున్నారు. ప్రజారోగ్యంపై దాడి చేస్తున్న కల్తీభూతం గురించి అందరికీ తెలిసిందే. పెట్రోలునే తీసుకుందాం. ఎంత పెద్ద ఎత్తున కల్తీ జరుగుతున్నదో జగమెరిగిన సత్యం. పెట్రోలులో కల్తీ వల్ల వినియోగదారుడికి జరుగుతున్న నష్టం గురించి అటుంచితే కాలుష్యం ఎంతగా వెదజల్లుతున్నదో ఎన్ని కోట్లమంది ప్రజల ఆరోగ్యాన్ని బలి తీసుకుంటున్నదో అంచనాలకు అందవని వైద్య నిపుణులే అంగీకరిస్తున్నారు. ఆ పెట్రోలు బంకులు ఎవరివి? ఎవరి పేరుమీద నడుస్తున్నాయి? వెనుక వున్న పెద్దలెవరు? ఆయా ప్రాంతాల ప్రజలకు తెలియని విషయాలేమీ కాదు, బహిరంగ రహస్యమే. ఇక కాంట్రాక్టులు. కోట్లాది రూపాయల వ్యయంతో చేపడుతున్న పథకాల పనుల్లో కాంట్రాక్టరు ఎవరు? ఏ రాజకీయ నాయకుడికి ఏయే కాంట్రాక్టులు వున్నాయో తెలియని విషయాలేమీ కాదు. లాభసాటి వ్యాపారం ఏదైనా, ఎక్కడ ఉన్నా అక్కడ కొందరు రాజకీయ నాయకులు వాలిపోతున్నారు. లాభసాటిగా ఉన్న గోదాముల కేటాయింపులు చూడండి. మద్యం విషయం పరిశీలిస్తే వెనుక ఎవరున్నారో, ఎన్ని వేల కోట్ల రూపాయలు చాటుమాటుగా మారుతున్నాయో తెలియని విషయాలేమీ కాదు. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో జరిగిన భాగోతంలో విస్తుపోయే విషయాలు వెలుగు చూసాయి. కోట్లాది రూపాయలు చేతులు మారినట్లు ఆరోపణలు రావడమే కాదు, కేసులు కూడా నమోదు చేశారు. మద్యంలో దేశ వ్యాప్తంగా కూడా కల్తీ విపరీతంగా పెరిగిపోతున్నది. ముఖ్యంగా చీప్‌లిక్కర్ ప్రజారోగ్యాన్ని కబళిస్తున్నది. దేశవ్యాప్తంగా కోట్లాది మంది అనారోగ్యానికి గురై మంచానికే పరిమితమై కుంగికృశించి అసువులు బాస్తున్నారు. ఇక అన్నింటికంటె ముఖ్యంగా ఈ ప్రభావం విద్యా రంగంపై పడుతుండడం ఆందోళనకరం. ఇప్పటికిప్పుడు మొదలైందని చెప్పలేం. ఏనాడో మొదలైనా ఇప్పుడు అదుపు తప్పిపోతున్నది. వారి వ్యాపారాల కోసం కొందరు నేతలు అధికారం ఎక్కడ వుంటే అక్కడ వాలిపోతారు. సిద్ధాంతాలు, నియమ నిబంధనలు, నైతిక విలువలు గాలికి వదిలి రాత్రికి రాత్రే కప్పదాట్లకు పాల్పడుతున్నారు. వారికి కావలసింది వారి వ్యాపారాల అభివృద్ధి,

ఒక్క మాట

ఆస్తుల పరిరక్షణే ఏకైక ధ్యేయం. అందుకు అనుగుణంగానే అడుగులు వేస్తారు. పేర్లు రాసి వారిని ఇబ్బందిపెట్టడం ఎందుకు కానీ పార్టీ అధికారం కోల్పోగానే క్షణం ఆలోచించకుండా అధికారంలో ఉన్న పార్టీలోకి దూకే పెద్దలను చూస్తూనే ఉన్నాం. ఇలాంటి ఫిరాయింపు దారులను నియోరిచ్ కుబేరులను, వ్యాపారులను పార్టీలు కూడా రెడ్ కార్పెట్ పరిచి ఆహ్వానించి అందలం ఎక్కిస్తున్నాయి. ఈ పార్టీ ఆ పార్టీ అనికాదు దాదాపు అన్ని పార్టీలది అదే పరిస్థితి. వారే కాదు, వారి కుటుంబ సభ్యులను కూడా తమ వారసులుగా రాజకీయ అరంగేట్రం చేయిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో ఆ పార్టీలోనే ఉండి ఏళ్లతరబడి జెండా మోస్తున్న సామాన్య కార్యకర్తల పరిస్థితి అగమ్యగోచరంగా మారుతున్నది. కూడూ, గుడ్డ అడక్కపోతే బిడ్డను సాకినట్లు సాకుతామని అన్నట్లుగా ఉంది కార్యకర్తల పట్ల కొన్ని రాజకీయ పార్టీల నేతల వైఖరి. శిక్షణా తరగతులంటారు, రాస్తారోకోలంటారు, చలో కార్యక్రమాలు అంటారు, సమావేశాలకు సభలకు జనాన్ని తరలించాలంటారు ఇలా ఒకటేమిటి? ఎప్పుడూ ఏదో కార్యక్రమంతో నిర్విరామంగా కార్యకర్తలతో పని చేయించుకుంటుంటారు. తీరా ఎన్నికలో, లేక ఏదైనా పదవులకు ఎంపిక కావలసిన సమయంలో ఈ ఫిరాయింపుదారులు, నియోరిచ్ కుబేరులు ప్రత్యక్షమై తన్నుకుపోతున్నారు. పైకి ఏమనలేకపోయినా జీతభత్యం లేని ఈ సేవలు ఇంకెన్నాళ్లు? అనేవారి సంఖ్య పెరిగిపోతున్నది. అందుకే కొన్ని పార్టీల్లో దిగువ స్థాయి కార్యకర్తలు తగ్గిపోతున్నారు. అయితే ఏనాటికైనా తమ సేవలను గుర్తించకపోతారా? ఏదో ఓ పదవి రాకుండా పోతుందా? అనే ఆశతో కొందరు ఈ రాజకీయ యజ్ఞంలో పోరాటం చేస్తూ ఇల్లూ, ఒళ్లూ గుల్ల చేసుకుంటున్నారు. దీనికి తోడు సినిమా గ్లామర్ కూడా తోడవుతున్నది. గతంలో లేదని కాదు, రానురాను పెరిగిపోతుండడంలో కొందరు నాయకులు సైతం అయోమయంలో పడుతున్నారు. పొరుగున వున్న తమిళనాడులో చూస్తున్నాం. తమిళనాడు రాజకీయాలన్నీ సినిమారంగం చుట్టే తిరుగుతున్నాయి. ప్రస్తుతం దేశవ్యాప్తంగా కూడా విస్తరిస్తున్నాయి. కేంద్ర పెద్దలు కూడా వారిని ఎలా ఆకట్టుకోవాలనే ప్రయత్నంలో మునిగితేలుతున్నారు. ఇక తెలుగు రాష్ట్రాలకు సంబంధించి తెలుగుదేశం పార్టీని స్థాపించి ఆనాడు అధికారంలో వున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో వున్న వ్యతిరేకతతో తన సినీ గ్లామర్‌ను కలగలిపి ప్రజాభిమానం సంపాదించి అధికారాన్ని దక్కించుకున్నారు ఎన్టీ రామారావు. అంతకుముందుగానీ, ఆ తరువాతగానీ ఎంతోమంది సినిమా రంగానికి సంబంధించినవారు రాజకీయాలకు వచ్చినా తమ తమ పరిధుల్లో వ్యవహరించేవారు. ఒంగోలు పార్లమెంటు స్థానానికి సినీ నటుడు కొంగర జగ్గయ్య 1967లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందారు. అయితే జగ్గయ్య సినీ గ్లామర్‌ను ఉపయోగించుకుని రాజకీయాల్లోకి రాలేదు. సాహిత్యాన్ని ఒక తపస్సుగా ఆరాధించి రవీంద్రనాథ్ ఠాగూర్ 'గీతాంజలి'ని ఆయన పద్య రూపంలో రచించారు. సాహితీ రంగంలో ఆయన ప్రావీణ్యతను, విజ్ఞానాన్ని గుర్తించిన ఆనాటి కాంగ్రెస్ నేత కొత్త రఘురామయ్య అప్పటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూకు పరిచయం చేయడంతో ఆయన జోక్యం చేసుకుని టికెట్టు కేటాయించారు. జగ్గయ్య రాజకీయ రంగ ప్రవేశం ఆనాడు ఎలాంటి హంగామాలు జరగలేదు. అలాగే పదవీకాలం అనంతరం నిశ్శబ్దంగా రాజకీయాల నుంచి నిష్క్రమించారు. తన వారసులుగా తన కుటుంబ సభ్యులెవరినీ ఆ ప్రాంత ప్రజల నెత్తిపై పెట్టేందుకు ప్రయత్నించలేదు. తన ఎన్నికల ప్రచారం కోసం ఏ సినిమా యాక్టర్‌నూ రమ్మని కోరలేదు. ఇప్పుడు ఆ పరిస్థితులు లేవు. అగ్రనటుల సంగతి అటుంచి ప్రజల్లో కొద్దో గొప్పో పేరున్న చిన్నాచితక నటులను కూడా ప్రజలను ఆకర్షించడంలో ఎలా ఉపయోగించుకోవాలనే ఆరాటంలో రాజకీయ పార్టీలు పోటీ పడుతుండడం దురదృష్టకరం. సినిమా యాక్టర్లు రాజకీయాల్లోకి రాకూడదని, రారాదని చెప్పడం లేదు. స్వతంత్ర భారతావనిలో భారత పౌరులు ఎవరైనా రాజకీయ రంగంలోకి ప్రవేశించవచ్చు. అందులోనూ కళామతల్లికి వారు చేస్తున్న సేవలను ప్రజలకు వారు అందిస్తున్న వినోద, విజ్ఞానాలను విస్మరించలేం. ఇందులో మరో అభిప్రాయానికి తావులేదు. కానీ తాము చేస్తున్న కళాసేవను ఆరాధించే తమ అనుచరుల అభిమానాన్ని ఓట్లుగా మలిచి ఫలానా పార్టీకి ఓటు వేయమని చెప్పడం ఎంతోవరకు సమంజసమో వారే విజ్ఞతతో ఆలోచించాలి. మొత్తంమీద రాజకీయ రంగం రానురాను కలుషితమైపోతున్నది. గత పదేళ్లుగా రాజకీయ పరిస్థితులను పరిశీలిస్తే కప్పదాట్లు ఎందుకు ఎక్కువవుతున్నాయో మనసు పెట్టి ఆలోచిస్తే అందరికీ అర్థమవుతుంది. ప్రజల్లో చైతన్యం వస్తే తప్ప ఈ పరిస్థితుల్లో మార్పు వచ్చే అవకాశాలు లేవు. ●

# ఇంటర్నెట్ కాదు క్రీడా నెట్‌లను విస్తరింప చేయాలి

తిరుమలశెట్టి సాంబశివరావు

మన ప్రభుత్వాలు అభివృద్ధి పేరుతో ప్రైవేట్ టెలికాం సంస్థలకు పలు రాయితీలు ఇస్తుంటే ఆ సంస్థ సంఖ్య ఇబ్బడిముబ్బడిగా పెరగటమే కాక వాటి మధ్యపోటీ కూడా ఎక్కువై, మొబైల్ ఛార్జీలు విపరీతంగా తగ్గాయి. చివరికి ఒక సంస్థ కూడా నెలకు కేవలం 153 రూపాయల పథకం ప్రవేశపెట్టి మొబైల్ ఫోన్లోరోజుకి ఎంత సమయమైనా మాట్లాడే అవకాశమే గాక రోజుకి ఒక జిబి నెట్, 100 ఉచిత మెసేజ్‌ల సదుపాయం అందిస్తుంది. ఈ అపరిమిత కాల్స్ పథకాల ప్రలోభాలతో అధిక సెల్‌ఫోన్ సంభాషణలు ఆరోగ్యానికి హానికరం అనీ తెలిసి కూడా కొందరు, తెలియక మరి కొందరు గంటల కొద్దీ, అవసరాన్ని మించి మాట్లాడుతూ తమ సమయాన్నేగాక అవతలివారి విలువైన సమయాలను కూడా వృథా చేస్తున్నారు. స్మార్ట్‌ఫోన్లు, ఇంటర్నెట్‌లు చౌకగా అందరికీ అందుబాటులోకి వచ్చి కొంత ప్రయోజనం ఉన్నా వాటిలో ప్రసారమయ్యే విశృంఖల, అశ్లీల వీడియోలతో పిల్లలు, పెద్దలు కూడా పెడదారి పడుతున్నారు. సెల్‌ఫోన్‌కు యువత బానిసలుగా మారి క్రీడలకు దూరమై అనారోగ్యాల పాలైపోతున్నారు. ఫేస్‌బుక్, ట్విట్టర్ల వంటి వాటివల్ల ఛాటింగ్‌లు, చీటింగ్‌లు యూట్యూబ్‌ల్లో అనవసర వ్యక్తిగత విషయాలు ఉన్నవీ, లేనివీ ప్రచారం చేయడం ఎక్కువైంది. మొబైల్ డేటా అతి చౌకగా ప్రజలకి అందించే అతికొద్ది దేశాల్లో మనదేశ కూడా ఉన్నదట. ఒకనాడు నిమిషానికి పది రూపాయలకుపైగా ఉన్న సెల్‌ఫోన్ ఛార్జీలు నేడు కొద్ది పైసలకే తగ్గించారు. ఇది బియ్యం, గోధుమలు, పప్పుదినుసులు, గ్యాస్ వంటి చౌకగా అందించాల్సిన నిత్యావసర సరుకు కాదు. ఈ చౌకమొబైల్ పథకాల వలన కొన్ని టెలికాం సంస్థలు నష్టాల పాలై ప్రభుత్వానికి చెల్లించాల్సిన వేల కోట్ల రూపాయలు బకాయిపడుతున్నాయి. కనుక సెల్‌ఫోన్ల అతి వినియోగం, దుర్వినియోగం నియంత్రణకు అన్ని పథకాలకు పరిమిత కాల్స్ పెట్టి ఆ తర్వాత నిమిషానికి కనీసం ఇరవై పైసలైనా వసూలు చేస్తే టెలికాం సంస్థలకు కూడా నష్టాలు తగ్గి, ప్రభుత్వ ఆదాయం పెరుగుతుంది. ఇక క్రీడా నెట్ విషయానికి వస్తే యువత తీరిక వేళల్లో క్రీడా మైదానాలు, క్రీడా సౌకర్యాలు లేక మత్తుమందులా స్మార్ట్‌ఫోన్లకి బానిసలవుతున్నారు. జనాభాపరంగా ప్రపంచంలోనే అగ్రస్థానానికి చేరిన మనదేశం క్రీడారంగంలో చైనా, జపాన్ వంటి పొరుగుదేశాల కంటే కూడా చాలా వెనుకబడి ఉంది. గతంలో హైస్కూల్, కాలేజీల్లో విశాలమైన క్రీడా మైదానాలు ఉండేవి. పాతతరం వారు నిత్యం ఆటలాడుకోవటం, విద్యాలయాలకు నడిచివెళ్లడం జరిగేది. అందుకే షుగర్, బిపి వంటి జబ్బులకు దూరంగా ఉన్నారు. నేటి చదువులేమోబండెడు సిలబస్, అపార్ట్‌మెంట్లు, ఇరుకు సందుల్లో విద్యాలయాలు, పట్టణాల్లో ఎక్కడో ఒక స్టేడియం, అందరికీ అందుబాటులోఉండదు. నేడు మన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు దేశ ఆర్థికాభివృద్ధి, జిఎస్టీ వంటి పన్నులవల్ల ఆదాయం విపరీతంగా పెరిగిపోతోంది. కనుక ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూములు, కబ్జాలకు గురైన ప్రభుత్వ భూములను గుర్తించి అక్కడ క్రీడా మైదానాలను ఏర్పాటు చేస్తే యువత తీరిక వేళల్లో ఆటలాడుకునే సౌకర్యం కలగటమేకాక ప్రభుత్వ భూములు కబ్జాలకు గురికాకుండా ఉంటాయి. కండగలవాడే మనిషోయ్ అని మన గురజాడ వారు చెప్పినట్లు యువత ఆరోగ్యవంతంగా తయారై క్రీడా రంగంలో కూడా వృద్ధి చెందితే అగ్రరాజ్యాలతో పోటీపడుతుంది. ●

# నాణ్యమైన విద్య అందరికి అందించలేమా?

జి.వెంకటేశ్వరరావు

వేద కాలంలో రాచరిక పాలనలో కొందరికే పరిమితమైన విద్య ప్రజాస్వామ్యం సార్వత్రీకరించి అందరికీ విద్యఅనేది ఆధునిక ప్రజాస్వామ్య దేశాల లక్షణమైంది. ప్రపంచాన్ని మార్చడానికి అత్యంత శక్తివంతమైన ఆయుధం విద్య అని హక్కుల సూర్యుడు నెల్సన్ మండేలా అంటారు. తమ పౌరులందరికీ విద్యను అందించడం ద్వారా నాణ్యమైన జీవితం గడిపేలా చేయడం రాజ్యం బాధ్యత అని ప్రముఖ గ్రీకుతత్వవేత్త ప్లేటో ప్రవచించారు. భారతదేశం 75 సంవత్సరాల అమృత ఉత్సవాలు జరుపుకుంటున్న తరుణంలో కూడా వందశాతం అక్షరాస్యతను సాధించడానికి ఆమడదూరంలో ఆగిపోయింది. ఆరు నుండి 14 సంవత్సరాలలోపు గల అందరికీ ఉచిత సార్వత్రిక విద్యను రాజ్యాంగం అమల్లోకి వచ్చిన పది సంవత్సరాలలోపు అందించాలని రాజ్యాంగ నిర్మాతలు ఆశించి ఆర్టికల్ 45ద్వారా ఆదేశ సూత్రాలలో పొందుపరిచారు. యూనివర్సల్ డిక్లరేషన్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ 1959 నవంబరు 20న ఆర్టికల్ 29 ద్వారా ఆరు నుండి 14 సంవత్సరాలలోపు అందరికీ విద్య హక్కుగా అందించాలని సూచించింది. భారతదేశంలో అర్థశతాబ్దంపాటు అనేక మంది విద్యావేత్తలు, సామాజికవేత్తలు కృషి ఫలితంగా 2002లో 86వ రాజ్యాంగ సవరణ ద్వారా 21ఏ ఆర్టికల్ చేర్చడంతో విద్యాహక్కును ఈ దేశ పౌరులు పొందగలిగారు. కానీ నేటికీ ఆరు నుండి 14 సంవత్సరాలోపు పిల్లలు 13మిలియన్ల మంది బడిముఖం చూడని వారు ఉన్నారనే వాస్తవం దేశం రాజ్యాంగ లక్ష్యాలను సాధించడంలో తడబాటును తెలియచేస్తుంది. విద్యాహక్కు చట్టం చేసి 13 సంవత్సరాలు గడిచినప్పటికీ విద్యాహక్కును పొందలేని అభాగ్యులు దేశంలో నేటికీ ఉన్నారు. వీరిలో కూడా ఎస్సీ, ఎస్టీలు ఆ తర్వాత బిసిలు అధికశాతంగా ఉండడం శోచనీయం. బడిలో చేరిన పిల్లలు కూడా పదవ తరగతిలోపే 12.6శాతం మంది, ఎనిమిదో తరగతిలోపు మూడు శాతం మంది, ఐదో తరగతి లోపు రెండు శాతం మంది యుడిఐఎస్ఇ 2021-22 ప్రకారం పాఠశాల వదిలి బాల కార్మికులుగా మారుతున్నారు. మన రాష్ట్రంలో ఇది మరింత ఎక్కువగా పదో తరగతిలోపు 16.7 శాతం మంది బడి మానేస్తున్నారు. పాఠశాలలో చేరిన పిల్లలకు కూడా నాణ్యమైన విద్య అనేది ఎండమావిగానే మారింది అని ఎఎస్ఇఆర్ రిపోర్టు 2022 ద్వారా స్పష్టం అవుతుంది. రెండవ తరగతి పాఠ్యపుస్తకాన్ని చదవగలిగిన మూడవ తరగతి పిల్లలు 20.5 శాతం, ఐదవ తరగతి పిల్లలు 43.8 శాతం మంది మాత్రమే ఉన్నారు. 69.6శాతం మంది ఎనిమిదవ తరగతి పిల్లలు మాత్రమే చాలా సాధారణమైన టెక్స్ట్‌ని చదవగలుగుతున్నారు. మూడో తరగతిపిల్లల్లో తీసివేతలు చేయగలిగిన వారు 25.9శాతం ఐదోవ తరగతి పిల్లల్లో భాగాహారం చేయగలిగిన వారు 25.6 శాతం, ఎనిమిదో తరగతి పిల్లల్లో భాగాహారం చేయగలిగినవారు 44.7 శాతం మాత్రమే ఉన్నారు అని ఎఎస్ఇఆర్ రిపోర్టు తెలియచేస్తుంది.



ఈ రిపోర్టులోనే అంకెలు నాణ్యమైన విద్య అందించడంలో ప్రభుత్వాల బాధ్యతను స్పష్టంగా తెలియచేస్తుంది. ఉపాధ్యాయుల కొరత, అదేవిధంగా 65.5శాతం పాఠశాలలో రెండు లేదా అంత కంటే ఎక్కువ తరగతులు ఒకే తరగతి గదిలో బోధించడం అనేది విద్య నాణ్యతలో లోపాలకి కారణాలు. ప్రపంచంలోనే అత్యధికంగా పేదలు 228.9 మిలియన్లమంది ఉన్న దేశం భారతదేశం ఆక్స్‌ఫామ్ నివేదిక 2022 తెలియచేస్తుంది. ఈ కేంద్ర ప్రభుత్వకాలంలో సంపద పంపిణీలో తీవ్ర అసమానతలు విద్యాభివృద్ధికి తీవ్ర ఆటంకంగా ఉన్నాయి. నివేదిక ప్రకారం దిగువ నుంచి 50శాతం ప్రజల వద్ద దేశ సంపదలోమూడుశాతం ఉంటే, మొదటి 30శాతం మంది వద్ద సంపదలో 90శాతం పోగుబడి ఉంది. అంతేకాక మొదటి పదిశాతం మందివద్ద 80శాతం సంపద పోగుపడిందంటే అసమానతలు ఎంత తీవ్రస్థాయిలో ఉన్నాయో అర్థం అవుతుంది. మొదటి ఒక శాతంమంది వద్ద 45.6 శాతం దేశసంపద కేంద్రీకృతమైంది. పిల్లలందరినీ పాఠశాలలో చేర్చడానికి అవసరమైన 1.4 లక్షల కోట్ల నిధిని మొదటి వంద మంది బిలియనీర్లపై 2.5 శాతం టాక్స్ వసూలు చేయడం లేదా మొదటి పది మంది బిలియనీర్ల వద్ద ఐదుశాతం చొప్పున పన్నువిధించడం ద్వారా రాబట్టవచ్చు. కానీ కేంద్ర ప్రభుత్వ పన్నుల విధానం, అసమానతలు మరింత పెంచేవిధంగా ఉన్నాయి. కొఠారి కమిషన్ సార్వత్రిక విద్యను సాధించడం కోసం జిడిపిలో ఆరుశాతం నిధులు కేటాయించాలని సూచించింది. కానీ ఇప్పటివరకు జిడిపిలో మూడుశాతానికి మించి నిధులను కేటాయించకపోవడం పాలకులకు రాజ్యాంగ లక్ష్యాల సాధనలో చిత్తశుద్ధిని తెలియచేస్తుంది. బడ్జెట్లో అత్యధిక నిధులను కేటాయిస్తున్న కేరళ ప్రభుత్వం దేశంలోనే సార్వత్రిక ప్రాథమిక విద్యను సాధించిన మొదటి రాష్ట్రంగా ప్రకటించింది. 1990 నూతన ఆర్థిక సంస్కరణలు ప్రారంభమైన తర్వాత ప్రభుత్వం తనబాధ్యత నుండి తప్పుకుని విద్యారంగాల్లో ప్రైవేటీకరణ విధానాలు ప్రవేశపెట్టడంతో దేశంలోనే కుటుంబ ఆదాయంలో అధికశాతం విద్యకు ఖర్చు చేయవలసిన పరిస్థితి ఏర్పడింది. అంతేకాక ఈ ప్రైవేటీకరణ వలన సమానత్వాన్ని సాధించడానికి బదులు విద్యలోఅసమానతలు ఆర్థిక అసమానతలకు కారణంగా మారింది. రాష్ట్రంలోజీవో 117 పేరుతో పాఠశాలలో విలీనం, ఉపాధ్యాయుల పోస్టులు కుదింపు దీనిలో భాగంగానే చూడాలి. భారతదేశంలో సామాజికంగా బాలికలకు విద్యను అందించడంలో తల్లిదండ్రుల అభిప్రాయాలు బాలికల విద్యకు ఆటంకంగా ఉన్నాయి. పాఠశాల స్థాయిలో బాలికలు బడి మానేయడానికి పాఠశాలలో టాయిలెట్ల సౌకర్యం లేకపోవడం పాఠశాల అనంతరం ఇంటి పనులు చేయవలసి రావడం, బాలికల రక్షణకు సంబంధించిన ఆందోళన వంటి కారణాలు చదువుకు ఆటంకంగా ఉన్నాయి. ఆధునిక డిజిటల్ యుగంలో విద్యార్థుల మధ్య డిజిటల్ విభజన కూడా విద్యా అసమానతలకు కారణం అవుతుంది. మానవాభివృద్ధి సూచీలో 191 దేశాల్లో 132వస్థానానికి భారతదేశం పడిపోవడం అనేది దేశఅభివృద్ధిలోని డొల్లతనాన్ని తెలియచేస్తుంది. దేశ అక్షరాస్యతను 100 శాతం పెంచడానికి, అందరికీ విద్య నుండి అందరికీ నాణ్యమైన విద్య దిశగా పయనించడానికి ప్రధాన అవరోధాలుగా ఉన్నసంపద పంపిణీని సరిచేయడం, విద్యారంగానికి జిడిపిలో ఆరు శాతం నిధులు కేటాయించడం, లింగ వివక్షతరూపుమాపడం, పాఠశాలల్లో ఉపాధ్యాయుల ఖాళీలు పూరించడం, టాయిలెట్ల వంటి ప్రాథమిక సౌకర్యాలను పెంచడం ద్వారా మాత్రమే భారతదేశం నిజమైన అభివృద్ధిని సాధించగలదు. ●

# ఇడి,ఐటి దాడులు మరింత పెరుగుతాయ్..జాగ్రత్త

## ఇండియా కూటమి సమావేశం తర్వాత మల్లికార్జున్‌ఖర్గే




**ముంబయి, సెప్టెంబరు 1:** ప్రతిపక్షాల మహాకూటమి ఇండియా రెండు సమావేశాలు విజయవంతం కావడంతో బిజెపి, ఎన్డీయే కూటమిలో గుబులు బయలుదేరిందని, ప్రధానిమోడీచేస్తున్న ప్రసంగాలే ఇందుకు ఉదాహరణఅని ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే పేర్కొన్నారు. రానున్న రోజుల్లో సిబిఐ, ఇడి, ఆదాయపు పన్నుశాఖ దాడులు మరిన్ని పెరుగుతాయని, ఇండియా కూటమి నేతలందరూ సిద్ధంగా ఉండాలని సవాళ్లకు ఎదురీదే శక్తితో ముందుకు పోవాలని ఖర్గే పిలుపునిచ్చారు. ప్రధాని మోడీ ఇటీవలిప్రసంగాల్లో ఇండియా కూటమిని విమర్శించారని, అంతేకాకుండా పవిత్ర భారత దేశం పేరును ఒక ఉగ్రవాద సంస్థతోను,బానిసత్వానికి గుర్తుగాను పోల్చారని ధ్వజమెత్తారు. ప్రతిపక్ష నాయకులపై ఇడి,ఐటి దాడులు కొత్తకాదని పశ్చిమబెంగాల్, మహారాష్ట్ర, రాజస్థాన్‌ల జరుగుతున్నాయని, గతవారంలో జార్ఖండ్, ఛత్తీస్‌ఘర్‌లలోనూ జరిగిన అంశాన్ని ఖర్గే గుర్తుచేసారు. సమాజంలోని ప్రతి వర్గం అంటే రైతులు, యువత, మహిళలు, సామాన్యమధ్యతరగతి ప్రజలు, మేధావులు,ఎన్జీవోలు, జర్నలిస్టులు అందరూ కూడా బిజెపి అధికార దుర్వినియోగం ఎదుర్కొంటున్నారని, 140 కోట్ల భారతీయులు ఇపుడు తమతమ సమస్యలనుంచి అధిగమించేందుకు ప్రత్యామ్నాయం బలంగా కోరుతున్నారన్నారు. విషపూరిత మతవిధానం బిజెపి ఆర్‌ఎస్‌ఎస్‌లు పెంచిపోషించాయని, తొమ్మిదేళ్లుగా దేశంలో విస్తృత వ్యాప్తిచేసాయని ఆయన ఆరోపించారు. విద్వేషపూరితులు కూడా అమాయక రైలు ప్రయాణీకులపైనా, అమాయకులైన పాఠశాల విద్యార్థులపైనా నమోదుచేస్తున్నారన్నారు. అత్యంత దారుణంగా సామూహిక అత్యాచారాలుచేసిననిందితులు విడుదలయితే వారిని సత్కరించి గౌరవిస్తున్నారని, దేశంలో అత్యంత కీలక రాష్ట్రంలో ఇవి చోటుచేసుకున్నాయని, దీన్నిబట్టిచూస్తే మహిళలను నగ్నంగా ఊరేగించినా కేసులు ఉండటంలేదని మోడీజీ భారతావనిలో కార్గిల్ హీరో భార్యను కూడా విడిచిపెట్టలేదని ఆరోపించారు. దళితులు, గిరిజనులపైనా మూత్రం పోసిన నాయకులున్న దేశం మనది అని విదేశాలు విమర్శిస్తున్నాయని, నిందిఉతులు స్వేచ్ఛగా తిరిగేందుకు బిజెపి ప్రభుత్వం అనుమతిస్తోందన్నారు. రాష్ట్రాలకు పన్నులవాటా అందడంలేదని, ప్రతిపక్ష పాలిత రాష్ట్రాల్లో ఎంఎన్‌రేగా నిధులు అందడంలేదన్నారు. ప్రత్యేకగ్రాంట్లు, నిర్దిష్టపథకాల గ్రాంటులు కూడా విపక్ష పాలిత రాష్ట్రాలకు లేవని, ఆర్థికసంఘం సూచనలు విస్మరించారన్నారు. పెట్టుబడిదారులు తమతమ పెట్టుబడులు, ప్రాజెక్టులను విపక్ష పాలిత రాష్ట్రాలనుంచి తరలివెళ్లేవిధంగా బిజెపి ఒత్తిడితెస్తోందని, విధిలేక వారందరూ బిజెపి పాలిత రాష్ట్రాలకు వెళుతున్నారన్నారు. మొత్తం వ్యవస్థలను తన గుప్పిట్లో ఉంచుకోవాలని బిజెపి చూస్తోందని, ఈడీ చీఫ్ నియామకం, సిబిఐ డైరెక్టర్ల నియామకాలనుంచి ఎన్నికల సంఘం కమిషనర్లు, చివరకు ఉన్నతన్యాయస్థానాల్లో జడ్జిల నియామకాలు కూడా తమ కనుసన్నల్లో జరగాలనే కోరుతోందని ఖర్గే ఆరోపించారు. పార్లమెంటులోప్రతిపక్ష నేతల ప్రసంగాలను సంసద్ టివి సెన్సార్‌చేస్తోందని, ఇపుడు ఇండియా బలం చూసి బిజెపి, ఎన్డీయేలకు వణుకుపుడుతోందన్నారు.

## ఇండియా కూటమిలో అనుకోని అతిథి

### విస్తుపోయిన కాంగ్రెస్ నాయకులు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 1:** ముంబైలో రెండు రోజులపాటు నిర్వహిస్తోన్న ఇండియా కూటమి సమావేశానికి రాజ్యసభ సభ్యుడు కపిల్‌సిబాల్ హాజరవడం కాంగ్రెస్ నాయకులను ఒకింత గందరగోళానికి గురి చేసింది. కపిల్ సిబాల్ దశాబ్దాల పాటు కాంగ్రెస్ పార్టీలో ఉన్నారు. గత ఏడాది ఆ పార్టీని వీడి సమాజ్‌వాది పార్టీ మద్దతుతో రాజ్యసభకు ఎన్నికయ్యారు. ఈ క్రమంలో సిబాల్ రాక కాంగ్రెస్ నేతలను ఆశ్చర్యానికి గురిచేసినట్లుగాసంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఈ కూటమి సమావేశానికి కపిల్ సిబాల్‌కు ఆహ్వానం లేదు. ఆహ్వానంలేని కపిల్ సిబాల్ ఈ భేటీకి హాజరుకావడంపై కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి ఉద్ధవ్ థాకరే దృష్టికి తీసుకువెళ్లారు. అయితే సిబాల్ రాకపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మాత్రం అభ్యంతరం లేదని చెప్పినట్లుగా తెలుస్తోంది. కాగా సమావేశం అనంతరం కాంగ్రెస్‌పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, సోనియాగాంధీలకు దూరంగా ఇతర కూటమి నేతలతో కలిసి కపిల్ సిబాల్‌కనిపించడం గమనార్హం. పంజాబ్‌ముఖ్యమంత్రి భగవంత్ మాన్, సేన ఎంపి సంజయ్‌రౌత్ తదితరులతో కలిసి మాట్లాడారు. వేణుగోపాల్ అభ్యంతరాలపై సేన ఎంపి సంజయ్‌రౌత్ ఆయనకు సరి చెప్పారు. ప్రస్తుతం ఆయన స్వతంత్ర ఎంపి అయినందున ఆయన ఎక్కడికయినా రావచ్చని ఆయన చెప్పడంతో వివాదం సద్దుమణిగింది.

## రష్యాకు రామస్వామి ఆఫర్!



**మాస్కో, సెప్టెంబరు 1:** రిపబ్లికన్ పార్టీ తరపున అమెరికా అధ్యక్ష పదవి రేసులో నిలిచేందుకు పోటీ పడుతున్న భారత సంతతికి చెందిన వివేక్ రామస్వామి రష్యా విషయంలో విభిన్న వైఖరిని ప్రకటించారు. అమెరికాకు ప్రధాన అడ్డంకిగా మారిన చైనాను ఎదుర్కొనే సమయంలో రష్యా చాలా కీలకమైందని ఆయన అభిప్రాయపడ్డారు. మాస్కోను ఎట్టి పరిస్థితుల్లో బీజింగ్ పక్షాన చేరనీయకూడదనా్నరు., తాను ఎన్నికల్లో గెలిచి శ్వేత సౌధంలో అడుగుపెడితే ఈ లక్ష్యాన్ని సాధించేందుకు రష్యాకు మంచి డీల్‌ను ఆఫర్ చేస్తామని ప్రకటించారు. రామస్వామి మీడియా సంస్థతో మాట్లాడుతూ తాను అధ్యక్షుడినైతే, ప్రస్తుతం ఉక్రెయిన్-రష్యా మధ్య ఉన్న సరిహద్దులను యధాతథంగా ఉంచేసేలా చేయడంతో పాటు, నాటోలో ఉక్రెయిన్‌కు స్థానం ఇవ్వకపోవడం, ఆంక్షల తొలగింపు వంటి నిర్ణయాలు తీసుకొంటారని వెల్లడించారు. దీనికి ప్రతిగా రష్యా కూడా చైనాతో సైనిక బంధం నుంచి వైదొలగాల్సి ఉంటుందన్నారు.' స్పష్టమైన దార్శనికతతో ఉన్నాను. పుతిన్ అంగీకరించేలా ఓ ఒప్పందం చేసుకొంటాను, అది అమెరికన్ల ప్రయోజనాలను కూడా కాపాడుతుంది. అదేంటంటే, ప్రసుత్తం రష్యా- ఉక్రెయిన్ మధ్య నియంత్రణ రేఖలను యధాతథంగా ఉంచేస్తాను. కీవ్‌కు నాటోలో స్థానం ఇవ్వం. పుతిన్ ఒప్పందాన్ని అంగీకరించేందుకు ఇవి చాలు. ఇందుకు ప్రతిగా మెరుగైన ఆఫర్లు కూడా అమెరికాకు లభించాలి. చైనాతో సైనిక బంధం నుంచి వైదొలగాలి. వాస్తవానికి ఈ బంధం నేడు అమెరికా ఎదుట ఉన్న అతిపెద్ద ముప్పు. 1972లో నిక్సన్ చేసిన దానికి పూర్తిగా రివర్స్‌లో చేస్తాను' అని వివరించారు. పశ్చిమార్థ గోళం నుంచి రష్యా సైనిక బలగాలు తగ్గించుకొనేలా చేస్తానని రామస్వామి పేర్కొన్నారు. మాస్కోతో ఆర్థికసంబంధాలను పునరుద్ధరిస్తానన్నారు. అప్పుడు చైనాతో అవసరం మాస్కోకు తగ్గిపోతుందని వివరించారు. ప్రస్తుతం తాము రష్యాతో సంబంధాలు తెంచుకోవడం వల్లే చైనా పశ్చిమ దేశాలకు విలువైనదిగా మారిందన్నారు.

## ఏడాది మొత్తం విభిన్న తరహా రాకెట్ ప్రయోగాలు

### ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్



**శ్రీహరికోట (తడ), సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:** ఆదిత్య ఎల్1 ఉపగ్రహ ప్రయోగం తర్వాత ఈ ఏడాది మొత్తం విభిన్న తరహా రాకెట్లను శ్రీహరికోట నుంచి ప్రయోగిస్తున్నట్లు ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన రాకెట్ ప్రయోగానికి ముందు ఆనవాయితీగా సమీపంలోని సూళ్లూరుపేటలో వెలసిన శ్రీచెంగాళమాతా పరమేశ్వరిదేవిని దర్శించుకొని పూజలు చేశారు. ఇటీవల సైన్స్ కార్యక్రమాలలో దైవ పూజలు ఎందుకన్న విమర్శలు వినిపిస్తున్నప్పటికీ సోమనాథ్ తన నమ్మకాన్ని మరోసారి స్పష్టం చేశారు. చెంగాళమ్మ ఆలయంలో పూజల అనంతరం స్థానికులు సోమనాథ్‌కు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆదిత్య ఎల్1 ఉపగ్రహ ప్రయోగం విజయవంతం కావాలని అమ్మవారిని దర్శించి మొక్కుకున్నట్లు చెప్పారు. శనివారం జరిగే ఈ ప్రయోగ విజయంపై తమకు ఎంతో నమ్మకం ఉందన్నారు. చంద్రయాన్-3 సక్సెస్‌తో తమ బాధ్యత మరింత పెరిగిందని, ప్రస్తుతం జాబిల్లిపై ప్రజ్ఞాన్ రోవర్ బుడిబుడి అడుగుల సన్నివేశాలను మీరంతా చూస్తున్నారు కదా అని నవ్వుతూ మాట్లాడారు. భవిష్యత్తులో జరిగే ప్రయోగాల గురించి ఆయన చెప్తూ అక్టోబర్‌లో గగన్‌యాన్‌కు సంబంధించిన ముందస్తు ప్రయోగం ఉంటుందన్నారు. మానవ రహిత గగన్‌యాన్‌ను ఖచ్చితంగా ప్రయోగిస్తామని చెప్పారు. అనంతరం జిఎస్‌ఎల్‌వి మార్క్2 రాకెట్ ద్వారా ఇన్‌శాట్ ఉపగ్రహాన్ని ప్రయోగిస్తామని సోమనాథ్ చెప్పారు. స్మాల్ శాటిలైట్ లాంచ్ వెహికల్ సిరీస్‌లో మూడవ ప్రయోగం కూడా త్వరలోనే జరుగుతుందన్నారు. ఆ తర్వాత మరొక పిఎస్‌ఎల్‌వి, వీలయితే ఎల్‌విఎం3 ప్రయోగాలు కూడా ఇదే ఏడాది నిర్వహిస్తామని చెప్పారు. ఆదిత్య ఎల్1ను గురించి ఆయన మాట్లాడుతూ తాము ఎల్1 పాయింట్‌కి ఉపగ్రహాన్ని చేర్చడం కోసం 125 రోజుల సమయం పడుతుందని చెప్పారు. రాకెట్ ప్రయోగం తర్వాత ఎన్నిమార్లు భూకేంద్రాల నుంచి దాన్ని నియంత్రిస్తామన్నది చెబుతామని పేర్కొన్నారు. ఛైర్మన్ వెంట షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్, గ్రూప్ డైరెక్టర్ పి.గోపీకృష్ణ తదితరులు ఉన్నారు.

## కేంద్రమంత్రి కౌశల్ కిషోర్ ఇంట్లో యువకుడు దారుణ హత్య

**లక్నో, సెప్టెంబరు 1:** ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నోలో దారుణం జరిగింది. శుక్రవారం తెల్లవారుజామున కేంద్రమంత్రి కౌశల్ కిషోర్ నివాసంలో ఓ యువకుడు దారుణ హత్యకు గురయ్యాడు. కాగా మంత్రి ఇంట్లో మృతి చెందిన యువకుడు కేంద్రమంత్రి కౌశల్ కిషోర్ కొడుకు వికాశ్ కిషోర్ స్నేహితుడిగా పోలీసులు గుర్తించారు. మృతుడి పేరు వినయ్ శ్రీవాస్తవగా పోలీసులు నిర్ధారించారు. సోమవారం తెల్లవారుజాము 4.15 గంటలకు ఈ ఘటన జరిగినట్లు తెలిపారు. ఘటనాస్థలి నుంచి మంత్రి కుమారుడి పేరుతో ఉన్న లైసెన్స్డ్ పిస్టల్‌ను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. ముగ్గురు అనుమానితులను అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై కేసునమోదు చేసిన దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. కాగా ఈ ఘటనపై కేంద్రమంత్రి కౌశల్ కిషోర్ స్పందించారు. తన నివాసంలో యువకుడి హత్య జరిగిన సమయంలో తన కొడుకు ఇంట్లో లేడని కేంద్ర మంత్రి తెలిపారు. కాగా కౌశల్ కిషోర్ ప్రస్తుతం కేంద్ర గృహనిర్మాణం, పట్టణాభివృద్ధి శాఖ సహాయశాఖ మంత్రిగా ఉన్నారు. స్వయంగా కేంద్ర మంత్రి ఇంట్లోనే యువకుడు దారుణ హత్యకు గురికావడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

## చెస్ చిచ్చరపిడుగు ప్రజ్ఞానంద కుటుంబంతో ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 1:** గతవారం చెస్ ప్రపంచకప్‌లో రజత పతకం సాధించి చరిత్ర సృష్టించిన తమిళనాడు చెస్ చిచ్చరపిడుగు ప్రజ్ఞానందను ప్రధాని మంత్రి నరేంద్ర మోడీ అభినందించారు. ప్రజ్ఞా, అతని తల్లి దండ్రులను ప్రధాని నిన్న ఆయన నివాసానికి పిలిపించుకున్నారు. చెస్ మేధావిని అభినందించిన ప్రధాని అతని తల్లిదండ్రులతో ఆప్యాయంగా మాట్లాడారు.
వారితో ఫొటోలు దిగారు. వీటిని సోషల్ మీడియాలో షేర్ చేసిన మోడీ తన ఇంటికి విశిష్ట అతిథులు వచ్చారని ట్వీట్ చేశారు. ప్రజ్ఞానందను అతని కుటుంబంతో సహా కలుసుకోవడం చాలా ఆనందంగా ఉంది. పట్టుదల, తపనకు నిదర్శనం ప్రజ్ఞానంద, నిన్ను చూసి గర్విస్తున్నా అని పేర్కొన్నారు. మరోవైపు ప్రజ్ఞానందపై ప్రశంసలు, ప్రోత్సాహకాల వర్షం కురుస్తోంది.
తమిళనాడు సిఎం స్టాలిన్ ప్రోత్సాహక బహుమతి కింద రూ.30 లక్షల నజరానా అందించారు. వ్యాపార దిగ్గజం ఆనంద్ మహీంద్రా అతని తల్లిదండ్రులకు ఎక్స్ యూవీ 400 ఎలక్ట్రిక్ కారును బహుమతిగా ఇస్తానని ప్రకటించారు.

## 12 యేళ్లలో 42.5 కోట్లకు విమానప్రయాణికులు

### దేశీయంగా పెరుగుతున్న ఎయిర్‌ట్రాఫిక్

### కేంద్ర పౌరవిమానయాన మంత్రి జ్యోతిరాదిత్య సింధియా




**న్యూఢిల్లీ, సెప్టెంబరు 1:** భారత్‌లో విమాన యానం చేసే ప్రయాణీకుల సంఖ్య 2035 నాటికి 42.5 కోట్లకు చేరుతుందని పౌరవిమానయాన మంత్రి జ్యోతిరాదిత్య సింధియా వెల్లడించారు. దేశీయ ఎయిర్‌ట్రాఫిక్‌లో 25శాతంపెరిగి 1.21 కోట్లమందికి ప్రయాణీకులు పెరిగారని, అంతకుముందు ఏడాదితోపోలిస్తే 25శాతంపెరిగినట్లు తేలిందన్నారు. ప్రస్తుతం 14.5 కోట్లమంది విమానాల్లోప్రయాణిస్తున్నారని, రానురాను ఈసంఖ్య 42.5 కోట్లకు చేరుతుందని అన్నారు. దేశంలోని పౌరవిమానయాన రంగం అంతర్జాతీయ సంస్థలను కూడా ఆహ్వానిస్తోందని, భారత్‌లో అవకాశాలు అందిపుచ్చుకోవాలని ప్రోత్సహిస్తోందన్నారు. గ్వాలియర్‌లో జరిగిన అంతర్జాతీయ ఏరోస్పేస్ కాన్ఫరెన్స్‌లో మంత్రి మాట్లాడుతూ పౌరవిమానయానరంగంలో ప్రాంతీయ ఎయిర్ కనెక్టివిటీని పెంచామని, దీనివల్ల దేశంలో నాలుగు ప్రాంతీయ క్యారియర్లు వచ్చాయని అన్నారు. దేశంలో పౌరవిమానయాన రంగానికి మంచి భవిష్యత్తు ఉందని, అందువల్లనే ఏరోస్పేస్ కంపెనీలు తమతమ యూనిట్లను భారత్‌లో ఏర్పాటుచేయాలని మంత్రి సింధియా ఆహ్వానించారు. కేవలం సేవల పరంగానే కాకుండా,ఉత్పత్తిపరంగాకూడా భారత్‌లో వైమానిక రంగానికి అపార అవకాశాలున్నాయని అన్నారు. సమ్మిళిత అంతర్జాతీయ విలువల సమాహారంవైపు కదలిక అన్న సందేశంతో ఈ ఏరోస్పేస్ సదస్సు నిర్వహిస్తున్నట్లు సిఐఐ నిర్వాహకులు వెల్లడించారు.

## ఓవైసీ ర్యాలీలో పాక్ అనుకూల నినాదాలు, కేసు నమోదు



**రాంచీ, సెప్టెంబరు 1:** ఝార్ఖండ్‌లో ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ పాల్గొన్న ఎన్నికల ప్రచార ర్యాలీలో ఓ యువకుడు పాకిస్థాన్ అనుకూల నినాదాలు చేయడంపై తాజాగా కేసు నమోదైంది. డుమరీ నియోజకవర్గ ఎమ్మెల్యే జగర్నాత్ మహాతో మృతితో ఖాళీ అయిన స్థానానికి సెప్టెంబరు 5న ఉప ఎన్నిక జరగనుంది. ఈ ఎన్నికల్లో ఎంఐఎం తరఫున అబ్దుల్ మొబిన్ రిజ్వీ పాల్గొంటున్నారు. మొబిన్‌కు మద్దతుగా మజ్లిస్ పార్టీ నేతలు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పార్టీ అధినేత అసదుద్దీన్ ఓవైసీ కూడా పాల్గొన్నారు. అయితే ఓవైసీ ప్రసంగిస్తున్న సమయంలో ర్యాలీకి హాజరైన ఓ యువకుడు పాకిస్తాన్ అనుకూల నినాదాలు చేశాడు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. దీంతో పోలీసులు యువకుడితో పాటు మజ్లిస్ అభ్యర్థి ఎండిఅబ్దుల్ మొబిన్ రిజ్వి, ర్యాలీ నిర్వాహకుడు ముజఫర్ హాసన్‌నురానీ, ఇతరులపై కేసు నమోదు చేశారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘించినందుకు కేసు పెట్టారు. అయితే వైరల్ అవుతున్న వీడియో నకిలీదని, ట్యాంపరింగ్ జరిగిందని ఝార్ఖండ్ ఎంఐఎం అధ్యక్షుడు ఎం.డిషాకిర్ పేర్కొన్నారు.

## హాసన్ ఎంపి ప్రజ్వాల్‌రేవన్న ఎన్నికచెల్లదు - కర్ణాటక హైకోర్టు తీర్పు



**బెంగళూరు, సెప్టెంబరు 1:** కర్ణాటకలోని హాసన్ నియోజకవర్గటంనుంచి జెడిఎస్ పార్లమెంటు సభ్యుడిగా ఎన్నికయిన ప్రజ్వాల్‌రేవణ్ణ ఎన్నిక చెల్లదనికర్ణాటక హైకోర్టు శుక్రవారం తీర్పు చెప్పింది. మాజీ ప్రధాని దేవేగౌడ మనుమడు అయిన ప్రజ్వాల్ రేవణ్ణ హాసన్‌నియోజకవర్గంనుంచి పోటీచేసి గెలిచారు. జస్టిస్ కె నటరాజన్ తన తీర్పులో రేవణ్ణ ఎన్నిక చెల్లదని నిర్ధారించారు. జి.వేవరాజెగౌడ అనే ఓటరు ఈనియోజకవర్గం పరిధిలోని ఓటరు ఈ కేసును దాఖలుచేసారు. బిజెపినుంచి పోటీచేసి ఓటమి చెందినఎ మంజు అనే నాయకుడు కూడా రేవన్న ఎన్నిక చెల్లందని సవాల్‌చేసారు. ఎన్నికల్లో అనేక అవకతవకలకు పాల్పడ్డారని, ఎన్నికలప్రక్రియ నియమనిబంధనలకు విరుద్ధంగా ప్రజ్వాల్‌రేవణ్ణ ఎన్నిక జరిగిందని వారు వాదించారు. 2019 పార్లమెంటు ఎన్నికల్లో ప్రజ్వాల్‌రేవన్న ఒక్కరు మాత్రమే జెడిఎస్‌నుంచి ఎన్నికయ్యారు. ఆనాడు బిజెపి టికెట్‌పై పోటీచేసి ఓటమి పాలయిన మంజు ప్రస్తుతం జెడిఎస్‌లోనే చేరి ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు. ఎన్నికల్లో రేవన్న అక్రమాలకు పాల్పడ్డారని, ఆయన ఆస్తులను ఎన్నికల సంఘానికి నివేదించలేదని వాదించారు. జస్టిస్ నటరాజన్ ఈ తీర్పు వివరాలను కోర్టు హాలులో చదివి వినిపించారు. పిటిషనర్లు దాఖలుచేసిన పత్రాలను కోర్టు అనుమతించిందని, సమగ్ర వాదనల అనంతరం ప్రజ్వాల్‌రేవన్నను తిరిగి వచ్చిన అభ్యర్థిగా మాత్రమే పరిగణిస్తున్నట్లు చెపుతూ ఆయన ఎన్నిక చెల్లనిదిగా నిర్ధారిస్తున్నట్లు తెలిపారు. అయితే పిటిషనర్లు కోరినవిధంగా మంజూను విజేతగాప్రకటించాలన్న అభ్యర్థనను కొట్టివేసారు. మంజు కూడా ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడిన ఆరోపణలున్నందున విజేతగా ప్రకటించలేమని ప్రకటిం చింది. ఎన్నికల సంఘం ప్రజ్వాల్ తండ్రి హెచ్‌డి రేవన్నపై చర్యలు తీసుకోవాలని రేవన్నతోపాటు సోదరుడు ఎమ్మెల్సీ సూరజ్ రేవన్న లపైనా ఎన్నికల్లో అక్రమాలకు సంబంధించి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజా ప్రతినిధ్య చట్టం కింద దాఖలయిన ఈకేసులో హెచ్‌డి రేవన్న, సూరజ్ రేవన్నలపైనా నోటీసులు జారీచేసి అందుకు తగిన చర్యలు తీసుకోవాలనికోరారు. ప్రధానంగాప్రజ్వాల్ తన ఆస్తుల వివరాలను వెల్లడించలేదని పిటిషనర్లు పేర్కొన్నారు. చెన్నాంబికా కన్వెన్షనల్ హాల్ కనీసం ఐదు కోట్ల విలువచేస్తుందని, కేవలం 14 లక్షలుగా మాత్రమే ప్రజ్వాల్‌చూపించారన్నారు. బ్యాంకు నిల్వలు తమ ఖాతాలో ఐదు లక్షలు ఉన్నాయని చెపా్రి, కాని 48 లక్షలమేర డిపాజిట్లు ఉన్నాయని పిటిషనర్లు ఆరోపించారు. బినామీలపేరిట అనేక ఆస్తులు ఎంపికి ఉన్నాయని ఆదాయపుపన్ను శాఖపరిధిలో మోసానికి పాల్పడిన కేసులున్నాయన్నారు.

## హారిద్వార్‌లో పంజా విసురుతోన్న డెంగ్యూ - 103కి చేరిన రోగుల సంఖ్య

**హారిద్వార్, సెప్టెంబరు 1:** హరిద్వార్‌లో ఇటీవల ఎడతెరిపి లేకుండా కురిసిన వానల కారణంగా వరదలు, కొండచరియలు విరిగిపడడంతో ఒక్కసారిగా డెంగ్యూ వ్యాపించింది. దాంతో ప్రజలు రోగాల బారిపడుతున్నారు. వీరిలో ప్రస్తుతం డెంగ్యూ సోకిన రోగుల సంఖ్య 103గా ఉంది. ఆకస్మాత్తుగా డెంగ్యూ ప్రబలడంతో జిల్లాలో భయానక వాతావరణం నెలకొంది. అయితే ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రులన్నీ రోగులతో నిండి ఉన్నాయి. ఎక్కడ చూసినా చాంతాడంత క్యూలే దర్శనమిస్తున్నాయి. ఇకపోతే కంఖాల్, రుహాల్కి, రూక్కి ప్రాంతాల్లోని ఆస్పత్రుల్లో దుర్భరమైన పరస్థితులు నెలకొన్నాయి. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఐసోలేషన్ వార్డులను ఏర్పాటు చేశారు. ఇదిలా ఉండగా హారిద్వార్ జిల్లాలో డెంగ్యూ కేసుల సంఖ్య 103కు చేరిందని, అలాగే ఇలిసా పాజిటివ్ కేసులు కూడా అంతకంతకు పెరుగుతూనే ఉన్నాయని హారిద్వార్ సిఎంఒ డా. మనీష్‌దత్ తెలిపారు. సెప్టెంబరు, అక్టోబరులో కూడా ఉష్ణోగ్రతలు ఇలాగే కొనసాగితే డెంగ్యూ కేసులు అధికమయ్యే అవకాశం ఉందని ఆయన అన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. కాగా, డెంగ్యూను నివారించడంలో భాగంగా.. ప్రభావిత ప్రాంతాల్లో ఆరోగ్య విభాగం తరుచుగా వైద్య బృందాలను పంపుతున్నది. అలాగే ప్రజలకు ముందుజాగ్రత్త చర్యగా ఇలిసా పరీక్షలు చేస్తు న్నారు. ఇందులో భాగంగా పొరుగు ప్రాంతాల నుంచి వచ్చిన వారిని సైతం తనిఖీ చేస్తున్నారు. ఇటీవల హారిద్వార్‌ను సందర్శించిన ఇద్దరు పర్యాటకులకు కూడా డెంగ్యూ సోకినట్లు నిర్ధా రించారు. ఈ ప్రాంతంలో డెంగ్యూ నిరంతరంగా వ్యాప్తి చెందడంతో మున్సిపల్ కార్పొరేషన్ వారు ఫాగింగ్ చేయడంతో విఫలమవుతున్నారనే వాదనలు వినవస్తున్నాయి.

## సేవా సంస్థనే రాజకీయ పార్టీగా మార్చబోతున్న స్టార్ హీరో విజయ్!



**చెన్నై, సెప్టెంబరు 1:** ప్రముఖ తమిళ నటుడు, దక్షిణాదిలో పాపులారిటీ ఉన్న విజయ్ జోసెఫ్ రాజకీయాల్లోకి వస్తున్న విషయం తెలిసిందే. అసెంబ్లీ కంటే ముందే ఆయన పార్లమెంట్ బరిలోకి దిగ నున్నారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లోపే రాజకీయ ప్రవేశానికి రంగం సిద్ధం చేసుకుంటున్నారు. సమాజసేవ కోసం స్థాపించిన తన విజయ్ మక్కల్ ఇయక్కమ్ సంస్థను రాజకీయ పార్టీగా మారుస్తారని తెలుస్తోంది. ఇప్పటికే ఈ సంస్థ కార్యకలాపాలను తీవ్రతరం చేశారు. ఈ సంస్థ ద్వారా రాష్ట్రంలో పది, ఇంటర్, పరీక్షల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు జిల్లాలవారీగా ఉపకార వేతనాలు అందించారు. సంస్థ నిర్వాహకులతో సమావేశాలు నిర్వహిస్తున్నారు.

## 11యేళ్ల తర్వాత ఓపిఎస్ అక్రమసంపాదన కేసు విచారణ



**చెన్నై, సెప్టెంబరు 1:** తమిళనాడు మాజీ సిఎం పనీర్ సెల్వంకు మద్రాస్ హైకోర్టు షాకిచ్చింది. అక్రమ సంపాదన కేసు పునర్విచారణను సుమోటోగా స్వీకరించింది. ఈ కేసు నుంచి పన్నీర్ సెల్వంకు విముక్తి కల్పించిన దిగువ కోర్టుపై ఆగ్రహం వ్యక్తం చేసింది. కేసు వివరాల్లోకి వెళితే 2001, 06 మధ్య కాలంలో దివంగత జయలలిత ప్రభుత్వంలో పన్నీర్ సెల్వం రెవన్యూశాఖ మంత్రిగా పనిచేశారు. ఆ సమయంలో ఆయన ఆదాయానికి మించి రూ.1.77 కోట్ల మేర అక్రమంగా సంపాదించారంటూ 2006లో అధికారంలోకి వచ్చిన డిఎంకె ప్రభుత్వం ఆయనపై ఎసిబి కేసు నమోదు చేసింది. ఈ కేసులో పనీర్‌తో పాటు ఆయన భార్య విజయలక్ష్మి, కుమారుడు రవీంద్రనాథ్‌లతో పాటు ఆరుగురిపై ఛార్జిషీట్లు దాఖలయ్యాయి. 2011లో అన్నాడిఎంకె మళ్లీ అధికారంలోకి రాగానే అక్రమార్జన కేసుపై విచారణ జరిపేందుకు అనుమతిని వెనక్కి తీసుకుంది. ఇదే సమయంలో నిందితులపై ఆరోపణలు రుజువు చేసేందుకు సరైన ఆధారాలు లభించలేదంటూ ఎసిబి అధికారులు కోర్టుకు నివేదికలు అందించారు. దీంతో శివగంగ కోర్టు 2012లో వీరందరినీ నిర్దోషులగా ప్రకటించింది. ఈ తీర్పు వెలువడిన 11 ఏళ్ల తర్వాత సుమోటోగా కేసుపై పునర్విచారణ జరపాలని మద్రాస్ హైకోర్టు జడ్జి జస్టిస్ ఆనంద్ వెంకటేష్ నిర్ణయించారు. రాష్ట్రంలో ప్రతిపక్ష నేతలకు వ్యతిరేకంగా కేసులు నమోదు చేయడం, ఆ తర్వాత ప్రతిపక్షాలు అధికారంలోకి రాగానే కేసులను రద్దు చేయడం వంటివి పరిపాటిగా మారాయని జస్టిస్ ఆనంద్ అన్నారు. ఎసిబి అధికారుల వైఖరి కూడా అధికార పక్షాలకు అనుకూలంగా ఉంటోందని విమర్శించారు. దిగువ కోర్టుల తీర్పుపై 12 ఏళ్ల గడిచినా పునర్విచారణ జరిపేందుకు ఎలాంటి అభ్యంతరం లేదని గతంలో సుప్రీంకోర్టు చేసిందని ఆ ఉత్తర్వులకు అనుగుణంగానే పనీర్ సెల్వం కేసుపై పునర్విచారణ జరుపుతామని తెలిపారు.

## మణిపూర్‌లో 'కోమ్' తెగ గిరిజనులకు రక్షణ కల్పించాలి

### కేంద్ర హోంమంత్రి అమిత్‌షాకు మేరీకోమ్ లేఖ

**ఇంపాల్, సెప్టెంబరు 1:** హింసతో అట్టుడికిపోతున్న మణిపూర్‌లో కోమ్‌గ్రామాలకు మిలిటెంట్‌గ్రూపులు చొరబడటాన్ని అరికట్టాలని బాక్సింగ్ స్టార్ మేరీకోమ్ కేంద్ర హోంమంత్రి అమిత్‌షాకు లేఖరాసింది. తక్షణమే ఈ చొరబాట్లను అరికట్టేందుకు హోంమంత్రిజోక్యంచేసుకోవాలని ఆమె కోరింది. కోమ్ తెగ దేశీయంగా గిరిజన తెగకు చెందిన ఒక విభాగమని, మైనార్టీల్లో అత్యంత చిన్న తెగ అయినందున వారిపై యుద్ధభేరి మోగిస్తున్నారని ఆమెఓ వాపోయింది. ఘర్షణలకు దిగుతున్న రెండు తెగలమధ్య తాము నలిగిపోతున్నామని, రెండువైపులా తమ కులస్తులపై దాడులుజరుగుతాయని ముందునుంచే భయాందోళనలు ఉన్నాయని, అన్ని సమస్యలకు మధ్యలో నిలుచుని ఉన్నామని, అంతర్గతంగా నిస్తేజమైన పాలనాయంత్రాంగం, దీనికితోడు చిన్నపాటి తెగ కావడం, మైనార్టీ గిరిజనులయిన తమను కాపాడాలని ఆమె కోరింది.


MATURI VENKATA SUBBA RAO (MVSR) ENGINEERING COLLEGE
(An Autonomous Institution)
(Sponsored by Matrusri Education Society, Estd.1980)
Approved by AICTE & Affiliated to Osmania University, Estd.1981
ISO 9001:2015 Certified Institution, Accredited by NAAC
BE Programmes in Civil, CSE, ECE, EEE, IT and Mechanical are accredited by NBA

SPOT ADMISSIONS - TSEAMCET-2023
Few seats are available in **BE I Year.** Candidates may attend for Spot Admissions on 03.09.2023 at college campus at **10.00 AM**. Admissions will be made as per the guidelines of the Convenor, TSEAMCET-2023.
**For details visit our website: www.mvsrec.edu.in.**
Date: 02.09.2023 PRINCIPAL

# హైకోర్టు తీర్పు అమలు చేయకపోవడం శోచనీయం



శుక్రవారం చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్ వికాస్‌రాజ్‌ను కలిసి వినతిపత్రం అందజేస్తున్న బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ తదితరులు

- అధికార పార్టీ కనుసన్నల్లో నడుస్తోన్న పోలీసు వ్యవస్థ
- శాసనసభ జాయింట్ సెక్రటరీ, ప్రధాన ఎన్నికల అధికారికి వినతిపత్రాలు సమర్పించిన బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ

**హైదరాబాద్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ అధికార పార్టీ కనుసన్నల్లో నడుస్తున్నదని, కార్యకర్తలు గుర్తుంచుకోవాలని, వచ్చేది తమ ప్రభుత్వమేనని, ఎలాంటి ఇబ్బందులు ఉండవని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ మండిపడ్డారు. శుక్రవారం అసెంబ్లీ కార్యదర్శి కార్యాలయానికి వెళ్లారు. జాయింట్ సెక్రటరీకి వినతిపత్రం అందించారు. అదేవిధంగా చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్ వికాస్‌రాజ్‌ను కలిసి వినతిపత్రం అందించారు. ఆ తరువాత బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో పోలీసుల వ్యవస్థ అధికార పార్టీ చెప్పు చేతల్లో కొనసాగుతుందన్నారు. అరెస్టులు అవసరం లేకుండా అరెస్టు చేసి భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. బుధవారం కామారెడ్డిలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్‌ను అరెస్టు చేశారని, అయనను ఎక్కడికి తీసుకుని వెళ్లారనే సమాచారం ఇవ్వలేదన్నారు. ఆ తరువాత బిచ్కుంద పోలీసు స్టేషన్‌లో హాజరు పరిచారని, ఆయన్ను ఎందుకు అరెస్టు చేశారని ప్రశ్నించారు. ఎమ్మెల్సీ కవిత కామారెడ్డి పర్యటనలో గజ్వేల్ అభివృద్ధి మాదిరే కామారెడ్డి అభివృద్ధి చెందుతుందన్నారు. గజ్వేల్‌లో అభివృద్ధిని చూసేందుకు వెళ్లిన వెంకటరమణారెడ్డిని అరెస్టుచేశారు. గజ్వేల్‌ను నిజయంగా అభిబుద్ధి చేస్తే ఎందుకు అరెస్టు చేశారన్నారు. అభివృద్ధి లేకే భయపడ్డారా అన్నారు. రాష్ట్రంలో వ్యవసాయ భూములన్ని వెంచర్లుగా మార్చిన చరిత్ర కెసిఆర్‌ది అన్నారు. రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ మాయం చేస్తున్నారన్నారు. రానున్న రోజుల్లో వ్యవసాయం ఉంటుందా అంటూ ప్రశ్నించారు. డబుల్ బెడ్ రూం ఇళ్ల పరిశీలనకు పోకుండా కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అడ్డుకున్నారు. అరెస్టులో భయపెట్టాలని చూస్తున్నారా? అరెస్టులో భయపెట్టాలని చూస్తున్నారరా? మీ బెదిరింపులకు బిజెపి భయపడదన్నారు. కొంత మంది పోలీసులు పింక్ కండువా కప్పుకున్న కార్యకర్తలుగా మారారన్నారు. తెలంగాణను కెసిఆర్ కుటుంబం తప్ప ఎవరు పాలించే హక్కులేదు అన్నట్లుగా చూస్తున్నారన్నారు. రాష్ట్రంలో రాబోయేది మన ప్రభుత్వమే అన్నారు. బిజెపిపై కక్షసాధింపు చర్యలకు దిగుతున్న పోలీసులు పేర్లు బిజెపి కార్యకర్తలు గుర్తుంచుకోవాలని, మన ప్రభుత్వం వచ్చిన తరువాత సంగతి చూడాలన్నారు. కెసిఆర్‌ను ఇంటికి పంపించే రోజులు దగ్గరంలో ఉన్నాయన్నారు. వెంటనే వెంకటరమరణను విడుదల చేసి గజ్వేల్ అభివృద్ధిని చూసేందుకు అనుమతించాలని, గజ్వేల్ నీ ఫామ్ కాదు అన్నారు.

### హైకోర్టు తీర్పును అమలు చేయకపోవడం శోచనీయం

హైకోర్టు తీర్పును అమలు చేయకపోవడం శోచనీయమని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ అన్నారు. గురువారం డికె అరుణ శాసనసభ కార్యదర్శి కార్యాలయానికి వెళ్లారు. ఇటీవల ఆమెను గద్వాల ఎమ్మెల్యేగా నియమిస్తూ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను శాసనసభ కార్యదర్శికి అందించేందుకు అక్కడి వెళ్లారు. అయితే ఆయన అందుబాటులో లేకపోకపోవడంతో జాయింట్ సెక్రటరీ ఉపేందర్‌రెడ్డని కలిసి కోర్టు ఉత్తర్వులను అందించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. స్పీకర్‌ను ఫోన్ చేసే స్పందన లేదన్నారు. ప్రతి రోజు అసెంబ్లీకి వచ్చే సెక్రటరీ కూడా ఈ రోజు రాలేదన్నారు. ఈ పరిస్థితులను పరిశీలిస్తే సెక్రటరిపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి ఏమైనా ఉండవచ్చుని, అందుకే ఆయన అసెంబ్లీకి రాలేదన్నారు. హైకోర్టు తీర్పును అమలు చేయకపోవడం శోచనీయం అన్నారు. అందుకే కోర్టు కాపిని అందజేందుకు శాసనసభకు వచ్చినట్లు తెలిపారు. కోర్టు ఉత్తర్వులను గౌరవించి తక్షణమే అమలుచేయాలన్నారు. హైకోర్టు తీర్పు ఇంకా ముందు వచ్చి ఉంటే బాగుండేది అన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి సాంబశివరావు

# కమ్యూనిస్టుల దెబ్బ కెసిఆర్‌కు రుచి చూపిస్తాం

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

**హైదరాబాద్ (ఎల్.బి.నగర్), సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధానాలను ఎండగట్టాలని, కమ్యూనిస్టుల దెబ్బ ఎలా ఉంటుందో కెసిఆర్‌కు రుచి చూపిస్తామని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. సిపిఐ ఎల్బీనగర్ నియోజకవర్గ సర్వసభ్య సమావేశం బండ్లగూడ నవచేతన భవన్లో రాష్ట్ర కమిటీ సభ్యుడు అందోజు రవీంద్రచారి అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కేసిఆర్ మునుగోడులో వామపక్షాల బలంతో నేగ్గి వాపును బలుపు అనుకోని కమ్యూనిస్టులను మోసం చేసిన కేసిఆర్‌కు కమ్యూనిస్టుల దెబ్బ ఏందో రుచి చూపిస్తా మని, ఎల్బీనగర్ నియోజకవర్గంలో గెలుపోటములు నిర్ణయించే శక్తిగా మా సత్తా చూపిస్తామన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చి ప్రబుత్వ ఆస్తులను కార్పోరేట్ శక్తులకు దారాదత్తం చేస్తూ మతం పేరుతో దేశప్రజల ఐక్యతను విచ్ఛిన్నం చేస్తూ యూనిఫాం సివిల్‌కోడ్‌ను బలవంతంగా ప్రజల నెత్తిన రుద్దాలని చూస్తుందన్నారు. సిపిఐ పార్టీ మిలి టెంటు పోరాటాలు చేస్తూ బిజెపిని మళ్లీ అధికారంలోకి రాకుండా ప్రజలను చైతన్య చేస్తూ లౌకిక ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు కృషి చేస్తుందన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య కమిటీని ప్రకటించారు. ఎల్బీనగర్ నియోజకవర్గం కన్వీనర్‌గా సామిడి శేఖర్‌రెడ్డి, కోకన్వీనర్లుగా బాతరాజు నరసింహ, రాంనారాయణలను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకట్‌రెడ్డి, మేడ్చల్ జిల్లా కార్యదర్శి డిజి.సాయిలుగౌడ్, పానుగంటి పర్వతాలు, జి.దామోదర్‌రెడ్డి, యం. ప్రవీణ్‌కుమార్‌గౌడ్, ధర్మేంద్ర, బోడ్డుపల్లి కృష్ణ, లక్ష్మణాచారి. సక్రునాయక్, సుబద్ర పాల్గొన్నారు.

# రక్షాబంధన్‌తో ఆర్టీసికి రూ.22.65 కోట్ల రాబడి

**హైదరాబాద్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త :** రక్షా బంధన్ పర్వదినం సందర్భంగా ఆర్టీసీ చరిత్రలో రికార్డు స్థాయిలో ఆదాయం సమకూరింది. రక్షా బంధన్ రోజున 40.92 లక్షల మందిని గమ్యస్థానాలకు చేరవేసినందున 22.65 కోట్ల రూపాయల మేర రెవెన్యూ వచ్చింది. గత ఏడాది రక్షా బంధన్ రోజున 21.66 కోట్ల రూపాయల మేర ఆదాయం రాగా, ఈ సారి అంత కంటే ఎక్కువగా దాదాపు కోటి రూపాయల వరకూ అదనంగా సమకూరింది. అలాగే గత ఏడాది ఇదే పండుగనాడు 35.54 లక్షల కిలో మీటర్లు తిరగ్గా, ఈసారి దానికంటే 1.23 లక్షల కిలోమీటర్లు అదనంగా 36.77 లక్షల కిలో మీటర్ల మేర బస్సులు తిరిగాయి. ఇక రాష్ట్రంలోని నల్లగొండ, సూర్యాపేట్, కోదాడ, గజ్వేల్, జనగామ తదితర 22 డిపోల్లో 100 శాతానికి పైగా ఆక్యుపెన్సీ రేషియో వచ్చింది. రాష్ట్రంలో రికార్డు స్థాయిలో అత్యధికంగా ఒక కిలోమీటరుకు 65.94 రూపాయల చొప్పున వరంగల్ 1 డిపో, 65.64 రూపాయల మేర భూపాపల్లి డిపో సాధించాయి.

# 6న రాష్ట్రీయ పోషణ్ మహాన్

నెల రోజులుపాటు పౌష్టికాహార లోపంపై అవగాహన

**హైదరాబాద్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త :** కేంద్ర మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 6వ తేదీన దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లోనూ రాష్ట్రీయ పోషణ్ మహాన్ కార్యక్రమాన్ని నిర్వహించాలని నిర్ణయించింది. నెల రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో ప్రత్యేకంగా తల్లిపాల విశిష్టత గూర్చి వివరించనుంది. పోషకాహార లోపం సవాళ్లను ఎదుర్కొనేందుకు గర్భిణులు, పాలిచ్చే తల్లులు, కౌమార బాలికలతో పాటు, 6 సంవత్సరాల లోపు వయసు ఉన్న పిల్లలకు పౌష్టికాహారాన్ని అందించడంలో పోషణ్ అభియాన్ కీలక పాత్ర పోషిస్తోంది. ఈ కార్యక్రమంలో భాగంగా మిషన్ పోషణ్ 2 అనే విధానాన్ని చేపట్టడం ద్వారా పోషకాహార లోపాన్ని నివారించడం దీని లక్ష్యంగా మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపింది. ప్రధానంగా సుపోషిత్ భారత్, శార్ భారత్, సశక్త భారత్ (పోషకాహార లోపం లేని భారత్, విద్యారంగం, సాధికార భారత్) అనే ఇతివృత్తంతో దేశ వ్యాప్తంగా పౌష్టికాహార అవగాహన పెంపొందించడం దీని లక్ష్యంగా వెల్లడించింది.

# నేటి నుంచి డబుల్‌బెడ్ డిగ్నిటీ ఇళ్ల పంపిణీ

- మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

**హైదరాబాద్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** నిరుపేదలు ఆత్మగౌరవంతో జీవించడానికి తెలంగాణ ప్రభుత్వం డబుల్ బెడ్ రూం ఇళ్లు నిర్మించి ఉచితంగా మొదటి విడత సెప్టెంబరు 2వ తేదీ నుంచి పంపిణీ చేస్తున్నట్లు మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. శుక్రవారం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మేయర్ గద్వాల విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్‌రెడ్డి, లెక్టర్ అనుదీప్ దురిశెట్టి, హౌజింగ్ ఓఎస్‌డి సురేష్‌లతో కలిసి బెడ్‌ఇళ్ల పంపిణీపై ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ మాట్లా డారు. హైదరాబాద్‌లోని ఎనిమిది లొకేషన్‌లలో సెప్టెంబరు 2వ తేదిన మంత్రులు, మేయర్, డిప్యూటీ స్పీకర్ ఇతర ప్రజాప్రతినిధులు 11,700 ఇళ్లను జిహెచ్ఎంసి పరిధిలో 24నియోజక వర్గాలకు చెందిన లబ్దిదారులకు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. డబుల్ బెడ్ రూం ప్లాట్లు లబ్దిదారుల సమక్షంలోనే లాటరీ ద్వారా కేటాయించనున్నట్లు తెలిపారు.




శుక్రవారం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్. వేదికపై మేయర్ గద్వాల విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్‌రెడ్డి తదితరులు

దేశంలో మరెక్కడా లేని విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి డబుల్‌బెడ్ రూం ఇళ్లు నిర్మించి ఇవ్వడం జరుగుతుందన్నారు. జిహెచ్ఎంసి పరిధిలో ఏడు లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారని, అందులో 95వేల మాత్రమే అర్హులుగా నిర్ధారించినట్లు తెలిపారు. వీరికి సంబందించిన వెరిఫికేషన్‌ను రెవెన్యూశాఖ చేపట్టిందన్నారు. మొదటి దఫాలో 11,700 మందికి డబుల్ బెడ్ రూం ఇళ్లను కేటాయింపు సమాచారాన్ని అందించామన్నారు. లబ్దిదారులను కేటాయింపు చేసిన లోకేషన్ తీసుకుని రావడానికి హైదరాబాద్ జిల్లా కలెక్టర్, ఎమ్మార్, నోడల్ ఆఫీసర్లు కో ఆర్డినేట్ చేస్తారన్నారు. లబ్దిదారులను కేటాయింపు చేసిన లోకేషన్లకు తీసుకుని రావడానికి హైదరాబాద్ జిల్లా కలెక్టర్, ఎమ్మార్వోలు, నోడల్ అధికారులు, కో ఆర్డినేట్ చేస్తారని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా హైదరాబాద్ నగరంలో వినూత్నంగా పేదవారికి పైసా ఖర్చు లేకుండా అన్ని మౌలిక సదుపాయాలతో డబుల్ బెడ్ రూం ఇళ్లు నిర్మించి ఇస్తుందన్నారు. డబుల్ బెడ్ రూం ఇళ్ల పథకం రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ డ్రీమ్ ప్రాజెక్టు అన్నారు. ఐడిహెచ్ కాలనీలో డబుల్ బెడ్ రూం ఇళ్లను సందరనఇశంచి అప్పటి గవర్నర్ నరసింహన్ ఢిల్లీలో ఐఎఎస్, ఐపిఎస్‌లకు ఇచ్చే క్వార్టర్స్ కంటే బాగున్నాయని కితాబు ఇచ్చారని గుర్తుచేశారు.
పది, పదిహేను రోజులకొకసారి మొత్తం నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇళ్లను పంపిణీచేస్తామన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరించి డబుల్ బెడ్ రూం ఇళ్లను కేటాయిస్తున్నామని తెలిపారు. వీటితో పాటు గృహలక్ష్మి పథకం కింద పేదవారికి ఇళ్లు కట్టుకునేందుకు రూ.3లక్షల రూపాయల ఆర్థిక సాయం చేస్తామన్నారు. గతంలో ఇందిరమ్మ ఇళ్లు ఇరుకుగా ఉండేవని, ప్రస్తుతం నిర్మిస్తున్న డబుల్ బెడ్ రూం ఇళ్లు విశాలంగా 560 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించి ఇస్తున్నట్లు తెలిపారు. గతంలో మురళీదర్‌బాగ్, ముషీరాబాద్, సనత్‌నగర్, సికిందరాబాద్, ఖైరతాబాద్, జుబ్లిహిల్స్, నెక్లెస్ రోడ్, అంబేడ్కర్ నగర్‌లలో డబుల్‌బెడ్ ఇళ్లను పారదర్శకంగా పంపిణీచేసినట్లు మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ తెలిపారు.

# మానసికవేదనతో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ఆత్మహత్య



రామచంద్ర (ఫైల్)

**హైదరాబాద్ (మైలార్‌దేవ్‌పల్లి), సెప్టెంబరు 1, ప్రభాతవార్త :** కుటుంబ కలహాలు కారణంగా వివాహం జరిగిన తొమ్మిది నెలలకే రాజమండ్రికి చెందిన ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ఇంట్లో ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన శుక్రవారం అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం... ఆంధ్రప్రదేశ్‌లోని రాజమండ్రికి చెందిన ఎం. రాజారావు కుమారుడైన రామచంద్ర (30) సాఫ్ట్‌వేర్ ఉద్యోగి. ఓ కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. అత్తాపూర్‌లోని మారుతినగర్‌లో రామచంద్ర ఉంటున్నాడు. రామచంద్రకు దాదాపు తొమ్మిది నెలలు క్రితం బంజారాహిల్స్‌కు చెందిన ప్రశాంతితో వివాహం జరిగింది. కాగా గత కొంత కాలం నుంచి భార్యభర్తలు మధ్య వివాదాలు జరుగుతున్నాయి. భార్య ప్రశాంతి బంజారాహిల్స్ లో ఉంటున్నది. కుటుంబ కలహాలతో తీవ్రమానసిక ఆవేదనకు గురైన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి రామచంద్ర శుక్రవారం మారుతినగర్‌లోని ఇంట్లో ఫ్యానుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని రామచంద్ర మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం ఉసా మ్రనియా మార్చురికి తరలించారు. రామచంద్ర బావ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని అన్ని కోణాలు నుంచి దర్యాప్తు చేస్తున్నారు.

# పాతబస్తీలో అక్రమంగా నివసిస్తున్న పాకిస్తానీయుడి అరెస్ట్

భార్య, కొడుకును కలవటానికి వచ్చి పోలీసులకు పట్టుబడిన నిందితుడు



కేసు వివరాలు వెల్లడిస్తున్న డిసిపి సాయిచైతన్య

**హైదరాబాద్ (చార్మినార్), సెప్టెంబరు 1, ప్రభాతార్త :** హైదరాబాద్ పాతబస్తీ కిషన్‌బాగ్‌లో అక్రమంగా నివాసం ఉంటున్న పాకిస్తాన్ యువకుడి(24)ని బహదూర్‌పుర పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుడు ఫయాజ్ అహ్మద్ వద్ద నుంచి విలువైన పలు డాక్యుమెంట్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వేరేవ్యక్తికి చెందిన బర్త్ సర్టిఫికేట్‌తో ఫయాజ్ అహ్మద్ ఆధార్‌కార్డు సంపాదిస్తున్న సమయంలో పోలీసులకు పట్టబడ్డాడు. దక్షిణ మండలం డిసిపి సాయిచైతన్య శుక్రవారం పురానీహవేలీలో ఫలక్‌నుమా ఎసిపి సుధాకర్, బహదూర్‌పుర పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ అనిల్‌కుమార్‌తో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేసు వివరాలను వెల్లడించారు. పాకిస్తాన్ దేశంలోని స్వాట్ గ్రామం, షాన్‌గల్ జిల్లా, ఖబర్ పంక్తూంఖ్వా ప్రాంతానికి చెందిన ఫయాజ్ అహ్మద్(24).. 2018లో దుబాయిలోని షార్జాకు జీవనోపాధి కోసం వెళ్లాడు. అక్కడ వస్త్ర పరిశ్రమలో పనిచేస్తున్నాడు.
కాగా హైదరాబాద్ పాతబస్తీ కిషన్‌బాగ్‌కు చెందిన నేహాఫాతిమా 2019లో షార్జాకు ఉపాధి కోసం వెళ్లింది. ఇద్దరికి పరిచయం ఏర్పడింది. ఫయాజ్ అహ్మద్ నేహాఫాతిమాకు మిలీనియం ఫ్యాషన్ పరిశ్రమలో ఉద్యోగం ఇప్పించాడు. 2019లో ఫయాజ్‌అహ్మద్ నేహా ఫాతిమాలు వివాహం చేసుకున్నారు. ప్రస్తుతం వారికి మూడేళ్ల కుమారుడు ఉన్నాడు. నేహా ఫాతిమా 2022 అక్టోబర్‌లో షార్జా నుంచి కిషన్‌బాగ్‌లోని తల్లిదండ్రుల వద్దకు వచ్చింది. ఫయాజ్ అహ్మద్ 2022వ సంవత్సరం నవంబరులో పాకిస్తాన్ నుంచి నేపాల్‌లోని ఖాట్మాండ్‌కు వచ్చాడు. అక్కడ నుంచి ఉత్తరప్రదేశ్ మీదుగా ఫయాజ్ అహ్మద్ హైదరాబాద్‌లోని కిషన్‌బాగ్‌కు వచ్చాడు. ఈ విషయంలో నేహా ఫాతిమా తల్లిదండ్రులైన షేక్‌జుబేర్, అఫ్జల్‌బేగం ఫయాజ్‌కు సహకరించారు. కిందటేడాది నవంబరు నుంచి ఫయాజ్‌అహ్మద్ ఎటువంటి పత్రాలు లేకుండా, అక్రమంగా కిషన్‌బాగ్‌లోని నంది ముస్లాయిగూడలో నివాసం ఉంటున్నాడు. కాగా ఫయాజ్‌అహ్మద్ నేహాఫాతిమా సోదరుడైన మహ్మద్‌గౌస్ పేరుతో ఆధార్ కార్డు ఇప్పించేందుకు జుబేర్‌షేక్, అఫ్జల్‌బేగం పథకం వేశారు. ఈ నేపథ్యంలోనే మాదాపూర్‌లోని ఆధార్ కేంద్రంలో జనన ధ్రువపత్రం సమర్పించారు. సమాచారం అందుకున్న బహదూర్‌పుర పోలీసులు పాకిస్తాన్ యువకుడైన ఫయాజ్ అహ్మద్‌ను అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుంచి గడువు ముగిసిన పాకిస్తాన్ పాస్‌పోర్టు, వీసా, సెల్‌ఫోన్, పాకిస్తాన్ గుర్తింపుకార్డు, బర్త్ సర్టిఫికెట్, విమానం టిక్కెట్లు, బస్‌టిక్కెట్లు, ఆధార్ ఎన్‌రోల్ ఫారం కాపీలను పోలీసులు సీజ్ చేశారు. ఈ కేసును బహదూర్‌పుర పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# అదానీ గ్రూపు ఆస్తులను జాతీయం చేయాలి

- సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు వి.ఎస్.బోస్ డిమాండ్

**హైదరాబాద్ (సైఫాబాద్), సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** ఆర్గనైజ్డ్ క్రైమ్ అండ్ కరప్షన్ రిపోర్టింగ్ ప్రాజెక్టు నివేదిక ప్రకారం ఆదానీ వ్యాపారంలో ఆనేక అవతవకలు, మోసాలు ఉన్నాయని తాజాగా వచ్చిన ప్రకటనల ద్వారా మరోసారి రుజువైందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు వి.ఎస్.బోస్ ఆరోపించారు. గతంలో హిండెన్‌బర్గ్ కూడా ఇలాంటి ఆరోపణలే చేసిన విషయం తెలిసిందేనని, ఆరోజు దేశంలో ప్రధాని నరేంద్రమోడీ అనుచరవర్గం, కుహనా దేశభక్తులు హిండెన్‌బర్గ్ నివేదించిన రిపోర్టు అన్యాయమని, హిండెన్‌బర్గ్ చేస్తున్న దాడి ఆదానీ సంస్థమీద కాదని ప్రకటిస్తూ ఆదానీ మీద దాడిచేస్తే అది ఇండియా మీద దాడి చేసినట్లేనని దేశవ్యాప్తంగా మహాగందరగోళం చేశారని ఆయన గుర్తుచేశారు. కాని వాస్తవంలో అదానీ కంపెనీల షేర్లు పడిపోవడం, అవి నేటికి కూడా కోలుకోని పరిస్థితి ఏర్పడటం వాస్తవమన్నారు. 2014లో మోడీ అధికారంలోకి వచ్చాక ఆదాని ఆస్తులు విష వృక్షంలాగా అక్రమంగా పెరిగిపోయాయని దానికి కేంద్రంలోని మోడీ ప్రభుత్వం పూర్తి సహకారం ఉందనడానికి ఆధారాలు ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు.
ఆస్ట్రేలియా దేశంలో ఆదానీ బొగ్గు సంస్థ చేసుకున్న ఒప్పందంలో మోడీ పాత్ర ఉన్నదనేది వాస్తవమని, ఆ ఒప్పందం అక్రమమని ఆస్ట్రేలియాలోని ప్రతిపక్ష పార్టీలు ప్రత్యక్ష ఆందోళనలు చేయడం కూడా ప్రపంచం గమనించిందని, ఆదేవిధంగా శ్రీలంకతో కుదుర్చుకున్న ఒప్పందంలో కూడా అక్రమాలు జరిగాయని అక్కడి విద్యుత్ శాఖ మంత్రి స్వయంగా వెల్లడించిన విషయం ప్రపంచ ప్రజలు మరిచిపోకముందే నేడు ఆర్గనైజ్డ్ క్రైమ్ ఆండ్ కరప్షన్ రిపోర్టింగ్ ప్రాజెక్టు భారత ప్రజల ముందుకు వచ్చిందన్నారు. ఆదానీకి పూర్తి అనుకూలంగా వ్యవహరిస్తున్న మోడీ తన అధికార పరపతిని ఉపయోగించి దేశంలో బొగ్గును ఎక్కువ ధరకైనసరే తప్పనిసరిగా కొనాలని ఆంక్షలు విధించి ఆదేశాలు జారీ చేసిందని ఆరోపించారు. ఆదానీ సరఫరా చేస్తున్న బొగ్గు భారతదేశంలోని కోల్ ఇండియా సంస్థ సరఫరా చేస్తున్న బొగ్గుకు టన్నుకు 100 రేట్లు ఎక్కువ ఖరీదైనప్పటికీ విద్యుత్ సంస్థలకు ప్రభుత్వ ఆదేశానుసారం తప్పనిసరిగా కొనాల్సిన పరిస్థితి ఏర్ప డిందన్నారు. దీనితో విద్యుత సంస్థలకు నష్టం ఆదానీ బొగ్గు సంస్థకు విపరీతమైన అక్రమ లాభాలు ఏర్పడ్డాయని దేశంలోగాని, విదేశాల్లోగాని ఆదానీ చేస్తున్న వ్యాపారాలన్నింటికి కేంద్రప్రభుత్వ సహకారం ఉన్నదనేది జగమెరిగిన సత్యమన్నారు.
2014 తరువాత ఆదానీ గ్రూపులు సంపాదించిన ఆస్తులన్నీ అక్రమ ఆస్తులేనని ప్రభుత్వం వాటిని జాతీయ చేయా లని బోస్ డిమాండ్ చేశారు. అతని అక్రమవ్యాపారాన్ని నిగ్గుతేల్చడానికి జాయింట్ పార్లమెంటరీ కమిటీ వేయాలని ఆదానీ వ్యాపారాలపై తీసుకున్న చర్య ఇతర కార్పొరేట్ సంస్థలకు వారు చేస్తున్న అక్రమాలకు హెచ్చరికగా ఉండేలా శిక్ష విధించాలని డిమాండ్ చేశారు.

# ఇంటర్ మొదటి సంవత్సరంలో అడ్మిషన్లకు 16 దాకా అవకాశం

ప్రైవేటు కాలేజీల్లో చేరితే లేట్‌ఫీజు రూ. 1000 చెల్లించాలి: ఇంటర్ బోర్డు కార్యదర్శి నవీన్‌మిట్టల్

**హైదరాబాద్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వం, ప్రైవేటు జూనియర్ కాలేజీల్లో 2023-24 విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో అడ్మిషన్లు పొందడానికి గడువును ఈ నెల 16 వరకు పొడిగించారు. అయితే ప్రభుత్వ, ప్రభుత్వరంగ జూనియర్ కాలేజీల్లో చేరే వారికి ఎటువంటి లేట్ ఫీజు వసూలు చేయ కూడదని.. ప్రైవేటు జూనియర్ కాలేజీల్లో చేరే వారికి రూ. 1000 లేట్ ఫీజు వసూలు చేయాలని ఇంటర్ బోర్డు కార్యదర్శి నవీన్ మిట్టల్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కాలేజీల్లో ఇంటర్ మొదటి సంవత్సరంలో అడ్మిషన్లకు ఆగస్టు 31 వరకు గతంలో అవకాశం కల్పించిన విషయం తెలిసిందే. అయితే రాష్ట్రంలో కొత్తగా ప్రభుత్వ జూనియర్ కాలేజీలను మంజూరు చేయడంతోపాటు.. నప్రభుత్వరంగ కాలేజీల్లో చేరే విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుందని భావించిన సర్కార్ అడ్మిషన్లకు ఈ నెల 16 వరకు పొడిగించినట్టు తెలుస్తోంది. ఇప్పటి వరకు రాష్ట్రంలో 4,92,873 మంది విద్యార్థులు ప్రభుత్వ, ప్రైవేటు కాలేజీల్లో చేరినట్టు అధికారులు తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో 83,177 మంది చేరగా.. ప్రభుత్వ గురుకులాల్లో 98,536 మంది చేరారు. ఇక ప్రైవేటు కాలేజీల్లో 3,11,160 మంది చేరారని ఇంటర్ బోర్డు అధికారులు తెలిపారు.

# ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

- సిపిఎస్‌ను రద్దు చేయాలి : ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, టిజెఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ప్రొ. కోదండరాం

**హైదరాబాద్ (ధర్నాచౌక్), సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** ఉపాధ్యాయుల సమస్యలు తక్షణమే రద్దు చేయాలని ఎమ్మెల్సీ టి.జీవన్‌రెడ్డి, తెలంగాణ జనసమితి వ్యవస్థాపక అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాంలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం పెన్షన్ విద్రోహదినం సందర్భంగా ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యూఎస్‌పీసీ) ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహించారు.
ఈ ధర్నాకు వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కూడా సీపీఎస్‌ను రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని, జూలై ఒకటి నుండి ఉపాధ్యాయుల మధ్యంతర భృతి ప్రకటించాలని అన్నారు. ఉపాధ్యాయుల చేస్తున్న న్యాయపోరాటానికి అండగా ఉండి, సమస్యలు పరిష్కా రానికి తమవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. స్టీరింగ్ కమిటీ సభ్యులు కే.జంగయ్య, అశోక్ కుమార్, ఎం.సోమయ్య, చావరవి మాట్లాడుతూ ఉపాధ్యాయుల బదలీలు, పదోన్నతుల కోడ్‌ను రూపొందించాలని, భాషా పండితులు, వ్యాయామ ఉపాధ్యాయులకు పదోన్నతుల్లో ఇతర స్కూల్ అసిస్టెంట్స్‌తో సమానంగా సీనియారిటీకి రక్షణ కల్పించాలని, జూనియర్ లెక్చరర్ పోస్టుల్లో స్కూల్ అసిస్టెంట్స్ కు 40శాతం ప్రమోషన్ కోటాను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 317 అమలు కారణంగా స్థానికతను కోల్పోయిన ఉపాధ్యాయులు, ఉద్యోగులను వారి స్వంత జిల్లాలు, జోన్లకు బదిలీ చేయాలని, 317 అమలు అనంతరం బ్లాక్ చేసిన 13 జిల్లాల స్పౌజ్ బదలీలు తక్షణమే నిర్వహించాలని డిమాండ్ చేశారు.
గురుకుల ఉపాధ్యాయులకు పనిభారానికి తగిన విధంగా వేతనాలు అమలుచేయాలని, కేజీబీవీ, యూ ఆర్ఎస్, సమగ్రశిక్ష, గురుకులాలు, ఆశ్రమపాఠశాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. భారతదేశ అవస రాలకు అనుగుణంగా లేని నూతన జాతీయ విద్యావిధానం-2020ను రద్దుచేసి, భారత రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా లౌకిక, ప్రజాస్వామిక, శాస్త్రీయ విలువలతో కూడిన ప్రత్యామ్నాయ విద్యా విధానం ప్రవేశపెట్టాలని, దేశ వ్యాప్తంగా విద్యా సంస్థలలో ఖాళీగా ఉన్న పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి, విద్యారంగంలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని, లేనిపక్షం పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.
ఈ మహాధర్నాకు ప్రొఫెసర్ హరగోపాల్ హాజరై మద్దతు తెలుపగా టీపీఏఆర్‌ఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.కృష్ణమూర్తి, టిఎస్‌సి పిఎస్‌టి ఇఎ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దాముక కమలాకర్, చీటి భూపతిరావు, యుఎస్‌పిసి సభ్యులు, వివిధ జిల్లాల నుండి వచ్చిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మహాధర్నాలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్సీ టి.జీవన్‌రెడ్డి

# చంద్రబాబుకు ఐటి నోటీసులు

## సబ్‌కాంట్రాక్టుల ద్వారా రూ.118 కోట్లు అందుకున్నారని అభియోగాలు



**విజయవాడ,సెప్టెంబర్1, ప్రభాతవార్తప్రతినిధి:** చంద్ర బాబుకు ఆదాయపన్నుశాఖ నోటీసులుజారీ చేసిం ది. ఇన్ఫ్రా సంస్థల సబ్ కాంట్రాక్టుల ద్వారా చం ద్రబాబు రూ.118కోట్లు తీసుకున్నారనే అభియో గాలు ఉన్నాయి.టీడీపీ ప్రభుత్వ హయంలో బోగస్ సబ్ కాంట్రాక్టు సంస్థల ద్వారా చంద్ర బాబు ముడుపులు పొందినట్లు ఆరోపణలు న్నాయి. షాపూర్ జి పల్లోంజీ కంపెనీ ప్రతినిది మనోజ్ వాసుదేవ్ పార్థసాని ఇంట్లో ఐటీ శాఖ చేసిన తనిఖీల్లో చంద్రబాబు పాత్ర ఉన్నట్లు కథ నాలు ప్రచారంలోకి వచ్చాయి.బోగస్ కాంట్రా క్టులు,వర్క్ఆర్డర్ల ద్వారా నగదుపరంగా అవకత వకలు జరిగినట్లు మనోజ్ వాసుదేవ్ స్వయంగా ఒప్పుకున్నట్లు సమాచారం.ఇందులో చంద్రబాబు కార్యదర్శి శ్రీనివాస్ పేరు వినపడింది. ఈ క్రమం లో ఇన్ఫ్రాస్ట్రక్చర్‌సంస్థల నుంచి వచ్చిన వెల్లడికానీ ఆదాయంగా ఎందుకు పరిగణించకూడదని చం ద్రబాబును ఐటిశాఖ ప్రశ్నించింది.దీనిపై చం ద్రబాబు అభ్యంతరాలు తెలపగా ఐటి శాఖ తిరస్కరించింది.ఆగస్టు4న హైదరాబాద్‌లోని ఐటీ సెంట్రల్ సర్కిల్ కార్యాల యం సెక్షన్ 153సి కింద చంద్రబాబుకు నోటీసులు జారీ చేసినట్లు సమాచారం.ఈ నోటీ సులకు చంద్రబాబు నుంచి స్పందన లేకుండా ఐటి శాఖ తాజాగా తాఖీదులు ఇచ్చిందం టు న్నారు.ఈ అంశంపై వైకాంగ్రెస్ పార్టీనేతలు చం ద్రబాబుపై విమర్శలు గుప్పిస్తున్నారు. ట్విటరు వేదికపై వైకాంగ్రెస్ పార్లమెంటరీ నేత విజ యసాయిరెడ్డి చంద్రబాబుపై తీవ్ర ఆరో పణలు చేసారు.అధికారంలో ఉన్నప్పుడు చం ద్రబాబు గారు ముడుపులు మింగేసి, కమీషన్లు కొట్టేసారని ఆరోపించారు.ఐటీ నోటీసులు రాకుండా అడ్డు పడాలనుకున్నా కుదర్లేదు అన్నారు. అడ్డంగా బుక్కయిన బుకాయించడం బాబుగారి నైజం అని ట్వీట్ చేసారు.చంద్రబాబుకు ఐటి నోటీసు అం శంపై టీడీపీ వర్గాల ఎటువంటి వ్యా ఖ్యానాలు చేయలేదు.చంద్రబాబుకు నోటీసులు జారీ చేసి నట్లు ఐటి శాఖాధికారవర్గాలు స్పష్టం చేసాయి. చంద్రబాబు ఐటీ నోటీసు జారీ అం శంపై ఇప్ప టికే జాతీయ పత్రికలు కీలక కథనాలు ప్రచు రించినట్లు వైకాంగ్రెస్‌పార్టీ వర్గాలు వ్యాఖ్యా నిస్తు న్నాయి.

## ఐటి నోటీసులపైనా చంద్రబాబు స్టే తెచ్చుకోగలరా?

### లోకేష్ ఏమంటాడో !: ఎపి మాజీమంత్రి పేర్ని నాని

**విజయవాడ,సెప్టెంబరు1,ప్రభాతవార్తప్రతినిధి:** చంద్రబాబు అవినీతి జాతీయ స్థాయిలో బట్టబయలైందని మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య(నాని) వ్యా ఖ్యానించారు.ఆయన అమరావతి పేరుతో డబ్బులు కొట్టేసింది నిజం కాదా?, చంద్రబాబు గుట్టు అంతా ఐటి బయటపెట్టిందన్నారు. ప్రజల ఆస్తిని చం ద్రబాబు ఎలా కొట్టేస్తాడనేది ఒక జాతీయ దిన పత్రిక బహిర్గతం చేసిందన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ 2016 నుంచి చంద్రబాబు బాగోతం ఇప్పుడు బయటకు వచ్చిందన్నారు.ఇన్‌ఫ్రా సంస్థల సబ్ కాంట్రాక్ట్‌లతో రూ.118 కోట్లు ఆయన ముడుపులు తీసుకున్నారన్నారు. తన పీఏ శ్రీనివాస్ ద్వారా చంద్రబాబు ముడుపులు తీసుకున్నారన్నారు. రాజధాని అమరావతి పేరుతో దోపిడి జరిగిందన్నారు.ఈ ముడపులు బాగోతంపై ఐటీ నోటీసులు ఇచ్చిందన్నారు.చంద్రబాబుకు మనోజ్ పార్థసాని ముడపులు ఇచ్చినట్లు తేలింది. ఈ ముడుపులను దాచి ఉంచిన ఆదాయంగా ఎందుకు పరిగణించకూడదన్నారు.ముఖ్యమంత్ర వైఎస్ జగన్మోహనరెడ్డి ఢిల్లీ వెళ్ళినప్పుడల్లా తప్పుడు ప్రచారం చేస్తు న్నారు.చంద్రబాబుకు ఐటీ నోటీ సులపై ఆయ న అనుకూల మాధ్యమాలు స్పందించ వన్నారు. చంద్రబాబు గుట్టురట్టు చేసిన జాతీ య మీడియాపై ఆయన కుమారుడు నారా లోకేష్‌గాని, ఆయన గాని పరువు నష్టం దావా వేయగలరా? అన్నారు. ఎమ్మెల్సీ పోతుల సునీతపై నారా లోకేష్ ఇష్టానుసారం మాట్లాడారన్నారు, మాటలు జాగ్రత్తగా మాట్లాడండి అని హెచ్చరించారు. లోకేష్ ముందు పాదయాత్రను ఆపి తనతండ్రి అవినీతిపై మాట్లాడాల న్నారు. నేరాలుచేయడంలోను, తెలివిగా సంబంధిత కేసులపై స్టేలు తెచ్చు కోవడం చంద్రబాబుకు ఆనవాయితీ అన్నారు.ఐటీ నోటీసుల విషయంలో స్టేను తెచుకోగలననే దీమా చంద్రబాబు ఉండవచ్చునన్నారు.అది నిజమా? సాధ్యమాఅన్నారు. వ్యవస్థలను మెనేజ్ చేయడంలో ఆయన దిట్టఅన్నారు.



# కాంగ్రెస్ పార్టీ డిక్లరేషన్ పచ్చిబూటకం

● మంత్రి కొప్పుల ఈశ్వర్



శుక్రవారం బిఆర్ఎస్ ఎల్పీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతున్న సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 1:** ఎన్నికలకు ముందు దళితులను,గిరిజనులను కాంగ్రెస్ డిక్లరేషన్ పేరిట మభ్య పెట్టేందుకు ప్రయత్నిస్తుందని సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ విమర్శించారు. శుక్రవారం బిఆర్ఎస్ ఎల్పీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. దేశంలో 40 కోట్ల మందికి పైగా దళిత,గిరిజనులు ఉన్నారని, 50 సంవత్సరాలకు పైగా దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ దళిత,గిరిజనులను మోసం చేసిందని మండిపడ్డారు. కాంగ్రెస్ మాటలు నమ్మేందుకు దళిత,గిరిజనులు అమాయకులు కారన్నారు. ఏఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే ఎస్సీ,ఎస్టీ డిక్లరేషన్ తెలంగాణలో కాకుండా కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో దేశ వ్యాప్తంగా ఈ డిక్లరేషన్ విడుదల చేయాల్సి ఉండేదన్నారు.

ఇప్పుడు డిక్లరేషన్ పేరుతో హడావుడీ చేస్తున్నా ఆ పార్టీ.. ఇన్నేళ్లు ఈ పథకాలు అమలు చేయాలనే ఆలోచన ఎందుకు రాలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ హయాంలో దళిత,గిరిజన విద్యార్థుల కోసం రెసిడెన్షియల్ పాఠశాలలు, కాలేజీలు ఎన్ని పెట్టారో లెక్క చెప్పాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం మొత్తం 1006 రెసిడెన్షియల్ స్కూల్స్ పెట్టిందని స్పష్టం చేశారు. ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థల్లో దళిత,గిరిజనులకు అడ్మిషన్లు దొరుకుతున్నాయంటే అది రెసిడెన్షియల్ విద్యా ఫలితమేనని గుర్తు చేశారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో దళిత బంధు లాంటి పథకం ఎందుకు లేదని ప్రశ్నించారు.

# ఉచిత మందులు అక్రమంగా విక్రయం..

## రూ.లక్షల మందులు సీజ్ చేసిన డ్రగ్ కంట్రోల్ అధికారులు

**హైదరాబాద్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** పేద, సామాన్య ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఉచితంగా మందులను సరఫరాచేస్తున్న అక్రమంగా అమ్ముకుంటున్న సంఘటన సికింద్రాబాద్‌లో చోటుచేసుకుంది. నార్కోటిక్ డ్రగ్ కంట్రోల్ అధికారులు తెలిపిన వివరాలు ప్రభుత్వం అందించే ఉచిత మందులను అక్రమంగా అమ్ముతున్న సికింద్రాబాద్‌లోని వారాసిగూడ హెల్త్ ఫస్ట్ మెడికల్ షాప్‌ను మూసివేశామని తెలిపారు.
ఈ షాపులో దాదాపు రూ.2లక్షల విలువలగల అక్రమ మందులను సీజ్ చేసినట్లు తెలిపారు. పక్కా సమాచారం ప్రకారం మెడికల్ షాప్‌పై దాడులు చేసిన అధికారులు ప్రభుత్వం ఉచితంగా ఇచ్చేమందులను అక్రమంగా మెడికల్ షాపులో నిలువ చేసి. అమ్ముతున్నట్లుగా గుర్తించామని డ్రగ్‌కంట్రోల్ అధికారి గోవింద్ తెలిపారు.
ఈ షాపులో దాదాపు రూ.2లక్షల విలువైన మందులను నిల్వ చేసి విక్రయిస్తున్నట్లు వివరించారు. అయితే ఈ మందులను ఎక్కడ నుంచి తీసకొస్తున్నారనే కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. అక్రమ డ్రగ్‌రహిత తెలంగాణ సాధించడమే లక్ష్యంగా తాము దాడులు నిర్వహించినట్లు పేర్కొన్నారు.

# తెలంగాణలో 31శాతం పెట్రోల్ ధరలు ఎక్కువ

### రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ కోతలు

### బిజెపి మాజీ ఎమ్మెల్యే ఎన్‌విఎస్ఎస్ ప్రభాకర్

**హైదరాబాద్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలోనే డీజిల్, పెట్రోల్ ధరలు 31.4శాతం ఎక్కువగా ఉన్నాయని బిజెపి మాజీ ఎమ్మెల్యే ఎన్‌విఎస్ఎస్ ప్రభాకర్ అన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. పెట్రోల్, డీజిల్ పెరిగాయని గగ్గోలు పెడుతున్నారని, తాము అధికారంలోకి వస్తే మూడొందలు, నాలుగొందు తగ్గిస్తామని ప్రకటనలు చెప్పుకుంటూ వచ్చారన్నారు. రక్ష బంధన్ సందర్భంగా ప్రధాని ఎల్‌పిజి సిలిండర్‌పై రూ.200, ఉజ్వల యోజన పొదుపు కింద రూ.400 తగ్గించిందన్నారు. ధరలు తగ్గిస్తామని చెప్పుకుంటూ వస్తున్న కాంగ్రెస్, అధికారంలో ఉన్న రాష్ట్రాలలో ఎందుకు తగ్గించడంలేదని ప్రశ్నించారు. ధరలు పెరిగినప్పుడు గగ్గోలు పెట్టిన ముఖ్యమంత్రి కెసిఆర్, ప్రధాని ఇంత పెద్ద మొత్తంలో ధరలు తగ్గిస్తే ఎందుకు స్పందించడం లేదన్నారు. రాష్ట్రంలో విద్యుత్ వ్యవస్థ, ఈ రాష్ట్రంలో నేనున్నంత వరకు విద్యుత్ కోతలు ఉండవని ప్రకటించారని, కానీ ప్రతి రోజు కరెంటు కోతలు, యధాతథంగా ఉన్నాయని అన్నారు. యూనిట్ పరంగా మరేవిధంగా చూసినా ఈ మేరకు తెలంగాణ రాష్ట్రంలోనే విద్యుత్ చార్జీలు అధికంగా ఉన్నాయి. ఇవనిన మీకు తెలియకుండానే జరుగుతున్నాయని అంటూ ప్రశ్నించారు. ఆస్తిపన్ను, ఇంటిపన్ను వృత్తిపన్ను పనుల పేరుతో జిహెచ్ఎంసి పరిధిలో ఉన్న ప్రతిదానిపై అధిక మొత్తంలో వసూలుచేస్తున్న రాష్ట్రం తెలంగాణ అని ఆరోపించారు.

# పెరిగిపోతున్న విషజ్వరాలను అరికట్టాలి

● తక్షణమే ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సిపిఎం డిమాండ్

**హైదరాబాద్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పెరిగిపోతున్న విషజ్వరాలను అరికట్టాలని సీపీఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో విష జ్వరాలు విజృంభిస్తున్నాయని, తీవ్రమైన జ్వరంతోపాటు ఒళ్ళు నొప్పులు, జలుబు, దగ్గులతో ప్రజలు బాధపడతున్నారని.. ఫ్లూ, డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ తదితర జ్వరాలతో ఆసుపత్రులకు జనం క్యూ కడుతు న్నారని సీపీఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఆవేదన వ్యక్తం చేశారు. స్థానికంగా వైద్యం అందుబాటులో లేకపోవడంతో ఆర్ఎంపిలు, ప్రైవేటు డాక్టర్లు, ప్రైవేటు డయాగ్నస్టిక్ సెంటర్లకు వెళ్లడంతో డబ్బులు విపరీతంగా ఖర్చు అవుతున్నాయని అన్నారు.
ఏజెన్సీ ప్రాంతాల్లో కూడా వైరల్ జ్వరాలతో పెద్ద ఎత్తున ప్రజలు మంచాన పడుతున్నారని.. సీజనల్ వ్యాధులకు ప్రజలు గురికాకుండా ముందస్తుగా తీసుకోవల్సిన చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు. గ్రామస్థాయిలో పనిచేస్తూ ప్రజలకు అందుబాటులో ఉండే ఏఎన్ఎంలు గత 15 రోజులుగా సమ్మెలో ఉండ టంతో పర్యవేక్షణతో పాటు వైద్యం అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పీహెచ్‌సీల్లో టెస్టులు చేయించుకున్నప్పటికీ రిపోర్టులు రావడానికి 3, 4 రోజుల సమయం పడుతుందని ఈ లోగా డెంగ్యూలాంటి జ్వరాల బారిన పడటంతో రక్తంలోని ప్లేట్‌లెట్స్ పడిపోవడంతో ప్రమాదకర స్థితికి వెళుతున్న సంఘటనలు రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో జరుగుతున్నాయని తమ్మినేని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో మరీ ముఖ్యంగా గిరిజన ఏజెన్సీ ప్రాంతాల్లో కనబడుతున్నాయని.. అవసరమైతే కొన్ని ప్రాం తాలకు డాక్టర్ల బృందాన్ని పంపించి వైద్యం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే ప్రభుత్వ యంత్రాంగాన్ని సమాయత్తం చేసి అవసరమైన చర్యలు చేపట్టాలని.. సంచార వైద్యశాలల ద్వారా ప్రజలకు వైద్యం అందుబాటులో ఉంచాలని తమ్మినేని వీరభద్రం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# జిఎస్టీ రాబడులు రూ.1.6 లక్షల కోట్లు



న్యూఢిల్లీ, సెప్టెంబరు 1: జిఎస్టీ వసూళ్లు ఆగస్టుమాసంలో కూడా ఒకటిన్నర లక్షలకోట్లను అధిగమించాయి. గత నెలలో 1.6 లక్షలకోట్ల జిఎస్టీ వసూల యిందని కేంద్రం ప్రకటించింది. గత ఏడాది ఆగస్టుతో పోలిస్తే జిఎస్టీ ఆదాయం 11శాతంపెరిగింది. 2022 ఆగస్టులో 1.43 లక్షలకోట్లమేర జీఎస్టీ వసూళ్లు నమోదయ్యాయి. దేశీయ లావాదేవీలకు సంబంధించి జీఎస్టీ 14శాతంపెరిగిందని కేంద్ర రెవెన్యూ కార్యదర్శి సంజయ్ మల్హోత్రా వెల్లడించారు. జీఎస్టీ ఆదాయం రూ.1.6 లక్షలకోట్లు దాటడం వరుసగా ఇది మూడోసారి. గత ఏప్రిల్‌లో జీఎస్టీ రూ.1.87 లక్షలకోట్లరూపాయలవరకూ వసూలుకాగా జీఎస్టీ ప్రవేశపెట్టిన తర్వాత ఇదే అత్యధిక గరిష్టస్థాయి వసూళ్లుగా నమోదయింది. కాగా జీఎస్టీ రాబడులు జూన్‌త్రైమాసికంలో 11శాతంపెరిగాయి. జిడిపి నిష్పతితో పోలిస్తే 1.3శాతం కంటే ఎక్కువగా ఉందని మల్హోత్రా చెప్పారు.

# అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులు దరఖాస్తు చేసుకోండి

### 4వ తేదీ నుంచి 10వ తేదీ వరకు స్వీకరణ

### బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ప్రకటన

**హైదరాబాద్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త :** రాష్ట్రంలో రానున్న శాసనసభ ఎన్నికలలో పోటీచేసే అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సూచించారు. పోటీ చేసే అభ్యర్థులు వివరాలతో కూడిన దరఖాస్తులను 4వ తేదీ ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు స్వీకరించాలని నిర్ణయం తీసుకున్నట్లు కిషన్‌రెడ్డి వెల్లడించారు. ఈనెల 4వ తేది నుంచి 10వ తేది వరకు ఆసక్తి ఉన్న అభ్యర్థులు నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ మేరకు శుక్రవారం రాత్రి బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలకు ప్రతి పార్టీ సన్నద్ధం అవుతోంది. ఇప్పటికే అధికారంలో ఉన్న బిఆర్ఎస్ అభ్యర్థుల టిక్కెట్లను దాదాపుగా ఖరారు చేసింది.



ప్రతిపక్ష పార్టీ కాంగ్రెస్ అభ్యర్థుల నుంచి దరఖాస్తు స్వీకరణ ప్రక్రియ ఇటవలే పూర్తి చేసింది. తాజాగా బిజెపి కూడా టికెట్‌కు ఆశావాహుల నుంచి దరఖాస్తు స్వీకరణకు ప్రకటన విడుదల చేసింది. అభ్యర్థులు తమ వ్యక్తిగత వివరాలతో దరఖాస్తు చేసుకోవచ్చని పార్టీ వర్గాలు తెలిపాయి.

## నిజామాబాద్ పోలీసు కమిషనర్‌గా సత్యనారాయణ

**హైదరాబాద్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** నిజామాబాద్ కమిషనరేట్ నూతన పోలీసు కమిషనర్‌గా రాచకొండ జాయింట్ సిపిగా వున్న వి.సత్యనారాయణ నియమితుల య్యారు. ఈ మేరకు సర్కారు శుక్రవారం రాత్రి ఆదేశాలు జారీచేసింది. గ్రూప్ వన్ అధికారిగా పోలీసు శాఖలో చేరి అంచలంచలుగా ఎదిగిన సత్యనారాయణ ఇంతకు ముందు దక్షిణ, పశ్చిమ మండలాలకు డిసిపిగా రామగుండం, కరీంనగర్ కమిషనర్‌గా పనిచేశారు. నిజామా బాద్ కమిషనర్ పోస్టు కొన్ని నెలలుగా ఖాళీగా వుంది. ఇక్క డ కమిషనర్‌గా పనిచేసిన నాగరాజు పదవీ విరమణ చేసిన తరువాత ఆయన స్థానంలో ఇంతవరకు ఎవరినీ నియమించలేదు. ప్రస్తుతం నిర్మల్ జిల్లా ఎస్పి ప్రవీణ్‌కుమార్ ఇన్‌ఛార్జిగా వ్యవహరిస్తున్నారు.



నిజామాబాద్ సిపిగా నియమితులైన సత్యనారాయణ

# రేవంత్, తుమ్మల బెంగళూరు బాట

### తాజా పరిస్థితిపై డికెతో చర్చించనున్న నేతలు

### పూర్తిగా తేలని షర్మిల వ్యవహారం

**హైదరాబాద్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** కాంగ్రెస్‌లో తుమ్మల నాగేశ్వరావు, వైఎస్ షర్మిల చేరిక పీటముడిగా మారింది. తుమ్మల కాంగ్రెస్‌లో చేరుతారా షర్మిల పార్టీవిలీనం చేస్తారా అనే అంశంపై అనిశ్చితి కొనసాగు తూనే వుంది. తెలంగాణ కాంగ్రెస్ రిమోట్ బెంగూళూర్‌లో వుండటంతో తుమ్మల నాగేశ్వరావు చేరిక, షర్మిల చేరిక పార్టీ విలీనం అంశం స్పష్టత రావడానికి తెలంగాణ నాయకత్వం కర్నాటకవైపు పరుగులు పెట్టాల్సి వస్తున్నది. ఖమ్మం జిల్లా మీదుగా బిఆర్ఎస్‌పై యుద్ధం మొదలు పెట్టడానికి కాంగ్రెస్ చేస్తున్న ఎత్తుగడలు తాజాగా కాంగ్రెస్ వర్గపోరుకు దారి తీస్తున్నది.తుమ్మల నాగేశ్వరరావు ఇంటికి రేవంత్ వెళ్ళి ఆహ్వానించడం కాంగ్రెస్ లో ఒక వర్గానికి సుతరాము నచ్చడంలేదు. షర్మిల రాక రేవంత్‌రెడ్డి వర్గం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నది. మరో వర్గం వైఎస్ఆర్ బిడ్డగా ఆమె రాకను స్వాగతిస్తున్నది. తాజాగా టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరావు కలిసి బెంగుళూరు వెళ్ళారు. అక్కడ కర్నాటక ఉపముఖ్యమంత్రి డికె శివకుమార్ తో భేటి కానున్నారు. తుమ్మల నాగేశ్వరావు కాంగ్రెస్ పార్టీలో చేరిక దాదాపు ఖరారు కావడంతో ఈ ముగ్గురు భేటి సర్వత్రా ఆసక్తి నెలకొంది. మరోవైపు తుమ్మల పాలేరు టికెట్టు ఆశిస్తున్నారు. ఇదే పాలేరు టికెట్టు షర్మిల కూడా ఆశిస్తున్నారు. బిఆర్ఎస్ టికెట్టు నిరాకరించడంతో తుమ్మలనాగేశ్వరావు ఖమ్మం జిల్లాలో ఆగస్టు 26న ఖమ్మంలో భారీ ర్యాలీతీశారు. ప్రజల కోసం రాజకీయాలకు దూరంగా వుండనని ఎన్నికల్లో పోటీ చేస్తానని చెప్పడం తో ఖమ్మం రాజకీయాలు వేడెక్కినాయి. ఆయన స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తారని రాజకీయవర్గాల్లో చర్చకొనసాగింది. అయితే గురువారం రేవంత్‌రెడ్డి తుమ్మల ఇంటికి వెళ్ళి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. ఏఐసిసి జిల్లా ముఖ్యనాయకుల అనుమతితోనే తుమ్మలను కలిసానని రేవంత్ వివరించారు. ఇది ఇలా వుండగా వైఎస్ఆర్ తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల గురువారం సోనియాగాంధీని కలిసినారు . ఆమెపార్టీలో చేరిక పార్టీ విలీనంపై ఇంకా స్పష్టత తీసుకొని రావడానికి ఈ బెంగుళూరు ప్రయాణం ఒక వారధిగా మారన్నది.అక్కడ ఈ అంశం కూడా చర్చలో వస్తుందని అంతాభావిస్తున్నారు. గురువారం వైఎస్సార్ టిపిసి అధ్యక్షురాలు సోనియాగాంధీని రాహూల్ గాందీని కలిశారు.

**వైఎస్ఆర్ కుమార్తెగా షర్మిల కాంగ్రెస్‌లోకి : భట్టీ**

శుక్రవారం తిరుమల దర్శించుకున్న సిఎల్పీ నేత భట్టీ విక్రమార్క మాట్లాడు తూ బిఆర్ఎస్ బిజెపికి బీటీమ్ అని అభివర్ణించారు. దశాబ్దకాలంగా తెలం గాణ ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. దేశంలో ఉచిత కరెంటు ఇచ్చింది కాం గ్రెస్‌యేనని రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధిస్తుంది.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పాటుచేస్తుందన్నారు. కాంగ్రెస్‌లోకి షర్మిల రాకపై సంతృప్తిని వ్యక్తంచేశారు. కాంగ్రెస్ తుమ్మల, షర్మిలరాకతో రెండువర్గాలుగా విడిపడ్డాయి.

# తెలుగు భాషానిలయం ఔన్నత్య రక్షణ బాధ్యత యువతదే

● ప్రభుత్వ సలహాదారు కె.వి.రమణాచారి

● వైభవంగా శ్రీకృష్ణదేవరాయ తెలుగు భాషానిలయం వ్యవస్థాపక దినోత్సవాలు



స్మారక, సాహితీ పురస్కార గ్రహీతలతో రమణాచారి, శంకరరావు, ఉడయవర్లు తదితరులు

**హైదరాబాద్ (నాంపల్లి), సెప్టెంబరు 1, ప్రభాతవార్త :** 130 సంవత్సరాల శ్రీకృష్ణ దేవరాయ తెలుగు భాషానిలయం ఔన్నత్యాన్ని కాపాడి నిలబెట్టాల్సిన బాధ్యత నేటి విద్యార్థులు, యువత, వారి ఉపాధ్యాయులపైనే ఉందని తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి అన్నారు. ఎన్ని గ్రంథాలయాలున్నా వారి పరిస్థితి, నిర్వహణ, భవితవ్యం అనుకున్నంత బాగాలేదని, సాంకేతికంగా ఎంత అభివృద్ధి చెందిన కావాల్సినవన్నీ గూగుల్ తదితరాల్లో కనిపించినా గ్రంథాల యాల్లో కనిపించిన, చదివిన వాటికి ఏమాత్రం సాటిరావని రమణాచారి స్పష్టం చేశారు. రావిచెట్టు లక్ష్మీనరస్సమ్మ ఈ సంస్థకు ఎంతగొప్పనో తెలుగు సాహిత్య చరిత్రకు చక్రవర్తుల లక్ష్మీనరస్సమ్మ అంత మహోన్నతులని ఆమె పురస్కారం ఈమెకివ్వడం; అలాగే దాశరథి పురస్కారం నాళేశ్వరంకు ఇవ్వడం చాలా ఆనందంగా ఉందని వారికి శుభాకాంక్షలు తెలిపారు. చివరిగా ఈ భాషానిలయం తెలుగుజాతికి చెందిన సాహితీమూర్తుల, వాగ్గేయకారుల, రచయితల, కవుల, గ్రంథాలయోద్యమకారుల ఫోటోలను సేకరించి ప్రదర్శించాల్సిన అవసరం ఉందని, అవి విద్యార్థులకు యువతకు ఉపయుక్తంగా ఉంటాయని సూచించారు.
కోఠిలోని శ్రీకృష్ణదేవరాయ తెలుగు భాషానిలయం వ్యవస్థాపక దినోత్సవం రావిచెట్టు రంగారావు సభామందిరంలో భాషానిలయం ఉపాధ్యక్షుడు కె.చంద్రప్రకాశరావు సభాధ్యక్షతన వైభవంగా జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథి తెలంగాణ ప్రభుత్వ సలహాదారు, గౌరవ కార్యదర్శి టి.ఉడయవర్లు, విశిష్ట అతిథులు రాష్ట్ర గ్రంథాయల పరిషత్తు చైర్మన్ అయాచితం శ్రీధర్, రమాదేవి, గౌరీశంకర్ తదితరులతో కలిసి శ్రీమతి రావిచెట్టు లక్ష్మీనరస్సమ్మ స్మారక పురస్కారం సుప్రసిద్ధ రచయిత్రి చక్రవర్తుల లక్ష్మీనరస్సమ్మకు, మహాకవి దాశరథి కృష్ణమాచార్య సాహితీ పురస్కారం ప్రముఖకవి డా. నాళేశ్వరం శంకరంలను ఘనంగా సత్కరించి ప్రదానం చేశారు. అనంతరం భాషానిలయం నిర్వహించిన వ్యాసరచన తదితర పోటీల్లో విజేతలకు బహుమతులను అందజేసి అభినందించి ఆశీర్వదించారు.
ఈ సందర్భంగా తెలుగుభాషాభివృద్ధి, సంస్కృతికి పట్టుగొమ్మగా సంస్థ 1901 సెప్టెంబరు 1న ప్రారంభింపబడి ఆలనాపాలనా తెలియని తెలుగువాళ్ల కాళ్లకు పారాణి అద్దింది ఇక్కడేనని, ఎంతోమంది తెలుగుబిడ్డలు సుప్రసిద్ధ మేధావులుగా, కవి పండితులుగా భాసిల్లింది ఇక్కడనుండేనని, రావిచెట్టు రంగారావు భవనంలో ఆవిర్భవించి వ్యవస్థాపసకుల ఆశయాలకు అనుగుణంగా తెలుగు ఉద్యమానికి జయపతాకగా ఎగిరి శిఖరాయమానంగా నేటికీ నిలిచే ఉందని స్వాగతోపన్యాసంలో టి.ఉడయవర్లు వివరించారు.
అయాచితం శ్రీధర్ రావిచెట్టు దంపతులు రంగారావు, లక్ష్మీనరస్సమ్మల సహకారంతో ప్రారంభమైన భాషానిలయం, వారు మరికొంతకాలం బతికుంటే గ్రంథాలయోద్యమం కొత్తపుంతలు తొక్కివుండేదని అభిప్రాయపడ్డారు. ఎందరో మహామహులు కాలుమోపిన ఈ భాషానిలయం ఒక గొప్ప దేవాలయమని, గ్రంథాలయ చరిత్రకు సాక్ష్యం నిలిచిన శ్రీకృష్ణదేవరాయ భాషానిలయంను సంరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు.

## జోనల్ కార్యాలయంలో ఘనంగా ఎల్ఐసి 67వ వార్షికోత్సవం



**హైదరాబాద్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** ఎల్ఐసీ హైదరాబాద్ జోనల్ కార్యాలయంలో 67వ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. దీన్ని పురస్కరిం చుకుని జోనల్ మేనేజర్ ఎల్‌కె శ్యాంసుందర్ శుక్రవారం ఎల్ఐసీ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎల్ఐసీ ఏర్పడి 67 సంవ త్సరాలు జరపుకోవడం మంచి పరిణామంగా చెప్పారు. ప్రతీ ఏటా సెప్టెం బరు మొదటి వారంలో బీమా వారోత్సవాన్ని నిర్వహించడం జరుగు తుందన్నారు. ఎల్ఐసీ అంచనాలకు మించి వినియోగదారుల ముందుకు వెళుతోందని తెలిపారు. వినియోగదారులకు మరిన్ని సేవలను అందిం చేందుకు సంస్థ ముందుంటుందని చెప్పారు. ఈ కార్యక్రమానికి ఆర్ఎం జి మధుసుదర్శన్ తోపాటు, ఆర్ సతీష్‌బాబు, రాజేశ్‌భరద్వాజ్, ఉత్తుప్ జోసెఫ్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రభుత్వం
క్యాతనపల్లి మునిసిపాలిటీ కార్యాలయం, మంచిర్యాల జిల్లా
కొటేషన్‌లు ఆహ్వానిస్తూ ప్రకటన
నం.E1/Quotations/527/Kytply/Mplty/2022-23/3 తేది: 01.09.2023
క్యాతనపల్లి మునిసిపాలిటీ ఇందుమూలంగా సీల్డు కొటేషన్‌లకు పిలువునిస్తోంది. (1) అన్ని రకాల ఓపెన్ జిమ్ పరికరాలు. 2) అన్ని రకాల పిల్లల క్రీడా పరికరాలు. 3) 33% క్లోరిన్ ఉన్న బ్లీచింగ్ పౌడర్. 4) ఈగ, క్రిమికీటకాల లార్వాల నిర్మూలించే ఫాగింగ్‌కు పారిశుధ్య రసాయనం. 5) పారిశుధ్య పని పరికరం. 6) పారిశుధ్య భద్రతా పరికరం. 7) చేతి బోర్ వెల్ స్పేర్‌పార్ట్‌లు. అనుభవ సంస్థలు, సివిల్ కాంట్రాక్టరులు, ఉత్పత్తిదారులు, అధీకృత డీలర్లు వగైరాల నుండి కొటేషన్‌లు కోరబడుతున్నవి. సీల్డు కొటేషన్‌లు క్యాతనపల్లి మునిసిపాలిటీకి 08.09.2023 సా.4.00గం. వరకు దాఖలు చేయవచ్చును. తదుపరి ఏ వివరాలకైనా ఈ కార్యాలయ పని వేళలలో సంప్రదించవచ్చును.
DIPR.No.6055-PP/CL/Advt/1/2023-24 తేదీ: 01.09.2023 సం/-. కమిషనర్, క్యాతనపల్లి మునిసిపాలిటీ.



## క్లీన్ ఎంటర్‌టైన్‌మెంట్‌కు రెడీ అవ్వండి

పాన్‌ఇండియా స్థాయిలో కంప్లీట్ ఎంటర్‌టైన్‌మెంట్ ఇచ్చేందుకు సిద్ధమవుతోంది మిస్ శెట్టి, మిస్టర్ పోలిశెట్టి. యంగ్ టాలెంటెడ్ హీరో నవీన్ పోలిశెట్టి, స్టార్ హీరోయిన్ అనుష్క జంటగా నటించారు. ఈసినిమా తాజాగా సెన్సార్ పూర్తిచేసుకుని యుబైఎ సర్టిఫికెట్ అందుకుంది. ఈచిత్రం క్లీన్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ అంటూ మొదటి నుంచి టీం చెబుతున్న మాటలు సెన్సార్ సర్టిఫికెట్‌తో ప్రూవ్ అయ్యిందని చెప్పవచ్చు. రొమాంటిక్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ కథతో ఈచిత్రాన్ని యూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై వంశీ, ప్రమోద్ నిర్మాణంలో దర్శకుడు మహేష్‌బాబు.పి తెరకెక్కిస్తున్నారు. శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా సెప్టెంబర్ 7న తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో ఈసినిమాను విడుదల చేయనున్నారు.టీజర్, పాటలు ట్రైలర్‌కు మంచి స్పందన వచ్చింది. ప్రమోషన్లలో భాగంగా టూర్స్ నిర్వహించనున్నారు. హీరో నవీన్ పోలిశెట్టి, గుంటూరు, విజయవాడ, రాజమండ్రి, నెల్లూరులో ఆయన పర్యటించనున్నారు.

# సకుటుంబంగా ప్రేక్షకులు ఎంజాయ్ చేస్తున్నారు

## ఖుషి సక్సెస్ మీట్‌లో టీం




విజయ్ దేవరకొండ, సమంత జంటగా నటించిన ఖుషి సినిమా శుక్రవారం ప్రేక్షకులముందుకు వచ్చి భారీ విజయాన్ని అందుకుంది. ఈసినిమాను మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై దర్శకుడు శివనిర్వాణ రూపొందించారు. లవ్, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా ప్రేక్షకుల ప్రేమను ఏకగ్రీవంగా పొందుతున్న ఖుషి సక్సెస్ మీట్‌ను యూనిట్ కార్యాలయంలో నిర్వహించారు. నిర్మాత నవీన్ యెర్నేని మాట్లాడుతూ, ఈసినిమాను ప్రేక్షకులు యూనానిమస్‌గా సూపర్‌హిట్ చేశారన్నారు. ఫ్యామిలీ, యూత్ ఆడియెన్స్ అందరూ ఖుషి మూవీని ఎంజాయ్ చేస్తున్నారని అన్నారు. విజయ్ కెరీర్‌లో బిగ్గెస్ట్ ఓపెనింగ్స్ వచ్చాయన్నారు. ఈ మధ్య కాలంలో ఇలాంటి సినిమా రాలేదన్నారు. మంచి మూవీ కాబట్టి అవార్డులు కూడ వచ్చే అవకాశం ఉందన్నారు. నిర్మాత రవిశంకర్ మాట్లాడుతూ,మేం ఖుషి కథ విన్నపుడు ఎలాంటి నమ్మకం పెట్టుకున్నామో ఆ నమ్మకాన్ని నిజం చేసేలా రిజల్ట్ వచ్చిందన్నారు. బాక్సాఫీసు నంబరు పెరుగుతున్నాయన్నారు. మా సంస్థకు ఇంతటి సూపర్‌హిట్ ఇచ్చినందుకు శివగారికి థాంక్స్ అన్నారు. కార్యక్రమంలో దర్శకుడు శివ నిర్వాణ, సంగీత దర్శకుడు హేషమ్ అబ్దుల్ వాహబ్ , సినిమాటోగ్రాఫర్ జి.మురళి, మైత్రీ డిస్ట్రిబ్యూటర్ శశి తదితరులు మాట్లాడారు.

# శివకార్తికేయన్ 21 కాశ్మీర్ షెడ్యూల్ కంప్లీట్



స్టార్ హీరో శివకార్తికేయన్ హీరోగా ఉలగనాయగన్ కమల్‌హాసన్ రాజ్‌కమల్‌ఫిల్మ్స్ ఇంటర్నేషనల్, సోనీ పిక్చర్స్ ఇంటర్నేషనల్ ప్రొడక్షన్స్ నిర్మాణలో ఓ భారీ చిత్రం రూపొందనుంది. రాజ్‌కుమార్ పెరియసామి దర్శకత్వం వహిస్తున్న ఈచిత్రంలో శివకార్తికేయన్‌కు జోడీగా సాయిపల్లవి నటిస్తోంది. తాజాగా ఈచిత్రం సంబంధించి హ్యాజ్ కాశ్మీర్ షెడ్యూల్ పూర్తయింది.. 75 రోజుల పాటు జరిగిన ఈ షెడ్యూల్‌లో చిత్రంలోని కీలక సన్నివేశాలను చిత్రీకరించారు.. కాశ్మీర్‌లోని అద్భుతమైన లొకేషన్లలో చిత్రీకరించిన సన్నివేశాలు ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని పంచబోతున్నారు. ఎస్‌కె21 శివకార్తికేయన్‌ను ఇంతకు ముందెన్నడూ చూడని విధంగా బిగ్‌స్క్రీన్‌పై ప్రజెంట్ చేయబోతున్నారు. గట్స్ అండ్ గోర్ దేశభక్తి కథాంశంతో ఈచిత్రం ప్రతిష్టాత్మకంగా రూపొందుతోంది. జివి ప్రకాష్ సంగీతం అందిస్తున్నారు.



## మాసివ్ ఫెస్టివల్ ట్రీట్: భగవంత్ కేసరి నుంచి గణేష్ సాంగ్

భగవంత్ కేసరి మేకర్స్ రెండు రోజుల క్రితం విడుదల చేసిన ఫస్ట్‌సింగిల్ గణేష్ సాంగ్ ప్రోమోతో అలరించారు. శుక్రవారం పూర్తి లిరికల్ వీడియోను విడుదల చేశారు.. నందమూరి బాలకృష్ణ, శ్రీలీల గణేష్ చతుర్తి సెలబ్రేట్ చేసుకుంటూ బాబాయ్ అమ్మాయిగా సందడి చేశాఉ.. గణేష్ పాట కోసం థమన్ మాస్ ట్యూన్ కంపోజ్ చేశారు.. తెలంగాణ యాసలో ఉన్న పాట ఆకట్టుకుంది. కాసర్ల శ్యామ్ రాసిన సాహితయం కట్టిపడేసింది. బాలకృష్ణ, శ్రీలీల క్రేజీ డ్యాన్స్‌తోపాటను మరోస్థాయికి తీసుకెళ్లారు. వారి కాస్ట్యూమ్స్ గెటప్‌లు డ్యాన్సులు అన్నీ పాటకు పర్ఫెక్ట్‌గా అన్పించాయి. విజువల్స్ అద్భుతంగా ఉన్నాయి. శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీ అందించారు.. పోస్టర్లు, ప్రోమోలు సెట్ చేసిన అంచనాలను ఈ పాట అందుకుంది. దర్శకుడు అనిల్ రావిపూడి పాటల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. షైన్ స్క్రీన్స్ ప్రొడక్షన్ మ్యూజికల్ జర్నీని చార్ట్‌బస్టర్ నోట్‌లో ప్రారంభించింది. సాహుగారపాటి, హరీష్ పెద్ది నిర్మిస్తున్నారు. కాజల్ అగర్వాల్ హీరోయిన్‌గా నటిస్తోంది. దసరా కానుకగా అక్టోబర్ 19న భగవంత్ కేసరి విడుదల కానుంది.




శుక్రవారం న్యూఢిల్లీలోని ఒక స్కూల్‌లో జరిగిన కార్యక్రమంలో ప్రసంగిస్తున్న కేంద్రమంత్రి హర్దీప్ సింగ్‌పురి

# ఖమ్మంలో కాంగ్రెస్ జోరు

**సీనియర్ల రాకతో పూర్వ వైభవం**
**నిన్న పొంగులేటి.. నేడు తుమ్మల**
**నేడో రేపో హస్తం గూటికి జలగం వెంకట్రావ్**
**కారు పార్టీకి కష్టాలు తెచ్చిపెట్టిన అభ్యర్థుల ఎంపిక**
**ఖమ్మం నియోజకవర్గంలో మాత్రమే బీఆర్ఎస్‌కు విజయావకాశాలు**
**కమ్యూనిస్టులకు భద్రాచలం, వైరా, పెద్దపల్లి, మునుగోడు స్థానాలు?**





**ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం:** ఆది నుండి కాంగ్రెస్ పార్టీకి గట్టి పట్టున్న ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఆ పార్టీ మరింత జోరు పెంచింది. బలమైన నాయకులు లేకపోయినా గత ఎన్నికల్లో ఆరు స్థానాల్లో గెలిచిన కాంగ్రెస్ పార్టీ రానున్న ఎన్నికల్లో మరింత బలం పుంజుకునే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. గత శాసనసభ ఎన్నికల్లో బిఆర్ఎస్ తరుపున ఖమ్మం నుండి పోటీ చేసిన పువ్వాడ అజయ్‌కుమార్ మాత్రమే విజయం సాధించగా రెండు స్థానాల్లో టిడిపి, ఆరు స్థానాల్లో కాంగ్రెస్, వైరాలో స్వతంత్ర్య అభ్యర్థి విజయం సాధించారు. అయితే కాంగ్రెస్ పార్టీ నుండి గెలిచిన ఆరుగురు శాసనసభ్యుల్లో కొత్తగూడెం, పినపాక,ఇల్లందు, పాలేరు శాసనసభ్యులు బిఆర్ఎస్‌లో చేరగా టిడిపి నుండి గెలిచిన సత్తుపల్లి, అశ్వారావుపేట ఎమ్మెల్యేలు కూడా బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. దీంతో బీఆర్ఎస్ అన్ని నియోజకవర్గాల్లో బలంగా ఉందని భావిస్తున్న తరుణంలో ఒక్కసారిగా కాంగ్రెస్ పార్టీలోకి వలసలు పెరగడం జిల్లా రాజకీయాలను శాసించగల మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలు కాంగ్రెస్ బాట పట్టడంతో రాజకీయ వాతావరణమే మారిపోయింది. బీఆర్ఎస్ సిట్టింగ్ శాసనసభ్యుల్లో ముగ్గురుపై తీవ్ర ఆరోపణలు ఉండటం, తిరిగి వారికే టిక్కెట్లు కేటాయించం అసమ్మతికి ప్రధాన కారణంగా మారింది. కాంగ్రెస్‌లీఓ తుమ్మల నాగేశ్వరరావు చేరిక ఇప్పటికే ఖరారు కాగా నేడో రేపో జలగం వెంకట్రావ్ కూడా ఆ పార్టీలో చేరడానికి గాను ఇప్పటికే చర్చలు కూడా ముగిశాయి. జిల్లాలో బలమైన రాజకీయ నేపథ్యం కలిగిన తుమ్మల, జలగం చేరిక ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 10 స్థానాలపై తీవ్ర ప్రభావం చూపే అవకాశాలు మెండుగా ఉండటంతో కారు పార్టీలో కలకలం ఆరంభమైంది. జిల్లా కేంద్రమైన ఖమ్మంతో పాటు సత్తుపల్లి, పినపాక నియోజకవర్గాల్లో బీఆర్ఎస్‌కు విజయవకాశాలు ఉన్నట్లు ఇటీవల బీఆర్ఎస్ నిర్వహించిన సర్వేలో తెలినట్లు తెలుస్తుండగా తుమ్మల, జలగం చేరికతో ఖమ్మం మినహా మిగిలిన స్థానాలపై బీఆర్ఎస్ ఆశలు వదులుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఖమ్మంలో మాత్రం సామాజిక సమీకరణాలు, గత పదేళ్ళలో జరిగిన అభివృద్ధి, పటిష్టమైన క్యాడర్ వెరసి పువ్వాడ అజయ్‌ను గట్టెకించే అవకాశాలు ఎక్కువ శాతం కనిపిస్తున్నాయి.

అదలా ఉండగా కాంగ్రెస్ పార్టీలో తన పార్టీని విలీనం చేయడానికి వైఎస్ షర్మిల నిర్ణయించుకున్న నేపథ్యంలో ఆమెను ఖమ్మం పార్లమెంట్ స్థానం నుండి పోటీకి దింపే దిశగా కాంగ్రెస్ పార్టీ అడుగులు పడుతున్నాయి. ఆది నుండి ఆమె పాలేరుపై ఆశలు పెట్టుకోగా తుమ్మల నాగేశ్వరరావుకు ఈ సీటు విషయమై ఏఐసిసి పెద్దలు హామీ ఇచ్చిన నేపథ్యంలో సికింద్రాబాద్ నుండి అసెంబ్లీ గాని, ఖమ్మం పార్లమెంట్ స్థానం గానీ పోటీ చేయాలని అధిష్టానం ఆమె ఎదుట రెండు ఆప్షన్లు పెట్టినట్లు తెలుస్తోంది.

**కామ్రేడ్స్‌కు నాలుగు సీట్లు :** బీఆర్ఎస్ అభ్యర్థుల ప్రకటన వరకు ఆ పార్టీతో పొత్తులకు గాను ఆశపడ్డ ఉభయ కమ్యూనిస్టు పార్టీలకు సీఎం కేసీఆర్ శూన్య హస్తం చూపారు. దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో కామ్రేళ్ళు కాంగ్రెస్‌తో కలిసి నడవాల్సిన పరిస్థితి అనివార్యంగా మారింది. ఇప్పఇకే కాంగ్రెస్ పెద్దలు సిపిఐతో చర్చలు జరపగా, నేడో రోపో సిపిఎంతోనూ చర్చించనున్నారు. అయితే ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీలోకి వలసలు పెరగడంతో పాటు సీనియర్ నేతలు సైతా ఆ పార్టీకి జై కొడుతుండటంతో కమ్యూనిస్టులకు సీట్ల సర్దుబాటు అనేది కాంగ్రెస్ పార్టీకి కష్టంగానే మారింది. ముఖ్యంగా ఉమ్మడి జిల్లాలో జనరల్ స్థానాలైన ఖమ్మం, పాలేరు, కొత్తగూడెం స్థానాల నుండి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, జలగం వెంట్రావులు కాంగ్రెస్ పార్టీ తరుపున పోటీలో ఉండే అవకాశాలుండటంతో ఈ స్థానాలకు ఆ పార్టీ వదులుకునే అవకాశాలు ఏ మాత్రం కనిపించడం లేదు.

ఒకవేళ కమ్యూ నిస్టులు గట్టిగా పట్టుబడితే సిపిఎంకు భద్రాచలం, సిపిఐకి వైరా స్థానాలతో పాటు ఇతర జిల్లాల్లో మరో రెండు స్థానాలు కేటాయించే అవకాశాలు మాత్రం లేకపోలేదు. ఇప్పటికే భద్రాచలం, వైరా, మునుగోడు,పెద్దపల్లి నియోజకవర్గాల సీట్లు కేటాయించే విషయమై ప్రాథమిక చర్చలు కూడా జరిగినట్లు సమాచారం.

# నౌకాదళం లోనికి మరో యుద్ధ నౌక 'మహేంద్రగిరి'




**ముంబయి, సెప్టెంబరు 1:** భారత నావికాదళంలోకి మరో అధునాతనయుద్ధనౌక వచ్చింది. ప్రాజెక్టు 17ఎ లోభాగంగానిర్మించిన మహేంద్రగిరియుద్ధనౌకను ఉపరాష్ట్రపతి జగదీప్‌ధన్‌ఖడ్ సతీమణి సుధేశ్ ధన్‌ఖడ్‌చేతులమీదుగా శుక్రవారం ముంబయి తీరంలో జలప్రవేశంచేయించారు. 75శాతం స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానంతో ఇక్కడి మజగావ్ డాక్ షిప్ బిల్డర్స్ లిమిటెడ్ ఈ యుద్ధనౌకను నిర్మించింది. తూర్పు కనుమల్లో భాగమైన ఒడిశాలోని మహేంద్రగిరి పర్వతం పేరును ఈ యుద్ధనౌకకు పెట్టారు. నౌకాదళంలో స్వావలంబన దిశగా మన దేశం సాధించినపురోగతికి మహేంద్రగిరి ఒక నిదర్శనమని ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్ అన్నారు. నేవీ చీఫ్ అడ్మిరల్ ఆర్ హరికుమార్, మహారాష్ట్ర గవర్నర్ రమేష్‌బైస్, ముఖ్యమంత్రి ఏక్‌నాథ్‌షిండే తదితరులు పాల్గొన్నారు. శతృదేశ రాడార్లకు చిక్కనిసామర్థ్యం కలిగిన ఏడు యుద్ధనౌకలనను తయారుచేసేందుకు నౌకాదళం ప్రాజెక్టు 17ఎ ప్రారంభించింది. ఈ ప్రాజెక్టుకింద నిర్మించిన నీలగిరి క్లాస్ యుద్ధనౌకల్లో మహేంద్రగిరి ఏడో, చివరి యుద్ధనౌక. తొలి ఆరునౌకలు 2019 నుంచి 2023 మధ్యకాలంలో జలప్రవేశంచేసాయని అధికారులు తెలిపారు.

# దేశంలో కరోనా తాజా కేసులు-49

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,సెప్టెంబర్1:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 49 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,97,216కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,63,788మంది కోలుకోగా 1498మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,930కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసులసంఖ్య 81,70,737కి చేరగా,80,21,989 మంది వరకు కోలుకున్నారు.1,48,557 మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,07,216కి చేరింది.అందులో 68,34,256మంది కోలుకున్నారు.71,949మంది మరణించారు.

# విశాఖలో ప్రపంచశ్రేణి వర్సిటీ

**జగదాంబ,సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ పరిపాలన రాజధాని విశాఖలో అంతర్జాతీయ ప్రమాణాలతో ప్రపంచశ్రేణి యూనివర్సిటీ ఏర్పాటు కానుంది.అత్యుత్తమ విద్యాప్రమాణాలతో రూపుదిద్దుకోనున్న ఈ విద్యాసంస్థ రాష్ట్రంలోనే అతిపెద్ద ప్రైవేటు యూనివర్సిటీ కాబోతుంది. ఉన్నత చదువులకోసం ఇతర దేశాలకు వెళ్ళాల్సిన అవసరం లేకుండా అంతర్జాతీయస్థాయి యూనివర్సిటి ఏర్పాటుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ మేరకు సంకల్ప బలంతో కార్యాచరణకు సిద్దమౌతున్నారు. ఉన్నత విద్యలో వివిధ అభివృద్ధి చెందిన దేశాలతో పోల్చి చూస్తే మనర్యాంకులు అంత ఆశాజనకంగా లేవు.దీంతో ఉన్నత విద్యకోసం మన విద్యార్థులు అమెరికా, ఇంగ్లాండ్ వంటి ఇతర దేశాల బాట పడుతున్నారు. ఉన్నత విద్యకోసం ఇతర దేశాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ప్రపంచంలోనే టాప్ 50లో ఉన్న అత్యుత్తమ యూనివర్సిటీలతో ఒప్పందం కుదుర్చుకుని ప్రపంచపు అత్యుత్తమ విద్య విశాఖలో అందుబాటులోకి తేనున్నారు. అంతరా్జతీయ స్థాయి నైపుణ్యం గల మానవ వనరుల తయారీకి విశాఖ కేరాఫ్ అడ్రస్ కానుంది. సుమారు 200 ఎకరాల్లో రూపుదిద్దకుంటున్న అంతర్జాతీయ యూనివర్సిటీలో క్రీడల అభివృద్ధికోసం ప్రత్యేక విభాగం ఏర్పాటు చేయనున్నారు. ఇప్పటికే ఆర్థిక రాజధానిగా గుర్తింపు పొందిన విశాక ఈ అతిపెద్ద యూనివర్సిటి రాకతో రాష్ట్రానికి విద్యారాజధాని కూడా కానుంది. ప్రపంచస్తాయి విద్య అభ్యసించాలన్న మనవిద్యార్థుల కల అతిత్వరలో నెరవేరబోతుంది. ఇతరదేశాలకువెళ్ళాల్సిన పని తప్పడంతో విద్యార్థులు, తల్లిదండ్రులపై ఆర్థిక భారంగణనీయంగా తగ్గనుంది. మరోవైపుఅతి పెద్ద అంతర్జాతీయ యూనివర్సిటీరాకతో ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందనుంది. యువతకు వేల సంఖ్యలో ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. ప్రపంచస్థాయి యూనివర్సిటీ విశాఖకు రావడంతో ఇక్కడి విద్యార్థులకు విద్యాపరంగా ఉజ్వల భవిష్యత్ లభిస్తుందని, అంతర్జాతీయంగా పోటీ పడగల సత్తా, నైపున్యాలు మెరుగుపడతాయని విద్యావేత్తల అభిప్రాయపడుతున్నారు. అలాగే అంతర్జాతీయ స్థాయిలో మెరుగైన ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని మేధావి వర్గం భావిసు్తంది. మరో వైపు అభివృద్ధిని అడ్డుకోవడంతో ఎల్లప్పుడూ ముందుండే విపక్షాలు విద్యాసంస్థలపైనా రాజకీయాలు చేస్తున్నాయని మేధావి వర్గానికి చెందిన పలువురు మండిపడుతున్నారు. రాష్ట్రం ఏ రంగంలోనైనా అభివృద్ధిచెందడానికి కావాల్సింది నైపుణ్యంతో కూడిన వనరులు. విద్యారంగం అభివృద్ధి చెందితే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందినట్టే. అయితే రాష్ట్ర తిరోగమనమే ఏకైక లక్ష్యంగా పనిచేస్తున్న విపక్షాలు యూనివర్సిటి విషయంలో అనవసరమైన రాద్ధాంతం సృష్టిస్తున్నాయి. అసత్యప్రచా రాలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేస్తున్నాయి.అనుకూల పత్రి కలు,ఛానళ్లు సహకారంతో అభివృద్ధికి ఆటంకం కల్గిస్తున్నాయి.

# కుమారులతో మాట్లాడేందుకు ఇమ్రాన్‌కు అనుమతి

**ఇస్లామాబాద్, సెప్టెంబరు 1:** పాకిస్థాన్ మాజీ ప్రధాని, పాకిస్థాన్ తెహ్రీక్-ఏ-ఇన్సాఫ్ పార్టీ (పిటిఐ) అధినేత ఇమ్రాన్‌ఖాన్‌కు తోషఖానా కేసులో పడిన జైలు శిక్షను నిలిపివేస్తూ ఇస్లామాబాద్ హైకోర్టు తీర్పు వెలువరించిన వెంటనే మరో కేసు ఆయన మెడకు చుట్టుకుంది. అయితే ఈ నేపథ్యంలో ఇమ్రాన్ తన కుమారులతో మాట్లాడేందుకు అనుమతి కోరుతూ, బుధవారం పిటిషన్ దాఖలు చేయగా, గురువారం ప్రత్యేక కోర్టు అనుమతి మంజూరు చేసింది. జైలు నియమాలకు అనుగుణంగా షరతులతో కూడిన నిబంధనలను జారీచేస్తూ, నిందితులు కుటుంబ సభ్యులతో ఫోన్‌లో మాట్లాడేందుకు ఏర్పాట్లు చేయాలని అటక్ జైలు అధికారుల్ని కోట్లు ఆదేశించింది. తోషాఖానా అవినీతి కేసులో ట్రయల్ కోర్టు విధించిన మూడేళ్ల జైలు శిక్షను ఇస్లామాబాద్ హైకోర్టు మంగళవారం నిలిపివేసిన విషయం విదితమే. దీంతో ఆయన జైలు నుంచి విడుదలవుతారని భావిస్తున్న తరుణంలో బుధవారం మరో కేసులో ఆయన జ్యుడిషియల్ రిమాండును సెప్టెంబరు 13 వరకు పొడిగించారు. అధికారిక రహస్యాలను బహిర్గతం చేసినట్లు ఇమ్రాన్‌పై నమోదైన కేసులో ప్రత్యేక న్యాయమూర్తి జైల్లోనే విచారణ జరిపిన అనంతరం ఈ ఆదేశాలు జారీచేశారు. ప్రస్తుతం ఇమ్రాన్‌ఖాన్ పంజాబ్ ప్రావిన్సులోని అటక్ జైల్లో ఉన్నారు.

# పిల్లలతో ఇలా ఆడేయండి..



ఆరోగ్య మనో, ఉత్సాహం నింపడానికనో.. పిల్లల్ని స్కూలు నుంచి వచ్చాక కొద్దిసేపు ఆడుకోనిస్తాం. బయటేమో వర్షాలు. తడిస్తే జలుబు, జ్వరాలంటూ ఇబ్బంది పడతా రని మన భయం. వాళ్లకేమో నీళ్లలో ఆడటమంటే సరదా.

**అలాగని ఇంట్లోకూర్చొని ఆడుకోమంటే బోర్ అనేస్తుంటారు. అలాంటప్పుడు ఈ మార్గాల్ని అనుసరించేయండి.**

- ఎంత నచ్చి కొనుక్కున్నా ఒకే బొమ్మలతో రోజూ కూర్చొని ఆడమంటే వాళ్లకి మాత్రం ఏం ఉత్సాహముంటుంది? కాబట్టి, ఎక్కువసేపు కూర్చోబెట్టే ఆటలపై దృష్టిపెట్టండి. ఒక డబ్బాలో కొన్ని పదాలను రాసి చిన్న చీటిలుగా చేయండి. డ్యాన్స్, ఎక్సర్‌సైజ్, ఆలోచనకు పదునుపెట్టే ఏదైనా పని చేయడం, పొడుపు కథలు.. ఇలా భిన్న అంశాలకు ప్రాధాన్యమివ్వండి. వ్యాయామం, బుర్రకు పదును, చదవడం.. ఇలా బోలెడు విషయాలకు చోటిచ్చినట్టవుతుంది. అయితే మీరూ భాగస్వాములవ్వడం తప్పనిసరి.
- జిగ్‌సా పజిల్స్.. ఒక ఫొటో లేదా పెయింట్ చిన్న చిన్న ముక్కలుగా విడిపోయి ఉంటుంది. వాటన్నిటినీ ఒకచోట చేరిస్తే కానీ దాని అందం తెలీదు. సమయం తీసుకోవడమే కాదు. బోలెడు విషయాల్నీ నేర్పిస్తుంది. పూర్తిచేయడానికి ఏకాగ్రత, ఓపిక నిశిత పరిశీలన వంటి ఎన్నో లక్షణాలు కావాలి. అవన్నీ అలవడతాయి. మీరూ ఓ చేయి వేస్తే.. ఇంకాస్త ఉత్సాహంగా పూర్తిచేస్తారు.
- బొమ్మలతో కూడిన పజిల్స్ దొరుకుతున్నాయి. బొమ్మకు తగ్గ స్పెల్లింగ్ చేర్చడం, రంగులు వేయడంలాంటి భిన్న రకాలను ఎంచుకుంటే సరి. ఇద్దరు ముగ్గురుండి కలిసి పూర్తిచేస్తే బోలెడు కాలక్షేపం పైగా ఆలోచనతోపాటు భావప్రకటన నైపుణ్యాలూ మెరుగుపడతాయి.
- రంగు రంగుల క్లేని తెచ్చి నచ్చిన వాటిని రూపొందించమనండి. లేదూ మీరే పిండిలో రంగులు కలిపిచ్చినా సరే. ఆ చిన్న మెదళ్లలో ఎంత సృజనాత్మకత ఉందో తెలుస్తుంది. వాళ్లకు తెలియలేదా.. మీరే ఫలానా నువ్వు, పండు, జంతువును చేయమని చెప్పండి. ఉత్సాహంగా చేస్తేస్తారు. మీరూ వాళ్లతో పోటీపడి చేస్తే ఇంకా మంచిది. అయితే రసాయన రహితమైన వాటిని ఎంచుకోవడం మాత్రం మర్చిపోవద్దు. ❑

# కొత్త కలలకు రూపాన్నిచ్చింది..

**ఆమె కలగన్న లక్ష్యం. ఒకటైతే. విద్యార్హత మరొకటి. ఆపై ఆసక్తిని పెంచుకున్న రంగం ఇంకొకటి. అందరూ భావించేటట్లు ఈ గమనం తనని కుంగుబాటుకి గురిచేయలేదు. కొత్త కలలకు రూపాన్నిచ్చింది. అంతిమంగా అవకాశాలెన్నో సృష్టించుకునే శక్తినిచ్చింది. ఇదంతా వర్మీకంపోస్ట్ తయారీతో కోట్ల రూపాయల టర్నోవర్ అందుకుంటోన్న 32 ఏళ్ల సనాఖాన్ గురించే...**

చేసే పని మనసుకు నచ్చితే, దాన్ని చేరుకోవడానికీ, స్ఫూర్తి పొందడానికీ 'సూది మొన' కూడా సాయం చేస్తుందనేది నా నమ్మకం అదే నన్ను నడిపించింది అని అంటారు సనా. ఆమెది ఉత్తర్ ప్రదేశ్‌లోని మేరఠ్. తండ్రి టైలర్ అమ్మానాన్నలతోపాటు అన్నయ్య జునైద్‌ఖాన్ తనని బాగా చదివించాలని భావించేవారు. దాంతో ఊహ తెలియని వయసు నుంచే సనా డాక్టరు చదువు చదవాలని కలలు కనేవారు. అయితే అనుకున్నట్లు సీటు రాకపోవడంతో బిటెక్‌లో చేరాల్సి వచ్చింది. ఘజియాబాద్‌లోని ఎమ్మెఎస్ ఇంజినీరింగ్ కాలేజీలో చేరాక మొదటిసారి వర్మీకంపోస్ట్ తయారీని గమనించారు. అక్కడ శిక్షణ పొందే అవకాశం ఉందని తెలియడంతో సరదాగా చేరారు. ఇక్కడ చెప్పిన పాఠాల్లో సేంద్రియ వ్యవసాయ విధానాలు ఆకట్టుకోవడంతో ఇందులోనే కెరియర్‌ని వెతుక్కోవాలనుకున్నా. ఈ శిక్షణతోపాటు ఇంజినీరింగ్ పూర్తిచేశా. ఈ రంగాన్ని ఎంచుకున్న విషయాన్ని ఇంట్లో చెబితే అందరూ తీవ్రంగా వ్యతిరేకించారు. ఇంజినీరింగ్ చదివి, ఇదేం పనని తిట్టిపోశారు. మల్టీ నేషనల్ కంపెనీలో పని చేయాల్సిన దానివి. మట్టిలో దిగుతావా అన్నారు. ఏడాదిలో చేసి చూపిస్తా. లాభదాయకంగా లేకపోతే ఉద్యోగానికి వెళతానని వారికి మాటిచ్చా. ఎలాగో చివరకు ఒప్పించాన'ని గుర్తు చేసుకుంటారు సనా.

**విఫలమైనా...** ఏ పనైనా ఆలోచన వరకూ చాలా సులువుగా అనిపిస్తుంది. ఆచరణలోనే ఇబ్బందులు తెలుస్తాయి. వర్మీకంపోస్ట్ తయారీకి అవసరమైన పేడ సేకరణ పెద్ద సమస్య. డెయిరీలకు వెళ్లి వారికి మా ఆలోచన చెప్పి.. దాన్ని తీసుకొచ్చేవాళ్లం. అలా వానపాముల పెంపకం మొదలు పెట్టాం. నా స్టార్టప్‌కి ప్రారంభం పెట్టుబడి అన్నయ్యే ఇచ్చాడు. దాంతోనే 'ఎస్‌జే ఆర్గానిక్స్' ప్రారంభించాం' అంటూ తన ప్రయాణాన్ని వివరించారు సనా. మొదటి ప్రయత్నంలో కంపోస్ట్ తయారీ సరిగా రాకపోవడంతో దానిపై మరింత పరిశోధన చేశారామె. అప్పుడామెకు ఘజియాబాద్ నుంచి మేరఠ్‌లోని ప్రభుత్వ కాలేజీలని వర్మీకంపోస్ట్ కేంద్రానికి గృహ, పశుశాలల వ్యర్థాలను తరలించే ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టర్ల గురించి తెలిసి వారిని సంప్రదించారీమె. వారి నుంచి కొన్ని వ్యర్థాలను తెప్పించి ఎరువులా తయారుచేసి ఆ మిశ్రమానికి ఆవు మూత్రం కలిపి కంపోస్ట్ తయారు చేసేవారు. 'ఇలా చేసిందాన్ని సహజ ఎరువుగా, పురుగుల మందుగా పనిచేస్తుందని తెలిశాక ల్యాబ్ టెస్టింగ్‌కి పంపించి ఒకే అనుకున్నాకే రైతులకు అందించడం మొదలు పెట్టాం. ఈ ప్రయోగం ఫలించడంతో మార్కెట్‌కీ, నర్సరీలు, ఎరువుల దుకాణాలకూ అందజేసేవాళ్లం. ఈ విక్రయాలు క్రమంగా పెరిగాయి అని చెబుతారామె.




**అవగాహన కల్పిస్తూ....** రసాయనికి ఎరువుల వినియోగానికి అలవాటు పడిన రైతుల వర్మీ కుంపోస్టు వాడేలా చేయడం పెద్ద సవాల్. అందుకే ఊరూరా తిరిగి అవగాహన కల్పించేదాన్ని. భూసారం పెరిగితే సహజంగానే దిగుబడి మెరుగ్గా ఉంటుందని ఒప్పించేదాన్ని. క్రమంగా వారిలో మార్పు వచ్చింది. ఇప్పుడు నెలకు 150 టన్నుల కంపోస్ట్‌కు ఆర్డర్లు వస్తున్నాయి. సంస్థను ప్రారంభించిన తక్కువ కాలంలోనే రూ.కోటి టర్నోవర్ సాధించాం. ఖతార్, లండన్, ఆస్ట్రేలియా వంటి దేశాల నుంచీ ఆర్డర్లు వస్తున్నాయి. టెడెక్స్ వంటి వేదికలపై ప్రసంగించే అవకాశంతో పాటు.. 2018లో మన్‌కీబాత్‌లో ప్రధాని మోదీ నుంచి అందుకున్న ప్రశంస నాలో రెట్టింపు ఉత్సాహాన్నిచ్చింది. ఇప్పుడు రైతులే స్వయంగా ఈ ఎరువుని తయారు చేసుకునేలా శిక్షణ ఇస్తున్నా. వంద మందికి ఉపాధీ కల్పిస్తున్నా. మా సహకారంతో మేరఠ్‌లోని 104 పాఠశాలలు వర్మీ కంపోస్ట్ కేంద్రాలను ఏర్పాటు చేసుకున్నాయి. మార్పుకి ముందుడుగు మొదలైంది. అనడానికి ఇదే నిదర్శనం అంటారు సనా. ❑

# స్టైల్ రఫుల్ చీరెలు

ఈ తరం అమ్మాయిలు చీరకట్టు కూడా స్టైల్ స్టేట్‌మెంట్‌లా ఉండాలని భావిస్తున్నారు. అందుకే ఆధునిక రూపాల్లో రెడీ టూ వేర్ రకాలెన్నో వచ్చేశాయి. అలాంటిదే ఈ రఫుల్ శారీ. చీర అంచుల్లో కుచ్చిళ్లు అలల్లా తేలియాడే ఈ డిజైనర్ వేర్ శారీ కట్టుకోవడానికి సౌకర్యంగా ఉండటమే కాదు. సోయగాన్నీ తెచ్చిపెడుతుంది. మరింకెందుకాలస్యం మీరూ ఓ సారి ప్రయత్నించండి.













## ఆరోగ్య భాగ్యం

# పిల్లల్లో చర్మ వ్యాధులు-2



డాక్టర్. కె.ఉమాదేవి, తిరుపతి

**కెరటోసిస్ పైలారిస్ (చికెన్ స్కిన్):** చిన్న మొటిమల వంటి గుల్లలు, రాష్ లాగా వీపు, చేతుల వెనుక భాగం గరుకుగా, సంపులుగా, దట్టంగా విటమిన్ల, పోషకాహారలోపం వల్ల వస్తుంటాయి. ఇవి ఎటువంటి హాని చేయవు. యుక్తవయస్సు రాగానే తగ్గిపోతాయి.

**పిటిరియాసిస్ రోసియోసా :** ఎర్రటి పొట్టుతో కూడిన రాష్ పాచెస్‌గా దురదతో వచ్చి 2-12 వారాలకి లేదా 5 నెలలకి దానంతట అదే తగ్గిపోతాయి. కొందరిలో 10-35 సంవత్సరాల మధ్య కూడా వస్తుంటాయి.

**ఎగ్జిమా :** చర్మం పొడిఆరి ఎర్రగా కంది ఇరిటేషన్‌గా ఉంటుంది. ఇది ఎలర్జీ వల్ల వస్తుంది. ఇది పసిపిల్లల ముఖంపై వస్తుంది. ఇది ఎక్కువ రోజులుండి చర్మం జిడ్డుగా మారి చీము పట్టి పసుపులేదా తెల్లని పొట్టులాగా 5-10 సంవత్సరాల పిల్లల్లో కన్పిస్తుంది. ఇది పిల్లల మోకాళ్ళు, మోచేయి వెనుక, మెడ, చెవి, కళ్ళుపై భాగంలో వస్తుంది. దీన్నే ఎటొపిక్ ఎగ్జిమా అంటారు. ఇది వంశంలో ఎవ్వరికైనా ఉన్నా, అస్మా క్షయ, చర్మయ వ్యాధుల్ని అణిచివేయడం వల్ల వస్తుంది.

**ఎరిథిమా మల్టీఫార్మా :** ఎలర్జిక్ రియాక్షన్ వల్ల కాళ్ళు చేతులు ముఖంపై ఎర్రటిరాష్ డార్క్ కలర్‌లతో పసిపిల్లల్లో కన్పిస్తుంది.

**సన్‌బర్న్ :** ఎండాకాలంలో యువి కిరణాలరేడియేషన్ వల్ల పిగ్మెంటేషన్, ఎర్రటి రాష్, చర్మం కందిపోయి వస్తుంది.

**హీట్ రాష్ :** దీన్నే మిలిరియా రూబ్రా అంటారు. దురదతో కూడిన చిన్న ఎర్రటి గుల్లలలాంటి రాష్ ముఖం, మెడ, వీపు ఛాతీ, తొడలపై వస్తుంది. చెమట గ్రంథులు మూసుకొని పోవడం వల్ల వస్తుంది.

**వైరల్ ఇన్ఫెక్షన్స్ వల్ల వచ్చే చర్మ వ్యాధులు.**

**ఫిఫ్త్ డిసీజ్ :** దీన్నే స్లాప్డ్ చీక్ డిసీజ్ అంటారు. ఇది పార్వో వైరస్ బి19 వల్ల 6-10 సంవత్సరాల పిల్లల్లో బుగ్గలపై ఎర్రటి రాష్ వస్తుంది. కొన్ని సార్లు జ్వరం కూడా వస్తుంది. రాష్ తగిన తర్వాత కొందరిలో పింక్ కలర్ పాచెస్ కాళ్ళు, చేతులపై వస్తాయి. ఇవి 1-3 వారాలకి తగ్గిపోతాయి. ఇది ఒకరి నుంచి మరొకరికి సులభంగా వ్యాపించే అంటువ్యాధి.

**రోజియోలా :** హ్యూమన్ హెర్పిస్ వైరస్ 6 వల్ల సడన్‌గా జ్వరం వస్తుంది. తగ్గిన తర్వాత ఛీతీ, పొట్టపై చిన్న చిన్న పింక్ కలర్ రాష్ వస్తుంది.

**కోల్డ్ సోర్స్ :** నోరు పెదవులు, పెదవుల చుట్టూ ఎర్రటి నొప్పితో కూడిన నీటి పొక్కులు మంటగా ఉంటాయి. దీంతో పాటు జ్వరం, వళ్లునొప్పులు, లింఫ్‌నోడ్స్ వాపు వంటి లక్షణాలుంటాయి.

**చికెన్‌పాక్స్ :** వెరిసెల్లా జోష్టర్ వల్ల ముఖం, ఛాతీవెనుక వీపు మీద దురదతో రాష్ వచ్చి శరీరమంతటా వ్యాపిస్తుంది. రాష్ తగిన తారవ్త దురదతో కూడిన నీటి పొక్కులు వచ్చి 1-2 వారాలకి తగ్గుతాయి. ఇది 5-10 సంవత్సరాల పిల్లల్లో కన్పించే అంటువ్యాధి.

**మీజిల్స్:** మార్బిలి వైరస్ వల్ల ముఖంపై మొదట రాష్ వచ్చి చెవి వెనుక నోటి చుట్టు, శరీర మంతట ఎర్రటి పొక్కులు వస్తాయి. నోటి లోపలిపొక్కుల్ని కాప్‌లిక్ స్పాట్స్ అంటారు. రాష్‌తోపాటు జ్వరం, జలుబు, దగ్గు, వళ్లు నొప్పులుంటాయి.

**జర్మన్ మీజిల్స్:** మాబెల్లా వైరస్ వల్ల వచ్చే అంటువ్యాధి ఎర్రటి లేదా పింక్ కలర్ రాష్ ముఖం, మెడ నుండి శరీరమంతట వ్యాపించి మూడు రోజులుంటాయి. రాష్ రావడానికి ముందు జ్వరం, దగ్గు, ముక్కు కారడం ఉంటుంది.

**మొలస్కమ్ కాంటజియోసమ్ :** ఇది పాక్స్ వైరస్ వల్ల వస్తుంది. చర్మంపై ఎర్రటి పింక్ కలర్ రాష్ ముఖం, ఛాతీ కడుపు కాళ్ల చేతులపై వస్తుంది. ఇది అంటువ్యాధి 1మి.మి నుండి 10 మి.మి సైజ్‌లో గుంపులుగా ఉండి 6-8 వారాలుంటాయి. కొందరిలో 1 1/2 -2 సంవత్సరాలకి తగ్గిపోతాయి. 1-5 సంవత్సరాల పిల్లల్లో ఎక్కువగా కన్పిస్తుంది.



**హ్యాండ్‌ఫుట్ అండ్ మౌత్ డిసీజ్ :** ఇది ఎంటరోవైరస్‌వల్ల 5-10 సంవత్సరాల పిల్లల్లో వస్తుంది. ఎర్రటి రాష్ అరికాళ్ళు, అరిచేతుల్లో వచ్చి నోటి అల్సర్స్, నీటి పొక్కులుగా మారి బాధిస్తాయి ఇది 1-2 వారాలుండే అంటువ్యాధి. ❑

**చెలి చిట్కా**

ఉడికించిన బంగాళదుంప పొట్టుతో అద్దాలను రుద్దితే వాటిపై మరకలు తొలగి స్పష్టంగా కనిపిస్తాయి.

# నిత్యాగ్నిహోత్రం



**హోమం, యజ్ఞాలు** ఒకప్పుడు దేవతలు చేసేవారు. ఆ తరువాత రాజ్యం సుభిక్షంగా ఉండటంకోసం రాజులు ప్రజల యొక్క మేలుకోరి, రాజ్యం ఎప్పటికి పచ్చగా పాడి పంటలతో కళకళలాడుతూ ఉండాలని కరువుకాట కలు రాకూడదని చేసేవారు. రానురాను యజ్ఞ యాగాదులు, హోమాలు నిర్వహించడం చాలా తక్కువైపోయింది. ఎక్కువగా దేవాలయాల్లో పండుగలు, పుణ్యదినాల్లోనే చేయడం చూస్తు న్నాము. హోమాలు, యజ్ఞ యాగాదులంటే పెద్ద ఎత్తున వ్యయంతో కూడుకున్నవి. సాధారణ మానవుడు వీటిని చేయడం కొంచెం కష్టమే అయినప్పటికీ వారికున్నటువంటి కిడు తొలగి పోయి ఆయురారోగ్యాలతో , కీర్తి సంపదలతో విలసిల్లాలని కొంత మంది హోమాలు చేస్తున్నారు. ఇలా హోమాలు నిర్వహించినపుడు బ్రాహ్మణులతోపాటు నల్గురికీ, చుట్టాలు, బంధువులు, ఆత్మీయులు, అనార్థులకు భోజనం కడుపు నిండా పెట్టడం ఆచారం, అన్న దానం చేయడమనేది హోమాలు, యజ్ఞ యాగాదులు చేసినదానితో సగం పుణ్యకార్థం, అందుకే 'అన్నం పరబ్రహ్మ స్వరూపం' అంటాము. ప్రతీ మనిషి కూడా ఆకలితో ఎదురుచూడకుండా ఏ పూట కాపూట (రెండు పూటలు) అన్న తిటున్నట్లయితే (దొరికితే) జీవితంలో సగం ఇబ్బందులు తొలగి ఎంతో కొంత సాధించినట్లే అంతటి ప్రాముఖ్యత, ప్రాధాన్యత, పవిత్రత అన్న ప్రసాదానికి ఉంటుంది. హోమాలు, యజ్ఞ యాగాదులు జరిపించి అన్నదానాలు చేసినట్లయితే ఆ పరమాత్మునికి నైవేద్యం పెట్టి ఆయన ఆకలి తీర్చినట్లే. ఇక చెప్పుకుంటూ పోయినట్లయితే ప్రతి ఇళ్లూ ఒక నిత్యాగ్నిహోత్రమే అవుతుంది. ఎందు కంటే ప్రతీ నిత్యం ప్రతి ఇంట్లో వంట చేయడానికి పొయ్యి వెలిగిస్తూనే ఉంటారు. అననదాని చేయడం చాలా గొప్పదే అయితే ఒక స్త్రీ ప్రతిరోజూ వంటచేసి భర్త, పిల్లకు, కుటుంబసభ్యులకు, బంధువులకు, పండుగలు, పర్వదినాల్లో వచ్చే అతిథులకు, అనార్థులకు, సాధువులకు భజనం వండి పెట్టే శక్తి స్త్రీకే ఉంటుంది. యజ్ఞ యాగాదులు, హోమాలు చేసినటువంటి పుణ్యం, వేద మంత్రోచ్ఛారణ చేసినంత ఫలితం వస్తుంది. వంట చేసేడప్పుడు శూచి, శుభ్రతలు పాటించాల్సి ఉంటుంది. మైల అంటకూడదు.

ఇంకా కొన్ని కొన్ని కుటుంబాల్లో మడి కట్టుకుని మరీ మంటలు చేస్తుంటారు. మనిషి తినే ప్రతీది దైవ ప్రసాదమే అలాగే భావించాలి కూడా అలాంట పవిత్రమయిన వంటను స్త్రీలు బహిష్ఠ సమయాల్లో చేయరాదు. చేసినప్పటికి సాధువుల లాంటివారికి పెట్టకూడదు. వీలయితే మగవారు ఆ రోజుల్లో వంట చేస్తే మంచిది. ఆచారాలు, వ్యవహారాల పేరుతో అలాటును మార్చుకోలేని పరిస్థితి. అగ్ని అనేది పంచభూతాల్లో ఒకటి. అతి పవిత్రమయినదికూడా కాబట్టి అంతాటి మహత్తుగల అగ్నిని అపవిత్రం చేయడం ధర్మంకాదు. ఆచార వ్యవహారాలు, సంస్కృతీ సాంప్రదాయాలను కొన్ని కట్టుబాట్లు బ్రతికించగలవు. భారతదేశంలో హిందూ మతానికి సంబంధించి స్త్రీకి గొప్ప ప్రాధాన్యత ఉంది. ఇలాంటి విషయాల్లో స్త్రీని కించపరచడం లేదా తక్కువ చేయటం కాదుగానీ, సంస్కృతీ సాంప్రదాయాలను కాపాడుకోవడంలో భాగమేనని చెప్పుకోవడంలో అతిశయోక్తి ఎంత మాత్రమూ లేదు. కాబట్టి ప్రతీ ఇళ్ల, ఇంట్లోని పొయ్యి ఒక నిత్యాగ్నిహోత్రమే అదే విధంగా వంట చేసే ప్రతీ స్త్రీ ఒక వేదమంత్రాలు చదివే ఒక వేదాలు నేర్పిన మహిళగానే చెప్పుకోవచ్చు. అంతటి గొప్పతనం స్త్రీదే. ❑

ఆధ్యాత్మికం

# కిడ్నీలో స్టోన్స్ పోవాలంటే..

శరీరంలో పేరుకుపోయిన టాక్సిన్స్, ఉప్పు, కాల్షియంను కిడ్నీలు వడబోసి బయటకు పంపిస్తాయి. కాల్షియం, మినరల్స్, యూరిక్‌ఆసిడ్ వంటి వాటి కలయిక వల్ల కిడ్నీలో రాళ్లు ఏర్పడు తుంటాయి. కిడ్నీలో రాళ్లు చిన్నసైజులో ఉంటే అవి మూత్రం ద్వారా బయటపడిపోతాయి. అయితే పెద్ద సైజులో ఉండే రాళ్లు కిడ్నీలోనే ఉండి భరించలేని నొప్పిని కలగజేస్తాయి. అయితే జీవనశైలిలో మార్పులు చేసుకోడం ద్వారా కిడ్నీలో రాళ్లు ఏర్పడకుండా చూసుకోవచ్చు. 'కిడ్నీ స్టోన్స్' నుంచి తప్పించు కోవాలంటే....



**కిడ్నీ బీన్స్ :** వీటిని క్రమం తప్పకుండా తీసుకుంటే కిడ్నీలో రాళ్లు పొడి కావాల్సిందే కిడ్నీ బీన్స్‌ను నానబెట్టి తరువాత ఉడికించుకుని ఇంగువ కలిపి తీసుకుంటే మంచి ఫలితం ఉంటుంది. వీటిలో ఉండే ఫైబర్ కిడ్నీ స్టోన్స్‌ను మూత్రం ద్వారా బయటకు విసర్జించేలా చేస్తుంది.

**ఆపిల్ సిడార్ వెనిగర్ :** ఇది కాల్షియం ఆక్సలేట్, ఇతర మినరల్స్ వల్ల ఏర్పడిన రాళ్లను ముక్కలు చేస్తుంది. భోజనానికి మందు ఒక టేబుల్‌స్పూన్ ఆపిల్ సిడార్ వెనిగర్ తీసుకుంటే కిడ్నీలో ఏర్పడిన రాళ్లు ముక్కలు మారి మూత్రం ద్వారా బయటకు పోతాయి.

**తులసి ఆకులు :** ఎండిన తులసి ఆకులను నీళ్లలో వేసి మరిగించి, ఆ నీటిని తాగినా ఫలితం ఉంటుంది. రోజూ మూడుసార్లు ఈ నీరు తాగితే రాళ్లు ఇట్టే కరిగిపోతాయి.

**దానిమ్మరసం :** రోజూ దానిమ్మ, నిమ్మరసం తాగినా ఫలితం ఉంటుంది. ❑

# చీజ్ పరోటా



**కావలసినవి :** గోధుమ పిండి-120 గ్రాములు, ఉప్పు-తగినంత, నూనె-సరిపడా, చీజ్-అరకప్పు, తరిగిన ఉల్లిపాయలు-పావుకప్పు, పచ్చిమిర్చి-రెండు, మిరియాల పొడి-అర టీస్పూన్, గోధుమపిండి-కొద్దిగా (పొడిపిండి అద్దడం కోసం )

**తయారీ విధానం :** ఒక మిక్సింగ్ బౌల్‌లో గోధుమపిండి తీసుకుని అందులో కొద్దిగా నూనె, ఉప్పు వేసి, తగినన్ని నీళ్లు పోసుకుంటూ మెత్తటి మిశ్రమంలా కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని అరగంట పాటు పక్కన పెట్టుకోవాలి. ఒక ప్లేట్‌లో తురిమిన చీజ్, తరిగిన ఉల్లిపాయలు, పచ్చిమిర్చి, మిరియాల పొడి వేసి కలుపుకొని పక్కన పెట్టుకోవాలి. పిండిలో నుంచి కొద్ది కొద్దిగా మిశ్రమం తీసుకుని రెండు చపాతీల్లా ఒత్తుకోవాలి. ఒక చపాతీపై చీజ్ మిశ్రమం పెట్టాలి. తరువాత దానిపై మరో చపాతీపెట్టి చివర్లు వేళ్లతో ఒత్తాలి. పొడి పిండి అద్దుకుంటూ చపాతీ కర్రతో నెమ్మదిగా ఒత్తుకోవాలి. స్టవ్‌పై పెనం పెట్టి ఈ పరోటాను కాల్చుకోవాలి. కొద్దిగా నూనె వేసుకుంటూ రెండు వైపులా కాల్చుకోవాలి. సాయంత్రం స్నాక్స్ గా ఈ పరోటాలు సర్వ్ చేసుకోవచ్చు. ❑

# పాక్‌తో అమీతుమీకి భారత్ సై!



## నేడు క్యాండీ వేదికగా భారత్ పాక్ జట్ల మ్యాచ్

**క్యాండీ:** యావత్‌క్రికెట్‌ప్రపంచం ఎంతో ఉత్కంఠతతో ఎదురుచూస్తున్న భారత్ పాకిస్థాన్ మ్యాచ్‌కు అంతా సిద్ధం అయింది. క్రికెట్ ప్రపంచంలో దాయాదుల పోరును మించిన మ్యాచ్ లేదంటే అతిశయోక్తిలేదు. కేవలం ఐసిసి, ఎసిసి టోర్నీల్లో మాత్రమే తలపడుతుండటంతో భారత్ పాక్ మ్యాచ్‌క్రేజ్ ఏమాత్రం తగ్గడంలేదు. శనివారం క్యాండీ వేదికగా అమీతుమీకి సిద్ధం అవుతున్నాయి. 2019 వన్డే ప్రపంచ కప్ తర్వాత భారత్ పాకిస్థాన్ మధ్య ఒక్క వన్డే మ్యాచ్‌కూడా జరగలేదు. దాంతోనే ఆసియాకప్ హై ఓల్టేజి పోరులో ఎవరు ఫేవరేట్ అనేది చెప్పడం కష్టంగా ఉంది. గతంలో భారత బ్యాటర్లు, పాకిస్థాన్ బౌలర్లమధ్యనే పోరు నడిచింది. ఈసారి కూడా అదే రిపీట్ అవుతున్నది. షాహిన్‌షా ఆఫ్రిది, నసీమ్‌షా, హ్యారిష్ రవూఫ్‌ల బౌలింగ్, రోహిత్ శర్మ, శుభ్‌మన్‌గిల్, విరాట్‌కోహ్లీ, సత్తాకు పరీక్షగా నిలుస్తుంది. టీమిండియాలో నాలుగునెంబర్‌లో ఆడే శ్రేయస్ అయ్యర్ కీలకం కానుండగా పాకిస్థాన్‌లో షాహిన్‌షా అఫ్రిది బౌలింగ్‌పైనే జట్టు విజయావకాశాలు ఆధారపడి ఉన్నాయి. 2019 వన్డే ప్రపంచకప్ తర్వాత నెంబర్ 4లో బ్యాటింగ్ చేసిన అయ్యర్ 47.35 సగటుతో 805 పరుగులు చేసాడు.

అయితే గాయం కారణంగా ఆతడు గత కొన్ని నెలలుగా జట్టుకు దూరం అయ్యాడు. పూర్తి ఫిట్‌నెస్ సపాధించిన ఆతడు మునుపటిలా చెలరేగితే భారత్‌కు తిరుగేలేదు. రవీంద్రజడేజా తర్వాత సత్తా ఉన్న టెయిలెండర్లు భారత జట్టులో లేరు. బ్యాటింగ్ డెప్త్‌కోసం శార్దూల్‌ఠాకూర్‌ను తీసుకుంటే మహ్మద్‌షమీని పక్కనపెట్టాలి. అపుడు పేస్ బాధ్యతలు పూర్తిగా బుమ్రా, సిరాజ్‌లపైనే ఉంటాయి. ఓపెనర్‌గా మంచి రికార్డు ఉన్న ఇషాన్‌కిషన్ ఐదోస్థానంలో ఉంటాడు. ఓపెనర్లుగా రోహిత్‌శర్మ, శుభ్‌మన్‌గిల్ బరిలోకి దిగుతారు. విరాట్‌కోహ్లీ, శ్రేయస్ అయ్యర్, ఇషాన్‌కిషన్‌లు మిడిలార్డరులోకి రానుండగా హార్ధిక్ పాండ్యా, రవీంద్రజడేజా ఫినిషర్ల పాత్ర పోషించనున్నారు.

జస్‌ప్రీత్‌బుమ్రా, మహ్మద్‌సిరాజ్, పేస్ బాధ్యతలు పంచుకోనుండగా కుల్దీప్ యాదవ్ స్పెషలిస్ట్ స్పిన్నర్‌గా బరిలోకి దిగుతాడు. శార్దూల్‌ఠాకూర్, మహ్మద్ షమీల్లో ఒకరికి అవకాశం వస్తుంది. పాక్ జట్టులో ఎలాంటి మార్పులు లేవు. మహ్మద్‌నవాజ్ స్థానంలో షాహిమ్ అష్రఫ్‌ను తీసుకోవాలని భావించినా భారత్‌లో ఐదుగురు రైట్ హ్యాండ్ బ్యాటర్లు ఉన్నందున మార్పులుండకపోవచ్చు.

భారత్ జట్టులో రోహిత్‌శర్మ, శుభ్‌మన్‌గిల్, విరాట్‌కోహ్లీ, శ్రేయస్ అయ్యర్, ఇషాన్‌కిషన్, హార్ధిక్ పాండ్యా, రవీంద్రజడేజా, శార్దూల్‌ఠాకూర్, మహ్మద్‌షమీ, కుల్దీప్‌యాదవ్, మహ్మద్‌సిరాజ్, బుమ్రాలు ఉంటారు.

ఇక పాకిస్థాన్ జట్టులో బాబర్ ఆజమ్, షాదాబ్ ఖాన్, ఫకార్‌జమాన్, ఇమామ్‌ఉల్‌హక్, మహ్మద్ నవాజ్, షాహిన్‌షా ఆఫ్రిది, నసీమ్‌షా, హ్యారీస్ రవూఫ్‌లుంటారు.



## ఆనంద్ రికార్డ్ బ్రేక్‌చేసిన చెస్ గుకేశ్

**చెన్నై:** యువ గ్రాండ్ మాస్టర్ డి.గుకేశ్ చదరంగంలో సంచలనం సృష్టించాడు. మూడు దశాబ్దాలుగా భారత్ చెస్‌ప్రపంచం ఏలుతున్న దిగ్గజం విశ్వనాథన్ ఆనంద్ రికార్డును బ్రేక్ చేసాడు. 1986 జులైనుంచి ఇండియా నంబర్‌వన్‌గా కొనసాగుతున్న ఆనంద్‌ను గుకేశ్ అధిగమించాడు. తాజాగా వెల్లడించిన ఫిడే ర్యాంకింగ్స్‌లో 17 ఏళ్ల ఈ చెన్నై గ్రాండ్‌మాస్టర్ ఎనిమిదోర్యాంకు సాధించాడు. తొలిసారి టాప్ 10లో చోటు దక్కించుకుని ఆనంద్‌కంటే ముందువరుసలో నిలిచాడు. ఐదుసార్లు ప్రపంచ చాంపియన్ అయిన విశ్వనాథన్ ఆనంద్ ప్రస్తుతం తొమ్మిదో ర్యాంకులో ఉన్నాడు. తనమెంటార్ ఆనంద్‌పేరిట ఉన్న 37 ఏళ్ల రికార్డును బ్రేక్‌చేసి గుకేశ్ భారత్‌తరపున నంబర్‌వన్ ర్యాంకర్‌గా వచ్చాడు. ఆగస్టు ఒకటినుంచి రేటింగ్ మెరుగుపరుచుకుంటూ మూడుస్థానాలు పెరిగిన గుకేశ్ ప్రస్తుతం 2758 పాయింట్లు కలిగి ఉండగా ఆనంద్‌స్కోరు 2754. ఫిడే ప్రపంచకప్ 2023 రన్నరప్‌గా నిలిచిన ప్రజ్ఞానంద 2727 పాయింట్లతో 19వ ర్యాంకుసాధించి భారత్‌తరపున టాప్3లో నిలిచాడు. వీరితోపాటు విదిత్ సంతోష్ గుజరాతి 27వ ర్యాంకులోను, తెలంగాణనుంచి ఇరిగేసి అర్జున్ 29వ ర్యాంకులోను కొనసాగారు. ఆంధ్రప్రదేశ్ గ్రాండ్ మాస్టర్ పి.హారికృష్ణ 31వ స్థానంలో ఉన్నాడు.

## మరోసారి సత్తాచూపించిన రింకూసింగ్




**ముంబయి:** ఐపిఎల్ 2023లో తనదైనశైలి బ్యాటింగ్‌తో పతాకశీర్షికలను తాకిన రింకూసింగ్ మరోసారి టాప్‌లో నిలిచాడు. యుపి టి20 లీగ్‌లో భాగంగా కాశీరుద్రాస్, మీరట్ మావెరిక్స్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో రింకూ మరోసారి హ్యాట్రిక్ సిక్స్‌లు బాది గెలిపించాడు. లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ శివసింగ్ వేసినసూపర్ ఓవర్‌లో తొలి బంతిని కనెక్ట్‌చేయలేకపోయిన రింకూ తర్వాత మూడు బంతులను సిక్స్‌లుగా మలిచాడు. మీరట్ తరపున ఆడుతున్న రింకూ సూపర్‌ఓవర్‌లో తన జట్టుకు 17పరుగులు అవసరం అయితే హ్యాట్రిక్ సిక్స్‌లు బాది గెలిపించాడు. అంతకుముందు రెండు జట్లు 20 ఓవర్లలో సరిగ్గా 181 రుగులేచేసాయి. దీనితో మ్యాచ్ టైగా ముగిసింది. కాశీరుద్రాస్‌పై 15 బంతులు ఆడిన రింకూ 22 పరుగులేచేసాడు. మ్యాచ్‌లో పెద్దగా ఆకట్టుకోలేకపోయినా సూపర్ ఓవర్‌లో మాత్రం ఫ్రాంచైజీ యాజమాన్యం ఆతడినే బ్యాటింగ్‌కు పంపించింది. రింకూసింగ్ ఇటీవలే టీమిండియా తరపున టి20ల్లో అరంగేట్రంచేసాడు. తొలి మ్యాచ్‌లో రింకూకు బ్యాటింగ్ అవకాశం రాలేదు. రెండోమ్యాచ్‌లో 21 బంతుల్లో 38 రన్స్‌చేసిన రింకూ ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా వచ్చాడు. ఈ నెలాఖరులోజరిగే ఆసియా క్రీడల్లో కూడా రింకూ జట్టుసభ్యుడే.




## అందంలోనూ దాయాదుల మధ్య పోటీయే!

**క్యాండీ:** క్రికెట్‌లోనే కాదు మ్యాచ్ యాంకరింగ్‌లోకూడా దాయాదుల మధ్య పోటీ ఉంది. క్రికెట్ వ్యాఖ్యాతలుగా ఇపుడు ఇద్దరు మహిళామణులు కీర్తిగడించారు. భారత్‌నుంచి మయంతి లంగర్, పాకిస్థాన్‌నుంచి రోహా నదీమ్‌లు వీరిద్దరూ కూడా క్రికెట్ వ్యాఖ్యాతలుగా ఆసక్తికరమైన వ్యాఖ్యానంతో ఫ్యాన్స్‌ను ఆకట్టుకుంటున్నారు. భారత్‌లో క్రికెట్ ఎంత ఫేమస్ అయిందో మయంతికూడా అంతే ఫేమస్ అయింది. ఐపిఎల్‌లోగ్రౌండ్‌లో సందడిచేసేస్తుంది. మయంతికోసమే క్రికెట్ చూసేవాళ్లుకూడా ఉన్నారు. ఇండియన్ క్రికెటర్ స్టువర్ట్ బిన్నీని మయంతి లంగర్‌ప్రేమ వివాహంచేసుకుంది. ఇక పాకిస్థాన్‌కు చెందిన మహిళా యాంకర్ నదీమ్ ఒక్కసారిగా లైఫ్‌లైన్‌లోకి వచ్చింది. ఆసియాకప్‌లో నేపాల్ పాక్‌జట్లమధ్య జరిగినమ్యాచ్ సమయంలో తళుక్కున మెరిసింది. యాంకర్ రోహా నదీమ్‌నుచూస్తే ఎవ్వరైనా చూపు మరల్చుకోరు.

## మ్యాచ్‌కు ఒక్కరోజు ముందు పాక్ టీమ్ వెల్లడి

**క్యాండీ:** ఆసియాకప్ 2023లోభాగంగా భారత్‌తో తలపడే తుదిజట్టును పాకిస్థాన్ బోర్డు మ్యాచ్‌కు ఒక్కరోజు ముందు మాత్రమే ప్రకటించింది. అదికూడా సోషల్‌మీడియా వేదికగా ప్రకటించింది. తుదిజట్టులో ఎలాంటి మార్పులు చేయకుండా నేపాల్‌తో తొలిమ్యాచ్ ఆడిన టీమ్‌నే కొనసాగించింది. భారత్‌తో మ్యాచ్‌లోనూ పాక్ ఎలాంటి మార్పులులేకుండా బరిలోకి దిగుతుందని పాక్‌బోర్డు ట్వీట్‌చేసింది. భారత్‌తో శనివారం జరిగే మ్యాచ్‌లోకూడా తొలిమ్యాచ్‌తీరులోనే ఉండాలని నిర్ణయించింది. నేపాల్‌తోమ్యాచ్‌కు ముందురోజు మాత్రమే తన జట్టును ప్రకటించినపాక్ భారత్‌తోమ్యాచ్‌కు కూడా అదేవిధంగా టీమ్‌ను ప్రకటించింది. తమ జట్టుపై ఎంతో ధీమాగా ఉన్నందువల్లనే ఒక్కరోజు ముందుమాత్రమే జట్టును పాక్‌బోర్డుప్రకటించింది. 2019 వన్డేప్రపంచకప్ తర్వాత భారత్ పాకిస్థాన్‌మధ్య ఒక్క వన్డేమ్యాచ్‌కూడా జరగలేదు. గత ఆసియా కప్ టి20 ఫార్మాట్‌లోజరిగింది. టి20 ప్రపంచకప్‌ల్లో రెండుసార్లు దాయాదులు పోటీపడ్డారు. వన్డే మ్యాచ్‌లు ఆడకపోవడంతోనే శనివారం జరిగే మ్యాచ్‌లో ఎవరు ఫేవరేట్ అనేది చెప్పలేనిస్థితి ఉంది. గతంలో జరిగినట్లే ఈసారి కూడా పాక్ బౌలర్లు, భారత్ బ్యాటర్లమధ్యనే పోటీ ఉంటుందని అంచనా.



# వేదాంతపై ఒసిసిఆర్‌పి ఫైర్!

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 1:** అదానీ గ్రూప్‌పై తీవ్ర ఆరోపణలు చేసిన 'ఆర్గనైజ్డ్ క్రైమ్ అండ్ కరప్షన్ రిపోర్టింగ్ ప్రాజెక్ట్' (ఒసిసిఆర్‌పి) తాజాగా మరో భారత కంపెనీపైనా విరుచుకుపడింది. ఈ సారి మైనింగ్ దిగ్గజం వేదాంతను లక్ష్యంగా చేసుకొని ఆరోపణలు గుప్పించింది. కరోనా విజృంభిస్తున్న సమయాన్ని ఆసరాగా తీసుకొని వేదాంత రహస్యంగా నిబంధనలకు తూట్లు పొడిచేందుకు యత్నించినట్లు పేర్కొంది. మహమ్మారి మాటున పర్యావరణ నిబంధనలను సడలించేలా రహస్య లాబీయింగ్ నిర్వహించినట్లు ఆరోపించింది. వేదాంత ప్రతిపాదించిన మార్పులను భారత ప్రభుత్వం ఆమోదించినట్లు ఒసిసిఆర్‌పి ఎలాంటి ఆధారాలను బయటపెట్టకుండానే ఆరోపించింది. అక్రమ పద్ధతుల ద్వారా వాటిని అమలు కూడా చేసినట్లు తెలిపింది. కొత్త ఎలాంటి పర్యావరణ అనుమతులు లేకుండా మైనింగ్ కంపెనీలు తమ ఉత్పత్తిని 50 శాతం పెంచుకునేలా వేదాంత రహస్యంగా లాబీయింగ్ నడిపినట్లు పేర్కొంది. మరోవైపు వేదాంత చమురు వ్యాపారం కెయిర్న్ ఇండియా ప్రభుత్వ వేలంలో పొందిన చమురు బ్లాక్‌లలో అన్వేషణాత్మక డ్రిల్లింగ్ కోసం పబ్లిక్ హియరింగ్‌లను రద్దు చేయడానికి విజయవంతంగా లాబీయింగ్ చేసినట్లు ఒసిసిఆర్‌పి ఆరోపించింది. అప్పటి నుంచి స్థానికంగా వ్యతిరేకత ఉన్నప్పటికీ, రాజస్థాన్‌లో ఆరు వివాదాస్పద ఆయిల్ ప్రాజెక్టులు కెయిర్న్‌కు లభించినట్లు పేర్కొంది. ఈ ఆరోపణలపై ఇప్పటి వరకు వేదాంత అధికారికంగా స్పందించలేదు. 2013 నుంచి 2018 వరకు అదానీ గ్రూప్ కంపెనీల షేర్ల విలువను గణనీయంగా పెంచారని ఒసిసిఆర్‌పి గురువారం విడుదల చేసిన ఓ నివేదికలో ఆరోపించిన విషయం విదితమే. అందుకోసం మారిషస్‌కు చెందిన 'అజ్ఞాత' పెట్టుబడి సంస్థలను ఉపయోగించి అదానీ సంబంధీకులు రహస్యంగా రూ.లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టినట్లు ఒసిసిఆర్‌పి తెలిపింది. అయితే వీటిని అదానీ గ్రూప్ తీవ్రంగా ఖండించింది.




## వాణిజ్య సిలిండర్ ధర తగ్గింపు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 1:** ప్రతి నెలా మొదటి తారీఖున దేశంలోని చమురు కంపెనీలు గ్యాస్ సిలిండర్ల ధరలను తగ్గిస్తాయనే విషయం విదితమే. ఈ క్రమంలో కమర్షియల్, డొమెస్టిక్ సిలిండర్ల వినియోగదారులకు పెద్ద ఊరట లభించింది. ఎన్నికల సీజన్ దగ్గర పడడంతో మోడీ ప్రభుత్వం హయాంలో రూ.800 మేర పెరిగిన డొమెస్టిక్ సిలిండర్ ధర రూ.200 తగ్గింపును పొందింది. ఇది గృహ వినియోగదారులకు స్వల్ప ఊరట అని చెప్పుకోవాలి. విపక్షాలు దీనిని ఎన్నికల తాయిలంగా వ్యవహరిస్తున్నప్పటికీ, ద్రవ్యోల్బణ సమయంలో ప్రజల భారాన్ని కొంత తగ్గించడంలో దోహదపడుతోంది. దీంతో దేశవ్యాప్తంగా 14.2 కిలోల సిలిండర్ ధరలు ఢిల్లీలో రూ.903, కోల్‌కతాలో రూ.929, ముంబైలో రూ.902.50, చెన్నైలో రూ.918.50గా ఉంది. ఉజ్వల కింద వినియోగదారులు మొత్తం రూ.400 తగ్గింపును పొందుతున్నారు. ఇదే క్రమంలో సెప్టెంబరు 1 నుంచి 19 కేజీల కమర్షియల్ సిలిండర్ ధర రూ.157 తగ్గిస్తున్నట్లు చమురు సంస్థలు ప్రకటించాయి. దీంతో ఢిల్లీలో సిలిండర్ ధర రూ.1,522.50, కోల్‌కతాలో రూ.1,636, ముంబైలో రూ.1,482, చెన్నైలో రూ.1,695కి అందుబాటులోకి రానుంది. ఇదే క్రమంలో కేంద్రం ప్రకటించిన రూ.200 తగ్గింపును కాంపెన్ సేట్ చేసే క్రమంలో చమురు కంపెనీలకు కూడా పన్ను ఊరటను కలిగించింది. అలా తగ్గించిన పన్ను మొత్తాన్ని పరోక్షంగా తగ్గింపు పేరుతో ప్రజలకు అందించే ప్రయత్నం మోడీ ప్రభుత్వం చేసినట్లు నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఇందుకోసం దేశీయ లిక్విడ్ పెట్రోలియం గ్యాస్, లిక్విఫైడ్ ప్రొపేన్, లిక్విఫైడ్ బ్యూటేన్‌లపై దిగుమతులపై అమల్లో ఉన్న 15శాతం అగ్రి సెస్ మొత్తాన్ని సెప్టెంబరు 1, 2023 నుంచి సున్నాకు తగ్గించింది. తద్వారా కంపెనీలు తగ్గింపు ధరలను ప్రభుత్వ హామీ మేరకు సామాన్యులకు అందించడానికి వీలు ఏర్పడింది.



## 1000 కోట్లకు చేరువలో యుపిఐ లావాదేవీలు!

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 1:** దేశీయ డిజిటల్ చెల్లింపుల వ్యవస్థ యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యుపిఐ) చెల్లింపుల్లో సరికొత్త రికార్డులు నమోదయ్యాయి. ఈ యేడాది ఆగస్టులో తొలిసారిగా 1000 కోట్ల లావాదేవీలతో చారిత్రాత్మక మార్కును అధిగమించినట్లు నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పిసిఐ) ఒక ప్రకటనలో తెలిపింది. అయితే కచ్చితమైన గణాంకాలను ఎన్‌పిసిఐ వెల్లడించలేదు. ఆగస్టు 29 నాటికి 989 కోట్ల యుపిఐ లావాదేవీలు జరిగాయని ఎన్‌పిసిఐ స్పష్టం చేసింది. ఆగస్టు నెలలో రోజుకు సగటున 33 కోట్ల లావాదేవీలు జరిగాయి. దీని ప్రకారం ఆగస్టు నెల మొత్తానికి దాదాపు 1050 కోట్ల యూపిఐ లావాదేవీలు నమోదు కానున్నాయి. ఇది నెలవారీగా 5శాతం వృద్ధి. ఎన్‌పిసిఐ డేటా ప్రకారం, జులైలో మొత్తం 996 కోట్ల లావాదేవీలు నమోదవగా, వాటి విలువ రూ.15.34 లక్షల కోట్లకు చేరుకున్నాయి. 2016లో యుపిఐ చెల్లింపుల విధానం ప్రారంభమవగా, 2019 అక్టోబర్‌లో తొలిసారి 100 కోట్ల లావాదేవీలు జరిగాయి. ఆ తర్వాత 2020 కోట్లబర్‌కు 200 కోట్లు, 2021 జులైలో 300 కోట్లు, 2021 అక్టోబర్‌లో 400 కోట్లు, 2022 మార్చిలో రూ.500 కోట్లు, 2022 జులైలో 600 కోట్లు, 2022 అక్టోబర్‌లో 700 కోట్లు, 2023 జనవరిలో 800 కోట్లు, 2023 మేలో 900 కోట్ల లావాదేవీల మార్కు నమోదయ్యాయి. యుపిఐ లావాదేవీలు 2018-2022 మధ్య విలువ పరంగా 1,320 శాతం, సంఖ్యాపరంగా 1,876శాతం పెరిగాయి. 2018లో మొత్తం 374.63కోట్ల లావాదేవీలు జరగ్గా, 2022లో 7,403.97 కోట్లకు చేరుకున్నాయి. విలువపరంగా 2018లో రూ.5.86లక్షల కోట్లు కాగా, 2022లో రూ.83.2 లక్షల కోట్లని ఎన్‌పిసిఐ పేర్కొంది.




## టాప్ 15 స్టార్టప్‌ల్లో అంబానీ పెట్టుబడులు

**ముంబై, సెప్టెంబరు 1:** ఆసియాలోనే అత్యంత సంపన్నుడిగా ఉన్న వ్యాపారవేత్త ముఖేష్‌అంబానీ. మారుతున్న టెక్నాలజీ, వ్యాపార విపణిలో తాను వెనకపడకుండా టాప్ స్టార్టప్ కంపెనీలను వెతికి పెట్టుబడులు పెడుతూ రిలయన్స్ ఇండస్ట్రీస్‌ను ముందుకు తీసుకెళుతున్నారు. స్థానిక స్టార్టప్ కంపెనీల్లో వేల కోట్లు పెట్టుబడిగా పెడుతున్నారు. ముందుగా కిరాణా డెలివరీ యాప్ డన్జోలో రూ.1,490 కోట్ల పెట్టుబడితో 25.8శాతం వాటాను దక్కించుకున్నారు. అలాగే ఆన్‌లైన్ మందుల వ్యాపారంలో ఉన్న నెట్ మెడ్స్ కంపెనీని స్వాధీనంచేసుకోగా, రూ.620 కోట్ల పెట్టుబడితో రిలయన్స్ రిటైల్ వెంచర్స్ ఆగస్టు 2020లో మెజారిటీ విటలిక్‌ని కొనుగోలు చేసింది. అలాగే బెంగళూరు కేంద్రంగా పనిచేస్తున్న ఆస్టెరియా అనే రోబోటిక్స్ అండ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డ్రోన్‌ల తయారీ కంపెనీలో 51.78శాతం వాటాలనురూ.23.12 కోట్లకు కొనుగోలు చేసింది. అలాగే ఏఐ ఆధారిత లెర్నింగ్ ప్లాట్‌ఫారమ్ ఎంబిబేలో సుమారు రూ.1,40కోట్లను పెట్టుబడిగా పెట్టింది. అలాగే హైదరాబాద్ ఆధారిత దేశీయ ఎస్ఎఎస్ స్టార్టప్ నౌఫ్లోట్స్ టెక్నాలజీస్‌ను 2019లో రూ.141 కోట్లకు కొనుగోలు చేసింది. ఇలాగే గ్లోబల్ రోబోటిక్స్ కంపెనీ యాడ్‌వెర్బ్ స్టార్టప్ కంపెనీని రిలయన్స్ రిటైల్ 4,12 మిలియన్లకు కొనుగోలు చేసింది. ఇది ఇంట్రాలాజిస్టిక్స్ ఆటోమేషన్ రంగంలో పనిచేస్తోంది. ఓపెన్ టెలికం ప్లాట్‌ఫారమ్ సొల్యూషన్‌ల ర్యాడిసేస్ పేరుతో జూన్ 2018లో 74మిలియన్ డాలర్లకు దక్కించుకుంది. మహిళల లోదుస్తుల బ్రాండ్ క్లోవియాను రూ.950కోట్లకు కొనుగోలు చేసింది. రిటైల్ వ్యాపారాలు వృద్ధిని వేగవంతం చేయడంలో సహాయపడే ఫైండ్ కంపెనీలో రూ.190 కోట్లు ఇన్వెస్ట్‌చేసింది. రిలయన్స్ జియో డిజిటల్ సర్వీసెస్ సంభాషణ ఏఐ ప్లాట్‌ఫారమ్ అయిన హాప్టిక్ ఇన్ఫోటెక్ ప్రైవేట్ లిమిటెడ్ రూ.700 కోట్లకు డీల్ జరిగింది. స్థానిక భాషా సాంకేతికతను అందించే రెవెరీని రూ.190 కోట్లతో మెజారిటీ వాటాలను సొంతం చేసుకుంది. ముంబైకి చెందిన హైపర్-లోకల్ లాజిస్టిక్స్ స్టార్టప్ గ్రాబ్ సర్వీసులో 83శాతం వాటా కోసం రిలయన్స్ ఇండస్ట్రీస్ రూ.146 కోట్లు చెల్లించింది. సాఫ్ట్‌వేర్ కంపెనీ సి-స్క్వేర్‌లో రిలయన్స్ దాదాపు 82 శాతం ఈక్విటీ కేపిటల్ కోసంరూ.82 కోట్లను చెల్లించింది. ఈ-లెర్నింగ్ వస్తువులు, సేవలను ఉత్పత్తి చేసే బెంగళూరుకు చెందిన ఫన్‌టూట్‌లో రిలయన్స్ ఇండస్ట్రీస్ 90.5శాతం వాటాను రూ.71.64 కోట్లకు కొనుగోలు చేసింది. చివరగా 5జి ఫిక్స్‌డ్ వైర్‌లెస్ కనెక్షన్ అందించే మిమోసా నెట్‌వర్క్స్‌ను జియోరాడిసిస్ కార్పొరేషన్ ద్వారా 60 మిలియన్ డాలర్లకు కొనుగోలు చేసింది.




# వాణిజ్యం

## ఇక కందిపప్పు ధరల వంతు..

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 1:** నూనెలు, ఉల్లిపాయలు, టమాటాలు అయిపోయాయి. ఇప్పుడు కందిపప్పు వంతు వచ్చింది. ఆంధ్రప్రదేశ్‌లో గత 8 నెలల్లో కందిపప్పు ధర 55 శాతం ధర పెరిగింది. ప్రస్తుతం కిలో రూ.160-170మధ్య పలుకుతుండగా, బ్రాండెడ్ కందిపప్పును రూ.180కిపైనే విక్రయిస్తున్నారు. మున్ముందు ధర రూ.200దాటే అవకాశం ఉందని వ్యాపార వర్గాలు చెబుతున్నాయి. సాగు తగ్గడమే ఇందుకు కారణంగా చెబుతున్నారు. ఈ యేడాది జనవరిలో కిలో కందిపప్పు ధర రూ.98 నుంచి రూ.110 వరకు ఉంది. ఆగస్టులో రూ.170కి చేరుకుంది. అంటే గత 8 నెలల్లో 55శాతం పెరిగింది. ఆంధ్రప్రదేశ్‌లో గతంలో గరిష్టంగా 8.50 లక్షల ఎకరాల్లో కందిపప్పు సాగుచేసేవారు. గతేడాది ఇది 6 లక్షల ఎకరాలకు పడిపోయింది. ఈ పంట ద్వారా 1.09 లక్షల టన్నుల ఉత్పత్తి వస్తుందని అంచనా వేయగా, వర్షాల కారణంగా దిగుబడులు పడిపోయాయి. మరోవైపు ఈ యేడాది కందిసాగు దారుణంగా పడిపోయింది. ఆగస్టు నెలాఖరు నాటికి 292 లక్షల ఎకరాల్లోనే సాగు చేశారు. దేశవ్యాప్తంగానూ కంది సాగు గణనీయంగా తగ్గడం కూడా ధరల పెరుగుదలకు కారణంగా చెబుతున్నారు. 2018లో దేశంలో 43 లక్షల కందిపప్పు ఉత్పత్తి కాగా, ఈ యేడాది ఇప్పటి వరకు 34 లక్షల టన్నులకు పడిపోయింది. ఈ నేపథ్యంలో ధరల పెరుగుదలను నియంత్రించేందుకు కందిపప్పును దిగుమతి చేసుకోవాలని కేంద్రం భావిస్తోంది.

## పాక్‌లో రూ.300 దాటిన పెట్రోడీజిల్

**ఇస్లామాబాద్, సెప్టెంబరు 1:** పొరుగు దేశం పాకిస్థాన్ ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతోంది. దాంతో ధరల భారం మోయలేక ప్రజలు అల్లాడి పోతున్నారు. తాజాగా వారిపై మరో పిడుగు పడింది. పెట్రోల్, డీజిల్ ధరలు రూ.300 మార్క్ దాటేశాయి. పాక్ చరిత్రలో చమురు ధరలు ఈ స్థాయికి చేరడం ఇదే తొలిసారి. పాకిస్థాన్ ఆర్థిక మంత్రిత్వ శాఖ చమురు ధరలపెంపుపై ప్రకటన చేసింది. రూ.14.91 పెరగడంతో లీటరు పెట్రోల్ ధర రూ.305.36కు చేరింది. హైస్పీడ్ డీజిల్ ధర రూ.311.84కి పెరిగింది. హెస్‌డి ధరను రూ.18.44 మేర పెంచడంతో ఈ మార్పు చోటు చేసుకుంది. ప్రస్తుతం డాలరుతో పోలిస్తే పాక్ రూపాయి మారకం విలువ రూ.305.6గా ఉంది. కరెన్సీ విలువ భారీగా పతనమవుతుండడంతో సెంట్రల్ బ్యాంకు వడ్డీరేట్లను పెంచాల్సిన పరిస్థితి నెలకొంది. పెరుగుతున్న విద్యుత్ బిల్లుల భారం మోయలేక ప్రజలు ఇటీవల దేశవ్యాప్తంగా పలుచోట్ల నిరసనకు దిగారు. తమ బిల్లుల్ని కాల్చివేశారు. పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ అధికారులతో ఘర్షణకు దిగారు. ఈ సమస్య పరిష్కారానికి తాము ప్రయత్నిస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించినప్పటికీ, ఇంతవరకు ఎలాంటి ప్రకటన చేయలేదు. ప్రస్తుతం పరిస్థితుల్లో పాకిస్థాన్ అంతర్జాతీయ ద్రవ్యనిధి ఇచ్చే రుణాలపైనే ఆధారపడుతోంది.



## లాభాల్లో స్టాక్ సూచీలు

**ముంబై, సెప్టెంబరు 1:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం భారీ లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లలో సానుకూల సంకేతాలు సూచీలకు దన్నుగా నిలిచాయి. ఉదయం సెన్సెక్స్ 64,855.51 పాయింట్ల వద్ద ప్రారంభమై, చివరికి 555.75 పాయింట్లు పెరిగి 65,387.16 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 19,258.15 పాయింట్ల వద్ద ప్రారంభమై చివరికి 181.50 పాయింట్లు పెరిగి 19,435.30 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.71 వద్ద నిలిచింది. అల్ట్రాటెక్ సిమెంట్స్, నెస్లే ఇండియా, ఎల్‌అండ్‌టి, సన్‌ఫార్మా మినహా మిగిలిన షేర్లన్నీ లాభాల్లో ముగిసాయి. ఎన్‌టిపిసి, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, మారుతి సుజుకి, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టాటా స్టీల్, ఇండస్ ఇండ్ బ్యాంకు, టెక్ మహీంద్రా బజాజ్ ఫైనాన్స్, విప్రో, బజాజ్ ఫిన్‌సర్వ్, యాక్సిస్ బ్యాంకు, టాటా మోటార్స్ వంటి షేర్లు అత్యధికంగా లాభపడ్డాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.